ఈనాడు
మంచిర్యాల

శుక్రవారం 5 జనవరి 2018 | 16 పేజీలు




మలివయసులోనూ మెరిసిన తారలు..

సంకల్ప బలంతో సాధన చేస్తే సాధించనిదేదీ లేదని, ఉత్సాహం ఉండాలే కాని వయసు అడ్డుకాదని నిరూపిస్తున్నారు ఈ 'క్రీడామాస్టర్లు'. మలి వయసులో మైదానాన్ని దున్నేస్తూ పరుగులు తీస్తున్నారు. కొండంత ఎత్తును అలవోకగా దూకేస్తూ.. బరువైన ఇనుప బంతులు విసిరేస్తూ సందడి చేశారు. రామకృష్ణాపూర్‌లో రాష్ట్రస్థాయి మాస్టర్ వెటరన్ క్రీడలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో దిల్లీలో రాష్ట్రప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాలచారి, విప్ ఓదెలు, ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యే చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు. **వివరాలు 11,16లో..**

నన్నెవరూ ఏమీ చేయలేరు..

- జిల్లాలో శాసిస్తున్న ఓ ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు



ఈనాడు-ఆదిలాబాద్

"నేను ఎట్లా చెబితే అట్లానే. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నేనంటే చాలా ఇష్టం. సీఎం క్యాంపు కార్యాలయంలో నేను పని చెప్పితే చాలు. అది కావాల్సిందే. నన్నెవరూ ఏమీ చేయలేరు. నేనే ఈ ఏరియాకు దొరను". అంటూ మంచిర్యాల జిల్లాలో ఆర్‌డబ్ల్యూఎస్‌లో పనిచేస్తున్న ఓ ఇంజినీరింగ్ అధికారి చేసే హల్‌చల్ అంతా ఇంతా కాదు. పనుల పంపకాలు మొదలు అన్నీ ఈయన కనుసన్నల్లోనే జరిగాల్సిందే. దీర్ఘకాలికంగా అక్కడే ఫెవికాల్ వీరుడిలా కుర్చీకు అతుక్కుపోయారు. దిగువస్థాయి సిబ్బంది మొదలు కొని.. ఉన్నత స్థాయి అధికారులందరినీ తన బెదిరింపులతో హడలెత్తిస్తున్నారు.

మంచిర్యాల జిల్లాలో ఓ ఇంజినీర్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖను శాసిస్తున్నారు. మూడేళ్ల పాటు పనిచేసిన ఉద్యోగులకు తప్పనిసరిగా బదిలీ చేయాలనే నిబంధన ఉన్నా.. పదేళ్లు దాటినా ఆ శాఖలో కొందరు అధికారులు బదిలీ కాకుండా దీర్ఘకాలికంగా అక్కడే కొనసాగుతున్నారు. దీంతో స్థానికంగా బలం పెంచుకుని.. రాజకీయ నేతల అండదండలతో మరింతగా రెచ్చిపోతున్నారు. ఉన్నతాధికారులను గౌరవించడం అటుంచి వాళ్లకు రకరకాల పేర్లు పెట్టి అపహాస్యం చేయడం.. దిగువ స్థాయి ఉద్యోగులు, సిబ్బందిని లెక్కచేయకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారు సదరు ఇంజినీరు.

వివాదాస్పదం ఆయన తీరు..

◆ జిల్లాలో మిషన్‌భగీరథ ఇంట్రావిలేజస్ పనుల పంపకాల్లో ఈ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఆయన సన్నిహితులు, బంధువులకే ట్యాంకుల నిర్మాణ పనుల కాంట్రాక్టు ఇచ్చుకున్నారు. ఈయనే స్వయంగా పెట్టుబడులు పెడుతూ పనులు జరిపిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

◆ ఈయన వ్యవహారతీరుపైన మంచిర్యాల కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు సీఈకు ఫిర్యాదు చేశారు. విచారణ కూడా చేశారు.

◆ పలువురి ఫిర్యాదు మేరకు చెన్నూర్, బెల్లంపల్లి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యేలు నల్లాల ఓదేలు **(మిగతా 7లో)**

పురపాలికం ఖాళీ!



పురపాలక సంఘంలోని పట్టణ ప్రణాళిక విభాగంలో కీలక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ ఏటా వందల సంఖ్యలో భవన నిర్మాణాలు చేస్తున్నారు. ఇక్కడ లేఔట్ అనుమతి లేకుండా వ్యవసాయ భూములనే ప్లాట్లుగా మార్చి అమ్మకాలు చేస్తున్నారు. మరోపక్క పురపాలక అనుమతి లేకుండా భవనాలు నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. టీపీఓ ఇక్కడ ఒక్కరోజే పని చేస్తున్నారు. టీపీఎస్ పోస్టులు ఇక్కడ రెండు ఖాళీగా ఉండటంతో బెల్లంపల్లి పురపాలక సంఘం టీపీఎస్‌ను వారానికి మూడు రోజులు ఇక్కడ ఇన్చార్జిగా నియమించారు.



- కీలక పోస్టుల్లో సిబ్బంది కొరత
- ప్రగతికి దూరమవుతున్న మంచిర్యాల పట్టణం

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: మంచిర్యాల పురపాలక సంఘంలో ఖాళీగా ఉన్న కీలక పోస్టులను భర్తీ చేయించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఉద్యోగుల కొరతతో పట్టణ అభివృద్ధి కుంటుపడుతోంది. ఏ వీధిలో చూసిన పారిశుద్ధ్య సమస్య లోపించి రహదారుల్లో చెత్త కుప్పలే కనిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ భవనాలను ఆపడంలో విఫలం అవుతున్నారు. పట్టణంలో చేపట్టే అభివృద్ధి పనులపై అధికారుల పర్యవేక్షణ లేక గుత్తేదారులు చేయడం లేదు. తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గం సభ్యులు పూర్తిగా విఫలం అయ్యారు. ఏ అభివృద్ధి పని చేసినా అధికారులు, ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పురపాలక సంఘంలో ఖాళీ పోస్టులతో కలిగే నష్టాలపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం..

మంచిర్యాల గ్రేడ్-1 పురపాలక సంఘం పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. రెండేళ్ల కిందట తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ పురపాలక సంఘంగా అవార్డు అందుకున్న **(మిగతా 7లో)**


మంచిర్యాలలో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించడానికి ఇక్కడ రెండు శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులు ఉండగా, ఒక పోస్టు మొదటి నుంచే ఖాళీ ఉంది. మరో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సస్పెండ్ కావడంతో ఆ పోస్టు కూడా ఖాళీగా ఉంది. ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లను ఇన్చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా నియమించారు. అధికారుల పర్యవేక్షణ లేక రోజుకు ఎనిమిది గంటలు పని చేయాల్సిన పారిశుద్ధ్య కార్మికులు కనీసం నాలుగు గంటలు కూడా సక్రమంగా పని చేయడంలేదు.

రాయితీ యంత్రం రాదేమి?



జిల్లా	యూనిట్లు	నిధులు (రూ. కోట్లలో)
ఆదిలాబాద్	3054	11.97
మంచిర్యాల	6191	11.08
నిర్మల్	6020	12.19
ఆసిఫాబాద్	2936	10.12

వ్యవసాయ రంగంలో కూలీల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ పరికరాలను రాయితీపై అందించేందుకు వీలుగా భారీగా నిధులు కేటాయిస్తోంది. కానీ అవి సకాలంలో విడుదల చేయకపోవడంతో ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదు. యాంత్రీకరణ పథకం అమలుకు వానకాలం సీజన్ ప్రారంభంలోనే నిధులు కేటాయించారు. రాయితీ ఎంత, ఏయే పరికరాలు, ఎన్ని యూనిట్లు, వాటి ధరలు, మార్గదర్శకాలు తదితరాలను జారీ చేశారు. అయితే ఆర్థిక సంవత్సరం (2017-18) మరో రెండు నెలల్లో అయిపోతున్నా.. నిధులు విడుదల కాలేదు. ఉమ్మడి జిల్లాలో ఆధునిక యాంత్రీకరణ పథకం అమలు తీరుపై 'న్యూస్‌టుడే' కథనం.



- విడుదల కాని నిధులు
- ముంచుకొస్తున్న గడువు
- ట్రాక్టర్లకే పరిమితం?
- ఎడతెగని నిరీక్షణ

ఆదిలాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే

ఉమ్మడి జిల్లాలో నాలుగు లక్షల మందికి పైగా రైతులు ఉన్నారు. పంట సాగులో దుక్కుల నుంచి మొదలు పంట ఇంటికి వచ్చే వరకు కూలీల అవసరముంటుంది. కూలీల కొరతను అధిగమించి, తక్కువ సమయంలో వ్యవసాయ పనులు చేసుకునేందుకు వీలుగా భారీ యంత్రాలతోపాటు రైతులకు అవసరమయ్యే చిన్న చిన్న పరికరాలను ప్రభుత్వం ఏటా రాయితీపై సరఫరా చేస్తోంది. ఈ మేరకు ఉమ్మడి జిల్లాకు రూ. 45.36 కోట్లు కేటాయించారు.. పరికరాల వారీగా పంపిణీ చేయాల్సిన యూనిట్లు, నిధులను కేటాయించారు. వీటిని విడతల వారీగా మంజూరు చేస్తారు. అయితే ఇప్పటివరకు నయాపైసా రాలేదు. జీఎస్టీ కారణంగా పథకం అమలుకు సంబంధించి ధరలు ఖరారులో జాప్యమవుతుందని తెలిసింది. యంత్ర పరికరాలు ఎప్పుడిస్తారని అధికారులను అడిగితే, వాటికి సంబంధించిన ధరల వివరాలు రాలేదు. రాగానే ఇస్తామని అంటున్నారు. వానకాలం పూర్తి అయిపోయి, యాసంగి కొనసాగుతున్నా ఆధునిక పరికరాలు అందచేయకపోవడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు.




ట్రాక్టర్లు నేరుగా

యాంత్రీకరణ పథకం అమలుకు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మొదట్లో చెప్పిన అధికారులు తాజాగా ట్రాక్టర్లకు నేరుగా దరఖాస్తులు తీసుకుంటున్నారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు దరఖాస్తులు తీసుకోవద్దని చెప్పిన ప్రభుత్వం తిరిగి మండలానికి 10 నుంచి 15 ట్రాక్టర్లను మంజూరు **(మిగతా 7లో)**

(Dwaraka) https://t.me/telugudailynews

విద్యుత్తు శాఖలో మొండి బకాయిలు

వసూలుకు అధికారుల కసరత్తు ✷ సరఫరా నిలిపివేతకు చర్యలు



ఆదిలాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖను మొండి బకాయిల బెడద వెంటాడుతోంది. జిల్లాలోని పంచాయతీలు, పురపాలక సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాలు తదితర వాటికి సంబంధించిన బకాయిలు రూ.183.22 కోట్లు ఉన్నట్లు ఆ శాఖ అధికారులు తేల్చారు. వీటిలో స్థానిక సంస్థలే దాదాపు రూ. 139.50 కోట్లు చెల్లించాల్సి ఉంది. లక్షలల్లో బిల్లులు పేరుకుపోవడంతో విద్యుత్తు సరఫరా తొలగించడం, ఎంతో కొంత చెల్లించిన తరువాత తిరిగి పునరుద్ధరించడం జరుగుతోంది. పంచాయతీలకు మంజూరయ్యే రాష్ట్ర, కేంద్ర ఆర్థిక సంఘం నిధుల నుంచి విద్యుత్తు బిల్లులు చెల్లించాలి. అవి సమయానికి రాకపోవడం, అరకొర నిధులు రావడంతో వాటిని ఇతర పనులకు వెచ్చిస్తున్నారు. దీంతో విద్యుత్తు బకాయిలు పేరుకుపోతున్నాయి. బకాయిలు ఎక్కువగా ఉండటంతో ఇటీవల జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనానికి విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. మరో వైపు లక్షల్లో బకాయిలు ఉన్న పంచాయతీలకు నోటీసులు జారీ చేశారు.

జిల్లాలోని పంచాయతీలు, పురపాలక సంఘాలకు సంబంధించి తాగునీటి పథకాలు, వీధిదీపాలకు చెందిన విద్యుత్తు బిల్లులు ఏటా ఆయా పంచాయతీలు, పురపాలక సంఘాలు చెల్లించాల్సి ఉంది. గతంలో స్థానిక సంస్థలకు మంజూరు చేసే నిధుల నుంచి విద్యుత్తు బిల్లులను మినహాయించుకొని ప్రభుత్వం విద్యుత్తు శాఖకు చెల్లించేది. తాజాగా ప్రభుత్వం మంజూరు చేసే 14వ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీలకు మంజూరైన నిధుల్లో 30 శాతం సొమ్మును విద్యుత్‌శాఖ ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వం సూచించింది. వచ్చే అరకొర నిధుల్లో నుంచి విద్యుత్తు బకాయిలు చెల్లిస్తే, పంచాయతీల్లో వేరే పనులు చేపట్టే అవకాశం ఉండదని సర్పంచులు అంటున్నారు.

★ జిల్లాలోని పురపాలక సంఘాలకు సంబంధించిన బకాయిలు రూ.20.90 కోట్లు ఉన్నాయి. ఇందులో అత్యధికంగా భైంసా రూ.7.92 కోట్లు చెల్లించాల్సి ఉంది. తరువాత నిర్మల్ 3.84 కోట్లు, మందమర్రి రూ.3.71కోట్లు బకాయి ఉంది. ఇంటి పన్నులు ఠక్కున వసూలు చేసే పురపాలక సంఘాలు సైతం విద్యుత్తు బిల్లులను సకాలంలో చెల్లించకపోవడంతో కోట్ల రూపాయిలు బకాయిలుగా పేరుకుపోయాయి. బకాయిలు బాగా పేరుకుపోవడంతో ఇటీవల పురపాలక సంఘాలకు సంబంధించిన వీధి దీపాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో బకాయిల్లో కొంత సొమ్మును పురపాలక సంఘాలు చెల్లించాయి.

★ జిల్లాలో 866 పంచాయతీలకు సంబంధించి విద్యుత్తు బిల్లులు రూ.139.50 కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. ఇందులో 27 మేజర్ పంచాయతీలకు చెందిన బిల్లుల మొత్తం రూ.43.77కోట్లు ఉండగా, మిగిలిన 833 పంచాయతీలకు చెందిన బిల్లులు దాదాపు రూ.95.72 కోట్లు ఉన్నాయి. వీటిని రాబట్టుకునేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముందుగా ఆదాయం ఎక్కువగా వచ్చే మేజర్ పంచాయతీల బకాయిలను వసూలు చేయాలని నిర్ణయించారు. ఇందులో ఆదిలాబాద్ డివిజన్‌లోని పంచాయతీలకు సంబంధించి రూ.44.26కోట్లు బకాయిలు ఉండగా, తరువాత మంచిర్యాల డివిజన్‌లో రూ.34.84కోట్లు, కాగాజ్‌నగర్‌లో 27.80కోట్లు ఉన్నాయి. భైంసా డివిజన్‌లో 17.90 కోట్లు ఉండగా, నిర్మల్‌లో 14.69కోట్లు బకాయిలు ఉన్నాయి.

ప్రభుత్వ కార్యాలయాల్లోనూ..



జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన బిల్లులు కూడా పెద్ద మొత్తంలో పేరుకుపోయాయి. జిల్లాలోని ప్రధాన శాఖల మొత్తం రూ.22.82 కోట్లు బకాయిలుగా ఉన్నట్లు తేలింది. ఇందులో అత్యధికంగా విద్యాశాఖకు చెందిన మొత్తం రూ.1.93 కోట్లు, తరువాత ఉన్నత విద్యకు చెందినవి రూ.90 లక్షలు, రెవెన్యూ శాఖ రూ.36.22, గిరిజన శాఖ రూ.62.21 లక్షలు, బకాయిలు ఉన్నాయి. ఎస్సీ, బీసీ కార్పొరేషన్లు, పశుసంవర్ధక శాఖ, నీటి పారుదల శాఖ తదితర వాటికి చెందిన బిల్లుల మొత్తం రూ. లక్షలలో ఉన్నాయి. వీటితో పాటు జిల్లాలోని ఎత్తి పోతల పథకాలకు సంబంధించి రూ.17.40 కోట్లు విద్యుత్తు బకాయిలు ఉన్నాయి. వీటిలో 70 శాతం పథకాలు పనిచేయకపోయిన ప్రతి నెల బిల్లులు మాత్రం జమ అవుతుండటంతో బకాయి మొత్తం రూ.కోట్లలోకి చేరుకుందని అధికారులు అంటున్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రీ పెయిడ్ మీటర్లు

ప్రభుత్వ కార్యాలయాల్లో బకాయిలు పేరుకుపోతుండటంతో విద్యుత్ శాఖ ప్రీ పెయిడ్ మీటర్లు బిగించాలని నిర్ణయించింది. ఇవి వస్తే.. ముందుగా విద్యుత్‌ను కొనుక్కొవల్సి వస్తోంది. ప్రీపెయిడ్ అంటే ప్రస్తుతం చరవాణిలో రీఛార్జీ చేసుకున్నట్లే మీటర్లలో చిప్‌ను ఏర్పాటు చేస్తారు. ఎన్ని యూనిట్లు అవసరం ఉంటే... ఆ మేరకు రీఛార్జీ కార్డును కొనుగోలు చేసుకోవల్సి ఉంటుంది. అయితే గతంలో ఉన్న బకాయిల విషయం తేలగానే వీటిని బిగించేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే జిల్లాకు మూడు వేల మీటర్లు వచ్చి ఉన్నాయి. ప్రయోగాత్మకంగా ప్రభుత్వ కార్యాలయాల్లో బిగించి చూస్తారు. అక్కడ విజయవంతమైతే వీటిని మార్కెట్‌లో ప్రవేశపెట్టాలని విద్యుత్ శాఖ భావిస్తోంది.

- విద్యుత్ కనెక్షన్లు: 8.23 లక్షలు
- వీధి దీపాలు: 10,089
- ప్రభుత్వ కార్యాలయాలు: 4,203
- మొత్తం బకాయిలు: రూ.183.22 కోట్లు
- పంచాయతీల బకాయిలు: 139.50 కోట్లు
- పురపాలక సంఘాలు: రూ.20.90 కోట్లు
- ప్రభుత్వ కార్యాలయాలు: రూ.22.82 కోట్లు

లెక్క లేదు..

విద్యుత్తు శాఖ ఇచ్చే బిల్లులు మొత్తానికి లెక్క లేదు.. ప్రతి నెల ఎంతో కొంత వేస్తుండటంతో కోట్ల రూపాయల్లో బిల్లులు పేరుకుపోతున్నాయని సర్పంచులు, ఇతర శాఖల అధికారులు అంటున్నారు. 2013 వరకు గత ప్రభుత్వం మొత్తం బిల్లులను చెల్లించిందని, వాటిని కూడా బకాయిలుగా చూపుతున్నారన్నారు. గత రెండు విడతలుగా 14వ ఆర్థిక సంఘం నుంచి 30శాతం నిధులు విద్యుత్తు శాఖలో జమ చేస్తున్న ఇప్పటి వరకు చెల్లించినట్లు రసీదులు ఇవ్వలేదని వారు అన్నారు. పైగా బకాయిల మొత్తం ఎంత ఉందనేది కూడా చెప్పడం లేదని, నెల వారీగా బకాయిలు, గత సర్పంచిలు ఎంత చెల్లించారనే లెక్కలు లేవని వారు చెప్పారు. చాలాచోట్ల విద్యుత్తు మీటర్లు నడవడం లేదని వాటికి కూడా నెల నెల బిల్లులు వేశారని, వాటి వల్లనే పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోయాయని అంటున్నారు. పంచాయతీల వారీగా వాస్తవ రీడింగ్, మీటర్ల పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి లెక్కలు తేల్చాలని వారు అన్నారు. తప్పులు సవరించి బకాయిలు చూపితే బిల్లులు చెల్లింపు సక్రమంగా ఉంటుందని వారు అన్నారు.

బకాయిలపై దృష్టి పెట్టాం

- జైవంత్‌రావు చౌహాన్ పర్యవేక్షక ఇంజినీర్

పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకుపోయిన బిల్లులను వసూలు చేయడంపై దృష్టి సారించాం. గతంలో బకాయిలు చెల్లిస్తే వాటిపై ఉన్న వడ్డీ మాఫీ చేశారు. అప్పట్లో కొన్ని పంచాయతీలు బిల్లులు చెల్లించాయి. తాజాగా 14వ ఆర్థిక సంఘం నుంచి 30 శాతం నిధులు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించిన కొన్ని పంచాయతీలు చెల్లించడం లేదు. పంచాయతీల వారీగా బిల్లులను అందించే ఏర్పాట్లు చేస్తున్నాం.

పులి చర్మం మాయం?

విచారణ జరుపుతున్న అటవీ అధికారులు

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే : కుమురం భీం జిల్లా కాగజ్‌నగర్ అటవీ డివిజన్ పరిధిలోని బెజ్జూరు రేంజిలో గతేడాది స్వాధీన పర్చుకున్న పులి చర్మం మాయమైనట్టు విశ్వసనీయ సమాచారం. ఈ విషయంలో అటవీ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా విచారణ చేపడుతున్నట్టు తెలిసింది. 2016 నవంబరు 21వ తేదీన బెజ్జూరు రేంజి పరిధిలోని హెటిగూడ సమీపంలో ద్విచక్ర వాహనంపై పులి చర్మాన్ని తరలిస్తుండగా అటవీ అధికారులు స్వాధీన పర్చుకున్నారు. ఇద్దరు వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మహారాష్ట్రలోని ఆలపల్లి నుంచి పులి చర్మాన్ని ఆ ఇద్దరు వ్యక్తులు తీసుకు వచ్చినట్టు అధికారుల విచారణలో తేలింది. మహారాష్ట్ర అటవీ ప్రాంతంలో ఆ పులిని హతమార్చిన 13 మందిపై మహారాష్ట్ర అటవీ అధికారులు అప్పట్లో కేసు నమోదు చేశారు. ఆ పులి చర్మాన్ని బెజ్జూరు రేంజి అధికారుల పరిధిలోనే భద్రపర్చారు. ఆ చర్మం గత కొన్ని రోజులుగా కన్పించడం లేదని తెలిసింది. అటవీ అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బందిని సమగ్ర విచారణ జరుపుతున్నారు. ఈ విషయమై బెజ్జూరు రేంజి అధికారి రామ్మోహన్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఆ పులి చర్మం విషయమై సిబ్బందితో విచారణ జరుపుతున్నట్టు వివరించారు. ఏ ఉద్యోగి భద్రపర్చారో వివరాలను సేకరిస్తున్నామని సమాధానమిచ్చారు.



అటవీ అధికారులు స్వాధీన పర్చుకున్న పులి చర్మం(పాతచిత్రం)

ప్రియుడి ఇంటిముందు ప్రియురాలి మౌనపోరాటం

చెన్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అతడికి గతంలోనే వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలూ ఉన్నారు.. అయిన మరో అమ్మాయిని ప్రేమించాడు.. చివరకు పెళ్లికి నిరాకరించడంతో ప్రియురాలు అతడి ఇంటిముందు మౌనపోరాటానికి దిగిన సంఘటన గురువారం చెన్నూరు మండలంలోని సుద్దాల గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలి కథనం ప్రకారం.. సుద్దాల గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు ఎగుడ తిరుపతికి గతంలోనే వివాహమైంది. అతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఐదేళ్ల క్రితం తుర్కపల్లి గ్రామానికి చెందిన డొంగిరి స్వప్నతో పరిచయం ఏర్పడింది. వారి పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఈక్రమంలో ఇద్దరు కలిసి తిరుపతి, భద్రాచలం తదితర ప్రాంతాలకు వెళ్లారు. ఏడాది క్రితం మంచిర్యాల పట్టణంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని స్వప్నను అక్కడే ఉంచాడు. తిరుపతి రోజూ సుద్దాల నుంచి మంచిర్యాలకు రాకపోకలు కొనసాగించేవాడు. ఈక్రమంలో మూడునెలల క్రితం తనను పెళ్లి చేసుకోవాలని స్వప్న కోరగా.. తిరుపతి నిరాకరించాడు. దీంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించాడు. పెళ్లి చేసుకోవడం కుదరదని, రూ.మూడు లక్షలు ఇస్తాను తన జోలికి రావద్దని తిరుపతి చెప్పడంతో తాను నిరాకరించినట్లు బాధితురాలు స్వప్న తెలిపింది. దీంతో పెళ్లి చేసుకోవాలని నేరుగా సుద్దాలలో ఉన్న తిరుపతి ఇంటికి వెళ్లి అడిగానని చెప్పింది. సమాధానం చెప్పకుండా వెళ్లిపోవడంతో అతడి ఇంటిముందు మౌనపోరాటానికి దిగినట్లు బాధితురాలు తెలిపింది.



తిరుపతి ఇంటి ముందు మౌన పోరాటం చేస్తున్న స్వప్న

తల్లి కటకటాలపాలు.. తండ్రి కానరాని లోకాలకు

- మామను చంపిన కేసులో జైలుకు..
- తండ్రి బలవన్మరణంతో అనాథలుగా మారిన పిల్లలు
- పచ్చని సంసారంలో చిచ్చుపెట్టిన వివాహేతర సంబంధం
- సీతానగర్‌లో అలుముకున్న విషాద ఛాయలు

కాగజ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: అక్రమ సంబంధం ఓ పచ్చని సంసారాన్ని నిప్పుల కుంపటిగా మార్చేసింది. అభం శుభం తెలియని పిల్లలను అనాథలను చేసింది. గ్రామంలోని ఓ వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్న వివాహిత తమ కార్యకలాపాలకు అడ్డుగా ఉన్నాడని ఏకంగా మామను అతి దారుణంగా హత్య చేసిన సంఘటన జరిగి 35 రోజులు గడిచిపోయింది. ఈ సంఘటనతో మానసికంగా కుంగిపోయి హత్యకు గురైన వృద్ధుని కుమారుడు పురుగుల మందు తాగి బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో వారి పిల్లలు రోడ్డున పడ్డారు. ఈ సంఘటనతో కాగజ్‌నగర్ మండలంలోని సీతానగర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



మౌల్కర్ మోహన్(పాత చిత్రం)

గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. సీతానగర్ గ్రామానికి చెందిన మౌల్కర్ మోహన్ (30) బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గురువారం ఉదయం ఈ విషయం వెలుగు చూసింది. స్వయంగా తన భార్య చేతిలో హత్యకు గురి కావడం, ఆమె జైలు పాలుకావడంతో మానసికంగా కుంగిపోయిన మోహన్ మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగజ్‌నగర్ గ్రామీణ సీఐ ప్రసాద్‌రావు, ఎస్ఐ సుధాకర్ సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మోహన్ తండ్రి మౌల్కర్ రాజయ్య(70) స్వయాన పెద్ద కోడలు అమృత, ఇదే గ్రామానికి చెందిన ఎం.శంకర్ చేతిలో గత నెల 1న దారుణంగా హత్యకు గురయ్యాడు. అమృతకు ఇదే గ్రామానికి చెందిన ఎం.శంకర్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం గత కొన్నేళ్లుగా కొనసాగుతుండగా వృద్ధుడు మౌల్కర్ రాజయ్య అడ్డుగా నిలుస్తున్నాడనే కారణంతో హత్య చేసిన విషయం తెలిసిందే. అమృత, శంకర్‌లపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు.

గుండె పగిలేలా రోదిస్తున్న పిల్లలు...

మామను హత్య చేసిన సంఘటనలో తల్లి అమృత కటకటాల పాలుకాగా మానసిక వేదనను భరించలేక తండ్రి మౌల్కర్ మోహన్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ దంపతులు ముగ్గురు సంతానం శ్రీవాణి(12) సిర్పూరు(టి) కస్తూర్బా పాఠశాలలో 7వ తరగతి, శ్రీకాంత్(11) 6వ తరగతి, శ్రీకర్(1) యూకేజీ స్థానిక పాఠశాలల్లో చదువుకుంటున్నారు. సరిగ్గా 35 రోజుల వ్యవధిలోనే పిల్లలు అమ్మానాన్నల ప్రేమకు దూరమై అనాథలయ్యారు. బిత్తర చూపులతో తండ్రి శవం వద్ద పిల్లలను చూసిన పలువురు కంటతడి పెట్టుకున్నారు. జడ్పీటీసీ సభ్యుడు మౌల్కర్ లక్ష్మణ్, సర్పంచి బోగమ ల్లేష్, ఉపసర్పంచి నారాయణలు సంఘటన స్థలాన్ని సందర్శించి కుటుంబీకులను పరామర్శించారు.



అనాథలైన పిల్లలు

కడసారి చూపునకు నోచుకోని భార్య

మూడుముళ్లు వేసి ఏడడుగులు నడిచి అగ్ని సాక్షిగా కలకాలం తోడు ఉండాల్సిన భార్య అమృత తాను చేసిన తప్పిదం వల్ల భర్త మౌల్కర్ మోహన్‌ను కడసారి చూపు చూసుకోలేక పోయింది. ఆసిఫాబాద్ జైలులో రిమాండ్ ఖైదీగా మగ్గుతున్న అమృతను జైలు నుంచి తీసుకు రాలేని పరిస్థితి నెలకొన్నందున చివరి చూపునకు దూరమైంది. ఓ అక్రమ సంబంధం పిల్లలను అనాథలను చేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

భూసందేహానికీ ఉంది సమాధానం..

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే

భూముల రికార్డులను సరిచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన భూప్రక్షాళనకు సంబంధించిన ఫిర్యాదులు, సందేహాలను తీర్చడానికి మంచిర్యాల జిల్లా పాలనాధికారి కార్యాలయంలో సహాయ కేంద్రం (కంట్రోలు రూం) ఏర్పాటు చేశారు. మూడు నెలలుగా వివిధ రెవెన్యూ గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ దస్త్రాల సర్వేకు సంబంధించిన ఫిర్యాదులు, ఇతర సమాచారం కోసం ప్రజలు ఫోన్లు చేసి తెలుసుకున్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో భూప్రక్షాళన సర్వే పూర్తి చేసిన అధికారులు తాజాగా అర్బన్ మండలాల్లో సర్వే చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సహాయ కేంద్రానికి 83 మంది ఫోన్లు చేసి అవసరమైన సమాచారం తెలుసుకున్నారు. ఈ సహాయవాణి పనితీరుపై 'న్యూస్‌టుడే' కథనం..

- అందుబాటులో సహాయవాణి
- ఫిర్యాదులనూ నమోదు చేస్తున్న అధికారులు
- రెండు అర్బన్ మండలాల్లో ప్రారంభమైన సర్వే

సహాయ కేంద్రం నెంబరు: **08736-250107**
ఇప్పటి వరకు వినియోగించుకున్నవారు: **83** మంది



జిల్లాలోని రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన భూప్రక్షాళన సర్వే ప్రశాంతంగా సాగింది. మంచిర్యాల, నస్పూర్ అర్బన్ మండలాలు మినహా మిగతా గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల పూర్తయింది. గత సెప్టెంబరు 15 నుంచి డిసెంబర్ 31 వరకు భూదస్త్రాల సర్వే చేశారు. జిల్లాలోని 383 రెవెన్యూ గ్రామాల్లో 52 బృందాలు పర్యటించి సర్వే చేశారు. ఇందులో ఒక్కొక్క బృందానికి నలుగురు రెవెన్యూ సిబ్బందిని నియమించారు. ఒక్కొక్క రెవెన్యూ గ్రామంలో పది రోజులు క్యాంప్ వేసి రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలు, పహాణిలను పరిశీలించారు. గత నెల చివరి వారం వరకు నిర్వహించిన భూప్రక్షాళన సర్వేలో జిల్లాలో 3,89,279 సర్వే నెంబర్లలో గల 8,81,163 ఎకరాల భూమి దస్త్రాను పరిశీలించారు. ఇందులో 3,14,668 సర్వే నెంబర్లలో గల 7,85,250 ఎకరాలు భూమి రికార్డులు సక్రమంగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. జిల్లాలో ఇంకా రెండు అర్బన్ మండలాల్లో భూప్రక్షాళన సర్వేను అధికారులు చేస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

ఈ భూప్రక్షాళనకు సంబంధించిన విషయాలపై ఫిర్యాదులు చేయడానికి, సందేహాలు తీర్చుకోవడానికి మంచిర్యాల జిల్లా పాలనాధికారి కార్యాలయంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ నెంబర్‌కు ఇప్పటికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఫోన్లు చేసి అవసరమైన వివరాలను తెలుసుకున్నారు. సహాయ కేంద్రానికి ఫోన్లు చేసి వివరాలు తెలుసుకున్న వ్యక్తులకు సంబంధించిన సమస్యలను జిల్లా పాలనాధికారి కార్యాలయం సిబ్బంది ప్రత్యేక రిజిస్టార్‌లో నమోదు చేసుకున్నారు. సర్వే జరగబోయే గ్రామాల ప్రజలు ఈ సహాయవాణిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.



పాలనాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంలో ఫోన్‌లో రైతులు చెప్పిన ఫిర్యాదులను రిజిస్టర్‌లో నమోదు చేస్తున్న డీఆర్వో కార్యాలయం ఏఓ శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే

భీమారం మండలం వడాల గ్రామం నుంచి నందినేని లక్ష్మణ్ సహాయ కేంద్రానికి ఫోన్ చేసి వారసత్వ పరంగా వచ్చిన భూములను విరాసత్ చేసుకోవాలి. ఈ భూప్రక్షాళన సర్వేలో చేసుకోవచ్చా.. అని అధికారిని కోరారు. అక్కడ ఉన్న జిల్లా రెవెన్యూ కార్యాలయం ఏఓ శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే స్పందించి మీ రెవెన్యూ గ్రామానికి వచ్చే భూదస్త్రాల సర్వే సిబ్బందికి ముందుగా దరఖాస్తులు చేసుకుంటే విరాసత్ చేస్తారని ఆయన ఫోన్‌లో సమాధానం ఇచ్చారు.

భీమారం మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన రత్న సందీప్ ఫోన్ చేసి తమ భూమికి జాయింట్ పట్టా ఉందని, భూప్రక్షాళన సర్వేలో భూమిని విడివిడిగా రెవెన్యూ రికార్డులో నమోదు చేయాలని కోరారు. స్పందించిన అధికారి భూప్రక్షాళన సర్వేలో జాయింట్ పట్టాదారులు వేర్వేరుగా దరఖాస్తులు చేసుకుంటే రికార్డులో కూడా వారి పేర్లు వేర్వేరుగా నమోదు చేస్తారని సమాధానం ఇచ్చారు.

జైపూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన ప్రతాప్ రెడ్డి తమ భూమి వివాదంలో ఉందని, ఆ సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆ భూమిని మరొకరి పేరు మీద నమోదు చేయకుంటా ఆపాలంటే ఏమి చేయాలని సహాయ కేంద్రానికి ఫోన్ చేసి అడిగారు. అక్కడ ఉన్న అధికారి.. మీ గ్రామానికి వచ్చే సర్వే బృందం సభ్యులకు ఆ సర్వే నెంబరుకు సంబంధించిన వివాద భూమి సర్వేను ఆపాలని ముందు దరఖాస్తు చేస్తే ఆ దస్త్రాన్ని పెండింగ్‌లో పెడతారని సమాధానం ఇచ్చారు. ఆ వివాదాస్పద భూముల సర్వేను అధికారులు మరోసారి చేస్తారని వివరించారు.

బెల్లంపల్లి సమస్యలు అధ్యయనం చేశా

- మంచిర్యాల స్థాయిలో అభివృద్ధి
- బాధ్యతలు స్వీకరించిన సాయి రాహుల్‌రాజ్



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సాయి రాహుల్‌రాజ్

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: బెల్లంపల్లి సమస్యలపై నియామకం అయిన వెంటనే అధ్యయనం చేశానని సబ్‌కలెక్టర్ పాముల సాయి రాహుల్‌రాజ్ అన్నారు. గురువారం ఆయన బెల్లంపల్లి సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... అంతర్జాలంతో పాటు వివిధ అవకాశాల ద్వారా బెల్లంపల్లి సమస్యలు అధ్యయనం చేశానన్నారు. పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. అందరి సహకారంతో మంచిర్యాల స్థాయిలో బెల్లంపల్లిని అభివృద్ధి చేస్తానన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటానన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై శ్రద్ధ తీసుకుంటానన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. నిజామాబాద్‌లో శిక్షణ ఐఎఎస్‌గా ఉన్నప్పుడు ఈ-నామ్‌కు ప్రధానమంత్రి ఆవార్డు వచ్చిందన్నారు. అదే స్ఫూర్తితో ఇక్కడ పనిచేస్తానన్నారు. తొలిపోస్టింగ్ ఇక్కడకు రావడం మంచి అవకాశంగా భావిస్తున్నానన్నారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసమే సాఫ్ట్‌వేర్ రంగాన్ని వదిలి ఈ ఉద్యోగానికి వచ్చానన్నారు. తన లక్ష్యం ప్రజలకు సేవ చేయడమేనన్నారు. ప్రజలు ఏ కష్టమొచ్చిన తనకు చెప్పాలన్నారు. తన పరిధిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరి సహకారంతో బెల్లంపల్లిని అభివృద్ధి చేస్తానన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరడం తన బాధ్యతగా భావిస్తానన్నారు.



జన్నారంలో మాట్లాడుతున్న టీ-మాస్ జిల్లా కార్యదర్శి సంకె రవి

ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకుందాం

టీ-మాస్ జిల్లా కార్యదర్శి సంకె రవి

జన్నారం, న్యూస్‌టుడే: ప్రజలు తమ హక్కులను సాధించుకోవడానికి విడివిడిగా కాకుండా ఐక్యంగా ప్రభుత్వాలపై పోరాటాలు చేయాలని తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ-మాస్) జిల్లా కార్యదర్శి సంకె రవి పిలుపునిచ్చారు. జన్నారంలో గురువారం నిర్వహించిన టీ-మాస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచీకరణ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆశలు, ఆకాంక్షలపై నీళ్లు జల్లుతున్నాయని అన్నారు. ప్రధానమంత్రి మోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజా జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని ఆయన పేర్కొన్నారు. అందుకే హక్కుల సాధన, సమస్యల పరిష్కారంగా కోసం ఐక్యంగా పోరు చేయాలని అన్నారు. అంతకుముందు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రాజన్న, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పోతు శంకర్, టీ-మాస్ మండల నాయకులు కె.బుచ్చయ్య, బి.కిషన్, రాజమౌళి, కె.అశోక్, కె.లింగన్న, జీలుకర జ్ఞానేశ్వర్, విజయ్, చంద్రయ్య, రాజలింగు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువత ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న డీటీఓ కిష్టయ్య

మెగా రక్తదానం శిబిరం

ప్రారంభించిన జిల్లా రవాణాశాఖ అధికారి కిష్టయ్య

ఏసీసీ(మంచిర్యాల), న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వినాయక ట్రాన్స్‌పోర్టు ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక ఏసీసీలో ట్రాన్స్‌పోర్టు నిర్వాహకులు జోగుల సదానందం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన అధ్యక్షతన నిర్వహించిన ఈ శిబిరానికి భారీ స్పందన లభించింది. రక్తనిధి కేంద్రం నిర్వాహకుల సహకారంతో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రవాణాశాఖ అధికారి లెక్కల కిష్టయ్య హాజరై ప్రారంభించారు. రక్తదానం చేసిన యువతను అభినందించారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం సేకరించిన దాదాపు 30 యూనిట్ల రక్తపు నిల్వలను వైద్యులు విష్ణుమూర్తికి అందించారు. దాతలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో విజయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో మెరిసిన క్రీడాకారులు

కోటపల్లి, న్యూస్‌టుడే: ఇటీవల చెన్నూరులోని ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన మంచిర్యాల, కుముర భీం జిల్లాల స్థాయి సబ్‌జూనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కోటపల్లి మండలం దేవులవాడ ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. అండర్ 10, అండర్ 12, అండర్ 14 సంవత్సరాల బాలబాలికల పరుగుపందెం, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్ విభాగాల్లో రాణించి పథకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాడిపెల్లి బాపు, వ్యాయామ ఉపాధ్యాయుడు దాసరి మల్లేషలు తెలిపారు. అండర్ 14 బాలుర విభాగంలో ఈర్ల రాజశేఖర్ 800, 400 మీటర్ల పరుగుపందెంలో మొదటి స్థానం, 100 మీటర్ల పరుగుపందెంలో గంట వెంకటేష్ మొదటి స్థానం, ఎమ్.డి. హైమద్ హైజంప్‌లో ద్వితియస్థానం, నస్పూరి సతీష్ లాంగ్‌జంప్ విభాగంలో కాంస్యపథకం సాధించారు. అండర్ 12 విభాగంలో ఉడుత శ్రీకాంత్, సాగర్, సంతోష్, శేషి, సతీష్, స్పందనలు లాంగ్‌జంప్, హైజంప్, పరుగుపందెం పోటీల్లో ప్రతిభ కనబర్చి పాఠశాలకు వన్నెతెచ్చారని వారు పేర్కొన్నారు. గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 7 నుంచి 9 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. విజేతలను ప్రజాప్రతినిధులతో పాటు మండల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



విజేతలతో ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న సేజ్ పాఠశాల నిర్వాహకులు

పోటీలకు ఎంపికైన సేజ్ విద్యార్థులు

చెన్నూరు, న్యూస్‌టుడే : గురుకృప స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం చెన్నూరులో జరిగిన సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో చెన్నూరు పట్టణంలోని సేజ్ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 10 సంవత్సరాలలోపు బాలబాలికల విభాగంలో ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. 600ల మీటర్ల పరుగుపందెం పోటీల్లో పాఠశాల విద్యార్థులు ఎమ్.వర్షిని, ఆర్.సాయివీర, సాయిశృతిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. లాంగ్‌జంప్ విభాగంలో డి.సుజల్ బంగారు పతకం, 14 సంవత్సరాల విభాగంలో 800ల మీటర్ల పరుగులో జి.గణేష్ వెండి పతకాన్ని సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను గురువారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు పులి కిషోర్‌కుమార్, చంద్రశేఖర్, ప్రిన్సిపల్ దాగం శంకర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



దండేపల్లిలో పొలం దున్నుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే దివాకర్‌రావు

దండేపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా తెరాస సర్కారు పనిచేస్తోందని మంచిర్యాల ఎమ్మెల్యే ఎన్.దివాకర్‌రావు అన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు ఇస్తున్న నేపథ్యంలో గురువారం దండేపల్లి శివారులోని పొలాల వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అక్కడే నాగలితో పొలం దున్నారు. ఆయన మాట్లాడుతూ.. పంట రుణమాఫీ, పెట్టుబడి కోసం ఎకరానికి రూ.ఏనిమిది వేల రూపాయలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల మంజూల, జడ్పీటీసీ సభ్యుడు యశ్వంతరావు, ఎంపీపీ ఉపాధ్యక్షుడు ఆకుల రాజేందర్, సర్పంచులు కిషన్‌నాయక్, శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు హన్మాండ్లు, నారాయణ, రమేశ్, తెరాస మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశ్, చీర్ల వెంకటేశ్వర్లు, ఇప్ప రమేశ్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల

మేదరులను ఎస్టీల్లో చేర్చాలి

మేదరిపేట(దండేపల్లి గ్రామీణం): మేదరి కులస్థులను ఎస్టీల్లో చేర్చాలని సంఘ నాయకులు అన్నారు. దండేపల్లి మండలం మేదరిపేటలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అడవుల్లో దొరికే వెదురుపై ఆధారపడి బతుకుతున్నామన్నారు. 50 ఏళ్లు దాటిన వారికి ప్రభుత్వం రూ.1000 పింఛను ఇవ్వాలని కోరారు. రాయితీపై ఋణాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సులువ నరేష్, సులువ సురేష్ పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ

జైపూర్, న్యూస్‌టుడే: మండలంలోని గంగిపెల్లిలో గురువారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను పశువైద్యాధికారి హఫాన్సేన్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు కాళ్లల్లో, ముఖం మీద పుండ్లలాంటివి కన్పిస్తే అజాగ్రత్త వహించకూడదని సూచించారు. ఈ టీకాల పంపిణీ మండలంలో 10రోజుల పాటు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శీలం వెంకటేషం, తదితరులు పాల్గొన్నారు.

ఈ చిత్రంలోని నాడెపు కంపోస్టు నిర్మాణం హాజీపూర్ మండలం దొనబండలోనిది. దాసరి పాపారావు అనే లబ్ధిదారుడు నిర్మాణం చేసుకున్నారు. మూడు నెలల క్రితం నిర్మాణం చేసిన ఇందులో పశువుల పేడను వేసి సేంద్రీయ ఎరువులు తయారుచేసేందుకు వినియోగిస్తున్నాడు. సేంద్రీయ వ్యవసాయం చేసే ఓ రైతు ఇచ్చిన సలహాతో ఉపాధి అధికారులను సంప్రదించి ఈ నిర్మాణం చేశానంటున్నాడు. రైతులకు మరింత అవగాహన కల్పిస్తే ఈ నిర్మాణాలు చేసేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉందంటున్నాడు.



ఈ చిత్రంలోని నాడెపు కంపోస్టు నిర్మాణం న్యాతరి బానమ్మ ముల్కల్ల గ్రామానికి చెందిన లబ్ధిదారురాలిది. ఈమె ఆరునెలల క్రితం ఈ నిర్మాణం చేపట్టింది. పనులు ఇటీవల లనే పూర్తవడంతో సేంద్రీయ ఎరువులకోసం వినియోగించేందుకు నిర్ణయించింది. గ్రామంలో ఇలాంటి నిర్మాణాలు మరిన్ని చేయాల్సి ఉన్నప్పటికీ నేటికి పనులు ప్రారంభించలేదు. రైతులకు ఎంతో ఉపయోగపడే ఈ నిర్మాణాలను వేగవంతంగా నిర్మిస్తే సేంద్రీయ ఎరువుల తయారీకి ఉపయోగపడే అవకాశం ఉంది.





వృద్ధులకు అన్నదానం చేస్తున్న సతీష్-సుమలత దంపతులు

వృద్ధులకు అన్నదానం

సీసీసీ(శ్రీరాంపూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: సీసీసీ ఆర్కే-5 కాలనీలోని శ్రీసాయి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సతీష్-సుమలత దంపతులు గురువారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తల్లి రాజమ్మ 5వ వర్ధంతిని పురస్కరించుకొని అన్నదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సతీష్ బంధువులు ఈశ్వర్, మధుశాలిని, లింగమ్మ, రంజిత్‌కుమార్, జ్యోతి, కమల, వెంకటమ్మ, టి.నారాయణ, గోపాల్, శ్రీసాయి వృద్ధాశ్రమ వెల్ఫేర్‌సొసైటీ అధ్యక్షుడు ఎండీ జమాల్, ఆగయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పురపాలక సంఘం అధ్యక్షురాలు మామిడిశెట్టి వసుంధర

నాడెపు కంపోస్టుల నిర్మాణంలో జాప్యం

పట్టించుకోని అధికారులు

మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి రైతులు పండించే పంటల్లో నూతన ఒరవడిని సృష్టించేలా సేంద్రీయ ఎరువుల తయారీని ప్రోత్సహించేందుకు చేపట్టిన నాడెపు కంపోస్టుల తయారీలో రైతులకు సరైన అవగాహన కల్పించకపోవడంతో నియోజకవర్గంలో నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. రైతులను ప్రోత్సహించాల్సిన అధికారుల నిర్లక్ష్యం వహించడంతో పాటు ఉపాధి హామీ ద్వారా నిర్మించే నాడెపు కంపోస్టు నిర్మాణాలపై రైతులు ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లి, లక్సెట్టిపేట, ఉమ్మడి మంచిర్యాల మండలాల్లో చేపట్టిన నాడెపు కంపోస్టు నిర్మాణాలపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న కథనం...

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చిన్న, సన్నకారు రైతులను ప్రోత్సహించి సేంద్రీయ వ్యవసాయం వైపుగా మళ్లించేందుకు వీలుగా ప్రభుత్వం నాడెపు కంపోస్టుల నిర్మాణాలను చేపట్టింది. ఈ నిర్మాణాల ద్వారా వ్యర్థపదార్థాలను సేంద్రీయ ఎరువుగా తయారుచేసే అవకాశం ఉంది. దీనికోసం రైతులకు అవగాహన కల్పించి వారిని నిర్మించుకునేలా చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు ఈ నిర్మాణాలపై ఆసక్తి చూపడంలేదు. కొన్ని ప్రాంతాల్లో రైతులు ముందుకువచ్చినప్పటికీ చేసిన నిర్మాణాలకు డబ్బులు చెల్లించడం లేదు. దీంతో కూలీలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేసిన కూలీలకు డబ్బులు మంజూరుకాకపోవడంతో ఉపాధి అధికారులు గ్రామాల్లోకి వెళ్లేందుకు జంకుతున్నారు. దీనివల్ల ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.



రైతులు నిర్మించిన నాడెపు కంపోస్టు గుంత

నియోజకవర్గంలోని మండలాల్లో మంజూరుచేసిన నాడెపు కంపోస్టుల నిర్మాణాలివే..

మండలం	మంజూరు చేసినవి	నిర్మాణంలో ఉన్నవి	పెండింగులో ఉన్నవి	ఖర్చుచేసిన నిధులు (లక్షల్లో)
మంచిర్యాల	159	14	145	1.20
లక్సెట్టిపేట	361	54	307	4.16
దండేపల్లి	351	78	273	2.05

నిధులు నిలిపివేయడంతోనే జాప్యం

-అహ్మద్ హై, ఎంపీడీఓ, మంచిర్యాల

ఉపాధిహామీ పథకంలో గత కొన్ని నెలలుగా రాష్ట్రంనుంచే నిధులు మంజూరుచేయడంలేదు. దీంతో చేసిన పనులకు నిధులను మంజూరుచేయలేకపోతున్నాం. పనుల్లో జాప్యం కావడానికి నిధుల మంజూరులో జాప్యమే ప్రధాన కారణం. ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకుని నిధులు విడుదల చేస్తే పనులు వేగవంతం అయ్యే అవకాశం ఉంది. నాడెపు కంపోస్టు నిర్మాణాలపై రైతులకు వివరించాలనే ఆదేశాలు ఉపాధి అధికారులకు జారీచేశాం. అవగాహన కల్పించి నిధుల వివరాలు తెలిపిన తరువాతనే నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: మంచిర్యాల పురపాలక సంఘం అధికారులు గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పురపాలక అధ్యక్షురాలు మామిడిశెట్టి వసుంధర, కమిషనర్ చింత శ్రీకాంత్‌లు స్థానిక రైతుబజార్ మార్కెట్‌లో పర్యటించిన కూరగాయల వ్యాపారులకు స్వచ్ఛ సర్వేక్షణ్‌పై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అందరూ బహిరంగ మల మూత్ర విసర్జన చేయరాదన్నారు. ఇంట్లో వెలువడే చెత్తను తడి, పొడి చెత్తను వేర్వేరుగా డబ్బాలతో నిలువ చేసి మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అందుకే స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజలు అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పురపాలక ఇంజనీరు సాంబయ్య, తెరాస పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాదాసి రవీందర్ గురువారం ప్రకటించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా పెర్క సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా బోనాసి స్వామి, కోశాధికారిగా రామగిరి గంగయ్య, ఉపాధ్యక్షులుగా అంజయ్య, రమేష్, సహాయ కార్యదర్శులుగా చిలుక మల్లేష్, నీలవేని కుమార్, ముఖ్య కార్యనిర్వాహకుడిగా రాజు, ఏరియా కార్యదర్శులుగా కర్నె అంజయ్య, శనిగరపు రాజు, జలింపెల్లి కిరణ్, సలహాదారులుగా చిలుముల రాయమల్లు, అంబాల రాజేష్, ఎర్ర మల్లయ్య, ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.



పెర్క సత్తయ్య

ఫలితాలు తక్షణమే ప్రకటించాలని కోరుతూ వినతి

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపూర్‌లోని ఐటీఐ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల ఎన్‌సీవీటీ మూడో సంవత్సరాల ఫలితాలు తక్షణమే ప్రకటించాలని కోరుతూ విద్యార్థి సంఘాల నాయకులు ఆ కళాశాల ప్రధానోపాధ్యాయుడికి గుగులోతు సాకృ గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015 డిసెంబర్‌లో విద్యార్థులు కళాశాలలో చేరగా వారికి మూడు సెమిస్టర్ పరీక్షలు జరిగాయన్నారు. వాటిలో రెండు సెమిస్టర్ల ఫలితాలు మాత్రమే వెలువడ్డాయని, మూడో సెమిస్టర్ ఫలితాలు రావాల్సి ఉందని తెలిపారు. ఫలితాలు ఆలస్యమవుతుండటంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని, వారికి న్యాయం జరిగేలా చూడాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అనపర్తి యువరాజు, నేతకాని సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్, శివసాయికిరణ్, శివ పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయుడికి వినతిపత్రం సమర్పిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

టీకనపల్లిలో పారిశుద్ధ్య పనులు

టీకనపల్లి (మంచిర్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: హాజీపూర్ మండలం టీకనపల్లిలో గురువారం పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో పారిశుద్ధ్యపనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రామంలోని మురుగునీటి కాలువల్లో పేరుకుపోయిన పూడిక మట్టిని, గడ్డిని, చెత్తను తొలగించారు. రహదారుల వెంట పెరిగిన ముళ్ల పొదలను తొలగించారు. తాగునీటి బావుల్లో బ్లీచింగ్‌పౌడర్ చల్లారు. దోమల మందును పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆకుతోట సత్తమ్మ, కారోబార్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకోవాలి

దండేపల్లి, న్యూస్‌టుడే: పాఠశాల యాజమాన్య అభివృద్ధి కమిటీలు పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని మండల విద్యాధికారి బొలిశెట్టి రాజయ్య కోరారు. గురువారం స్థానిక ఎమ్మార్సీలో మండలంలోని అన్ని ఎస్ఎంసీ సభ్యులకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు వచ్చే నిధులు సద్వినియోగం అయ్యేలా చూడాలని తరచూ పాఠశాలకు వెళ్లి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో డీఆర్పీలు దత్తుమూర్తి, సప్దర్ అలీ ఖాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

నేత్రదానం చేసి అంధులకు కంటి చూపునిద్దాం



మంచిర్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా కళాశాల విద్యార్థినులు

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలు అందరూ నేత్రదానం చేసి అంధులకు కంటి చూపునివ్వాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి దివ్యశ్రీ అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా గురువారం మంచిర్యాల పట్టణంలో మహిళా పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక దృక్పథంతో యువత అందులకు నేత్రదానం చేసి, వారు ప్రపంచాన్ని చూసే అదృష్టాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్.ఐ. సుమన, సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, అధ్యాపకులు వాణిశ్రీ, శ్యామల, స్వప్న, నర్మద తదితరులు పాల్గొన్నారు.



మురుగునీటి కాలువలను శుభ్రం చేస్తున్న పంచాయతీ సిబ్బంది

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
80085 52977, 73373 49690
ప్రతిరోజూ ఉదయం 10గం. నుండి సాయంత్రం 6 గం. వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
1800-425-8888
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

మంచిర్యాల

రక్తనిధి కేంద్రంలో నిల్వలు

ఏసీసీ(మంచిర్యాల): మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రంలో నిల్వలు గురువారం వరకు ఎ పాజిటివ్ 9, ఎ నెగటివ్ 0, బి పాజిటివ్ 32, బి నెగటివ్ 1, ఏబీ పాజిటివ్ 4, ఏబీ నెగటివ్ 1, ఒ పాజిటివ్ 17, ఒ నెగటివ్ 7 అన్ని పరీక్షలు చేసి సిద్ధంగా ఉన్నాయి. రక్తం అవసరం ఉన్నవారు కేంద్రం స్థిరవాణి సంఖ్య(08736-259259, 252259)లను, లేదా రక్తనిధి కేంద్రం నిర్వాహకుడు డా. డి.విష్ణుమూర్తి చరవాణి(94925 57337)ని సంప్రదించగలరు.

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన మీ కుటుంబసభ్యులు/ ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు 'ఈనాడు'లో తక్కువ ఖర్చుతో ప్రచురించేందుకు మీ దగ్గరలోని ఈనాడు ఏజెంటును సంప్రదించండి. లేదా వివరాల కోసం ఈక్రింది నెంబరుకు ఫోన్ చేయండి.
జి.ఎస్.టి. 5% అదనం
70328 26891, 80087 61425

లంబాడాలకు ఎస్టీ హోదా రద్దు చేయాలి

లక్సెట్టిపేట, న్యూస్‌టుడే: లంబాడాలకు ఎస్టీ హోదాను రద్దుచేసి భవిష్యత్తులో వారికి ఎస్టీలుగా కుల ధ్రువీకరణ పత్రాలు, ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాల జారీని నిలిపివేయాలని కోరుతూ తుడుందెబ్బ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ సంపతి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సోయం జంగు, గెడెం బొజ్జెరావు, గుర్రాల శ్రీనివాస్, కుర్సింగ వివేక్, చంటి, బాదు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీలు

హాజీపూర్ (మంచిర్యాల గ్రామీణం): రాష్ట్రంలోని లంబాడాలకు ఎస్టీ హోదాను రద్దుచేయాలని కోరుతూ గురువారం హాజీపూర్ మండల తహసీల్దార్ మోహన్ రెడ్డికి తుడుందెబ్బ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ అధ్యక్షుడు కుడిమెల్ తిరుపతి మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో ఎలాంటి చోటు లేనందున లంబాడాలకు మంజూరుచేసే ధ్రువీకరణ పత్రాలు, ఏజెన్సీ ధృవీకరణ పత్రాలను జారీచేయడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. జాబితా నుంచి లంబాడీలను తొలగిస్తేనే ఆదివాసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు సోమం జంగు, శాంతమ్మ, అనంత్, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

దండేపల్లి: లంబాడాలు, బంజారాలను ఎస్టీల నుంచి తొలగించాలని ఆదివాసీ సేవా సంఘం మండల గౌరవ అధ్యక్షుడు పెంద్రం రాముపటేల్, ఉపాధ్యక్షుడు అడాయి కాంతారావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆదివాసీలు ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తమ నిరసన తెలిపారు. ఎస్టీ జాబితా నుంచి వీరిని తొలగించాలంటూ నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ లంబాడాలు, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల ఆదివాసీలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని వీరికి ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకూడదనాన్నరు. అనంతరం తహసీల్దార్ దత్తుప్రసాద రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తాళ్లపేట సర్పంచి కుమ్రం లింగారావు, నాయకులు కుడిమేత సోము, తట్ర అర్జున్, చిన్నయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

ఎమ్మార్పీఎస్ నాయకుల అరెస్టు


లక్సెట్టిపేట, న్యూస్‌టుడే: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శనకు యత్నించిన ఎమ్మార్పీఎస్ నాయకులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి బిరుదుల ధర్మయ్య, లింగంపల్లి వెంకటేష్, నియోజకవర్గ కన్వీనర్ సుద్దాల శ్రీనివాస్, చిన్నయ్య, రమేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



సామగ్రి అందజేస్తున్న ఇన్‌ఛార్జి పురుషోత్తం నాయక్ తదితరులు

విద్యార్థులకు పరీక్షల సంసిద్ధత సామగ్రి అందజేత

(మంచిర్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: హాజీపూర్ మండలం గఢ్‌పూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వయోజనవిద్యాశాఖ జిల్లా ఇన్‌ఛార్జి పురుషోత్తం నాయక్ ఆధ్వర్యంలో పదోవ తరగతి విద్యార్థులకు పరీక్షల సంసిద్ధత సామగ్రిని, మోడల్ పరీక్ష పత్రాల అందజేశారు. పదోవతరగతి విద్యార్థులు ఈ సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో మెరుగైన ప్రతిభ చూపే అవకాశం ఉందన్నారు. నిరుపేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందనే ఆశయంతో పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వయోజన విద్య జిల్లా రిసోర్సు పర్సన్ వెంకటేశ్వర్లు, రాయలింగు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రేంసాగర్‌రావు నివాస ప్రాంతంలో వృథాగా పోతున్న మంచినీరు

నీటి వృథాను అరికట్టరూ.

ఏసీసీ(మంచిర్యాల), న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు నివాస ప్రాంతంలో గత వారం రోజుల నుంచి మంచినీటి పైప్‌లైన్ లీకేజితో నీరు వృథాగా పోతుంది. సమస్యపై ఇప్పటికే సంబంధిత అధికారులకు విన్నవించామని, అయినా చర్యలు చేపట్టడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేల లీటర్ల మంచినీరు బురదపాలవుతుందని, వెంటనే లీకేజిని అరికట్టే విధంగా చూడాలని కోరుతున్నారు.

తెరపై ఈనాడు

మంచిర్యాల సాంస్కృతికం: వేంకటేశ్వర - హలో, ఏషియన్ శ్రీనివాస - ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి), లక్ష్మి- ఒక్క క్షణం, మయూరి - టూ కంట్రీస్

4కె డిజిటల్ కెమెరాపై వర్క్‌షాప్

మంచిర్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లా ప్రొఫెషనల్ ఫొటో, వీడియోగ్రాఫర్స్, మిక్సింగ్ యూనిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కెమెరా వర్క్‌షాప్ ఆకట్టుకుంది. స్థానిక ఎస్‌వీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంచిర్యాల, కుమురం భీం జిల్లాల నుంచి ఫొటో, వీడియో గ్రాఫర్లు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రముఖ కంపెనీ సహకారంతో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో 4కె కెమెరా పని తీరు, వాడుక విధానంపై కంపెనీ టెక్నికల్ శిక్షకులు వివరించారు. సంకేతికతను ఉపయోగించి ప్రత్యేక్ష ప్రసారాలను ఏ విధంగా తీయాలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో చప్పుడు ఎడిటర్ నారాయణస్వామి, శంకర్‌పటేల్, మునావర్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కనకయ్యగౌడ్, కార్యదర్శి రాజేష్, కోశాధికారి మహావీర్ రాము, పట్టణ అధ్యక్షుడు సీపతి రవి, ప్రధాన కార్యదర్శి రాజబాబు, కోశాధికారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



4కె డిజిటల్ కెమెరాపై శిక్షణ ఇస్తున్న కంపెనీ ప్రతినిధులు



దైనందిని ఆవిష్కరిస్తున్న అటవీశాఖ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారి సర్వనన్ తదితరులు

అటవీశాఖ దైనందిని ఆవిష్కరణ

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: మంచిర్యాలలో అటవీశాఖ అధికారులు రూపొందించిన నూతన సంవత్సర దైనందిని (డైరీ)ని గురువారం ఆ శాఖ అధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి సర్వేనన్, జిల్లా అధికారి జి.రామలింగం, ఎఫ్‌డీఓలు జె.వెంకటేశ్వర్ రావు, వి.తిరుమల్‌రావు, రాజారావు, ఎఫ్‌ఆర్వో మానయ్య, అటవీశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు అత్తి సుభాష్, హాజర్, అప్తాఉల్లా, ఎండీ హాఫిజోద్దీన్ పాల్గొన్నారు.

వేసవిలోగా ఉపాధ్యాయ పదోన్నతులు బదిలీలు చేపట్టాలి

దండేపల్లి, న్యూస్‌టుడే: వేసవిలోగా ప్రభుత్వం ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బండి రమేశ్ కోరారు. గురువారం స్థానిక ఎమ్మార్సీలో సంఘ 2018 సంవత్సర కాలసూచీని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి పదోన్నతులు, బదిలీలు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఏకీకృత సేవా నిబంధనల్లో ఉన్న న్యాయమైన చిక్కులను వెంటనే తొలగించి పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బొలిశెట్టి రాజయ్య, సంఘ రాష్ట్ర కార్యదర్శి రత్న లక్ష్మీనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ ఉప్పల రూపాచారి తదితరులు పాల్గొన్నారు.



దండేపల్లిలో కాలసూచీని ఆవిష్కరిస్తున్న తపస్ నాయకులు

DLF
HOME LOANS
సేల్స్ ఆఫీసర్: అర్హత: డిగ్రీ, వయస్సు: 27 years, జీతం: 2 లక్షలు PA + ఇన్‌సెంటివ్స్
(2 Posts)
బైక్ (టూవీలర్ తప్పనిసరి)
రిసెప్షనిస్ట్ & టెలికాలర్: అర్హత: డిగ్రీ
(2 Posts)
(Females Only)
జీతం: I లక్ష PA
(Targets Achivements)
వాక్-ఇన్-ఇంటర్వ్యూ
5th & 6th జనవరి, 2018, 10 am to 2 pm
Alongwith Resume & 2 Pass Photos
DLF URUGONDA'S ASSOCIATES
1st Floor, 503/A, Hitech Colony,
Mancherial. Cell: 98855 58222

ఎన్ఎస్ఎస్ శిబిరంలో రక్తదానం

మంచిర్యాలఅర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని చెన్నూరు రోడ్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంచిర్యాల వృత్తి విద్యా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బీణారాణి హాజరై మాట్లాడారు. విద్యార్థి దశలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీల ద్వారా క్రమశిక్షణ, సేవ కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. రక్తదానం చేయుటకు విద్యార్థులు ముందుకు రావటం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు 40 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో మంచిర్యాల వృత్తి విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి చంద్రమోహన్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భీంరావు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థి

పద్మశాలి సంఘం కాలసూచీ ఆవిష్కరణ

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీమహర్షి పద్మశాలి సంఘం 2018 కాలసూచీని ఆ సంఘం నాయకులు గురువారం శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-6 కొత్త రోడ్‌లోని సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు జక్కన రాజేందర్ మాట్లాడుతూ తమ హక్కుల సాధన కోసం పద్మశాలిందరూ ఐక్యకావాలని సూచించారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులు కెటాయించి తమ కులస్థుల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఏరియా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, శ్రీమతి మాదవరపు సంధ్యా, భర్త: నర్సింగరావు, నివాసం: గౌతమినగర్, మంచిర్యాల మరియు శ్రీమతి కొత్త విజయలక్ష్మి, భర్త: సత్తయ్య, నివాసం: ఏషియన్ టవర్స్, హైటెక్ కాలనీ, మంచిర్యాల గార్లు ఉమ్మడిగా డా. నెం. 5167/2011 డాక్యుమెంట్ ద్వారా ఖరీదు చేసిన హైటెక్ సిటీ ప్లాట్ సర్వే నెంబర్లు 366, 367, 368, 371, 372, 373, 374, 375 & 396 సమీప ఇంటి నెం. 3-367, మంచిర్యాల హైటెక్ సిటీ కోడ్ నెం. 98, మంచిర్యాల మున్సిపాలిటీ రెవెన్యూ డివిజన్ మంచిర్యాల, జిల్లా: ఆదిలాబాద్, డివిజన్ మంచిర్యాల సబ్ రిజిష్టర్ మంచిర్యాల ప్రస్తుత జిల్లా మంచిర్యాల గల ప్లాట్ నెం. 165 దాని హద్దులు తూర్పు: ప్లాట్ నెం. 160, పడమర: 40 ఫీట్ల రోడ్డు, ఉత్తరం: 60 ఫీట్లు, దక్షిణము: 60 ఫీట్లు. దీని యొక్క విస్తీర్ణం 266.66 చ.గ.లు. 222.95 చ.మీటర్లు గల భూమిని ఉమ్మడిగా పై వారు ఖరీదు చేసియుండిరి. ఈ భూమి పైన శ్రీమతి కొత్త విజయలక్ష్మి, భర్త: సత్తయ్య, వయస్సు: 36 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఏషియన్ టవర్స్, హైటెక్ కాలనీ, మంచిర్యాల గారు అవిభాజ్యమైన ఈ ప్లాటు 165 లేఅవుట్ మంచిర్యాల మున్సిపాలిటీలో గల తన హక్కు గల భూమి పైన ఈ ప్లాటు మార్టిగేజ్ చేసి అప్పుగా రూ. 5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు) నా క్లైంట్ నుండి పొందనున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్న మూడు రోజులలో సరైన డాక్యుమెంట్లతో ఈ క్రింద తెలిపిన న్యాయవాదిని సంప్రదించగలరు. ఎలాంటి అభ్యంతరం రానిచో ఏ అభ్యంతరాలు లేవని భావించి నా క్లయింట్ అప్పు ఇవ్వడం జరుగుతుంది. తదుపరి ఏలాంటి అభ్యంతరాలు పరిగణలోకి తీసుకోబడవు.

ఇట్లు, సం/-, గాజుల కోటమల్లయ్య
యం.ఎ., ఎల్.ఎల్.బి.
సీనియర్ న్యాయవాది, జన్మభూమినగర్, మంచిర్యాల
సెల్: 9849373066

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

7న ఉచిత ఎంసెట్ నమూనా ప్రవేశ పరీక్ష

మంచిర్యాలవిద్యావిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆచార్య జయశంకర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఈనెల 7న స్టడీ కేంద్రంలో ఉచిత ఎంసెట్ నమూనా ప్రవేశపరీక్ష జరుగనున్నట్లు సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. పరీక్ష ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 6న సాయంత్రం 5 గంటలలోపు 97046 39400కు సంప్రదించాలని ఆయన కోరారు.

రోగ నిర్ధారణకాగానే చర్యలు తీసుకోవాలి

జిల్లా ఉపవైద్యాధికారిణి జ్యోతి


మాట్లాడుతున్న జిల్లా ఉపవైద్యాధికారిణి జ్యోతి

ఏసీసీ(మంచిర్యాల), న్యూస్‌టుడే: జిల్లాలో మలేరియా, డెంగీ వ్యాధుల నిర్ధారణ జరిగే వెంటనే చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఉప విద్యాధికారిణి జ్యోతి సూచించారు. కేసీఆర్ కిట్ పథకం పనితీరు వారం వివరిరోజు నివేదిక అందించాలన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఉప వైద్యాధికారి కార్యాలయంలో ఆరోగ్య పర్యవేక్షకులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని ప్రాథమిక ఉపకేంద్రాల్లోని ఏఎన్ఎంలకు ఇచ్చిన ట్యాబ్‌లలో వివరాలను వేగంగా నమోదు చేయాలన్నారు. మాతా శిశు సంరక్షణ సేవలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ యాప్‌లో పొందుపరచాలన్నారు. ఈనెల 28న, మార్చి 11న చేపట్టే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీ ప్రణాళిక చేపట్టాలన్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలను వేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మలేరియా జిల్లా అధికారిణి విజయపూర్ణిమ, డెమో వెంకటనర్సయ్య, సబ్ యూనిట్ అధికారి తొగరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

BIRTHDAY GREETINGS


1వ జన్మదిన శుభాకాంక్షలు
చి॥ శృతిక్

మా ముద్దుల బాబు చి॥ శృతిక్‌కి 1వ జన్మదిన శుభాకాంక్షలు.
అమ్మా-నాన్న:
మాదంపల్లి ప్రణీల్-మౌనిక
లక్షెట్టిపేట

BUSINESS SERVICES

విజిలెన్ అసోసియేట్స్‌గా రాణించడానికి ఉన్నతస్థితికి ఎదగడానికి ఇష్టపడి, కష్టపడే వారికి శ్రీరేఖ ఇన్‌ఫ్రా వారి విజిలెన్ అసోసియేట్స్‌గా అద్భుత అవకాశం. ఫిక్స్‌డ్ సాలరీ+ ఇన్సెంటివ్స్ Cell: 97014 81081.

BUSINESS OFFER

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తే రోజు మంచి ఆదాయం. అమ్ము మైనము మేము ఇస్తాము. No Charges. 07338784267, 09790852975.

FOR SALE

మంచిర్యాల మార్కెట్ రోడ్‌లో ప్రముఖ షాప్స్ కంగన్‌హాల్ కమ్ ఆల్ ఇన్ వన్ Shop above 6 lack స్టాక్‌తో సహ అమ్మకానికి కలదు. Cell: 89196 99447, 81421 23570.

జాక్ సెంట్రింగ్ అమ్మకానికి కలదు. మంచిర్యాలలో కేవలం ఒక స్లాబ్ కొరకు వాడిన జాక్ సెంట్రింగ్ మెటీరియల్ అమ్మబడును. సంప్ర॥ 97045 48586, 89788 08997.

సోయాపాల తయారీ యంత్రం అమ్మబడును. పూర్తి వివరాలకు సంప్రదించండి. ఈశ్వర్ హెల్త్ ఫుడ్స్, నస్పూర్, మంచిర్యాల్. Cell: 94920 02630.

EDUCATION

B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed. Seats. Fee: 17000/- only. ✆ 92931 33596, 95025 08484.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Streams Eligible. ✆ 99593 89401, 92462 76674.

HEALTH CARE

NUERO

మెడ న్యూరో కేర్ మంచిర్యాల నందు ప్రతి ఆదివారం న్యూరో ఫిజీషియన్ డా॥ శరవణ్ కుమార్ దేవులపల్లి MD, DM (న్యూరో USA) గారు అందుబాటులో కలరు. తీవ్రమైన తలనొప్పి, వెన్నునొప్పి, మెడనొప్పి, శరీరంలో ఒక ప్రక్కకు లాగడం నరముల సంబంధించిన అన్ని వ్యాధుల చికిత్స కొరకై సంప్ర: 73309 93507, 94946 16108.

REAL ESTATE

FLAT FOR SALE

రూ. 50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

PLOT FOR SALE

మంచిర్యాల రైల్వే స్టేషన్‌కు 2 1/2 km దూరంలో తక్షణ దరకు Open Plots అమ్మబడును. Near Govt Model School & College, KGBV School, సర్వేచేయబడిన ప్లాట్స్ రాజీవ్ రహదారి (బైపాస్ రోడ్) సం॥ 80082 56655.

మంచిర్యాల మున్సిపాలిటీ రంగంపేట వండవిట్టరోడ్‌కు ప్రక్కన ప్లాట్స్ కలవు గజం రూ॥ 7500 ఇండిపెండెంట్ ఇళ్లకు అనుకూలం లక్షెట్టిపేట్‌కు నుండి 1.5 km దూరం కలదు. సెల్: 9440141215.

PROPERTY FOR SALE

మడిగెలు అమ్మబడును
నిర్మల్ పట్టణములోని కంచరోని చెరువు ఎదురుగా రిజిస్ట్రేషన్ ఆఫీస్ ప్రక్కనగల 2 షట్టర్లు (మడిగెలు మరియు సెల్లార్) అమ్మబడును.
Contact:
9848231326
9849319248

TO-LET

మంచిర్యాల గద్దెరాగడిలో శ్రీనివాస గార్డెన్ వెనుక గల శ్రీనివాసనగర్‌లో 12 గుంటల స్థలంలో 2 రూమ్స్ (12x15) బోర్ 2 వీల్స్ 4 వీల్స్ పార్కింగ్ వెహికల్ ఫైనాన్స్ గోడౌనుకు అద్దెకు ఇవ్వబడును. 98666 83654, 90304 15175.

మంచిర్యాల పట్టణంలో సాయిబాబా గుడి దగ్గర రోడ్డు ప్రక్కన బస్‌డిపో దగ్గర గల విశాలమైన (1760 చ॥గజములు) 1, 2, 3 ఫ్లోర్లు భవంతి బ్యాంక్/కళాశాల/ పాఠశాల/ ఆఫీస్‌లకు అద్దెకు లేదా లీజుకు ఇవ్వబడును. సెల్: 91543 93986, 94920 71143.

JOBS

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail: irpinfratech@yahoo.in.

Hyd లో 5 స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం:12,000. రూం+మీల్స్ ఫ్రీ. డైరెక్ట్‌జాబ్. Age: 18-28. Cont: 9581678034/ 9912074715.

మంచిర్యాల్ రాయల్ పర్నీచర్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించవలసిన Cell: 90103 01165, 97002 12968.

నర్సింగ్‌కేర్,పేషెంట్‌కేర్ కొరకు M/F హెల్త్‌కేర్ అసిస్టెంట్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ + వసతి + భోజనం జీ॥ 8000-16500/- + బోనస్. ✆ 9966310431/ 7799087387

Hyd లో స్టార్ (MNC కం॥ స్టార్ హోటల్స్) క్యాటరింగ్ బాయ్స్ (12-15ఏళ్లు) హెల్పర్స్ 13000/- సెక్యూరిటీ 12000/- ITI/ డిప్లొమా (9-14ఏళ్లు) ఫ్రీ రూం+ మీల్స్ ✆ 9703006077/ 99.

ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేయుటకు Sales Executives కావలెను. Qly: Degree ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. మంచిర్యాల, నిర్మల్ సంప్ర॥ 99851 29005, 95153 55274.

Hyd 5 స్టార్ హోటల్స్, ఫిలింవండర్స్ హాల్స్‌కి, షిఫ్ట్‌కి, క్యాటరింగ్ బాయ్స్, సెక్యూరిటీగార్డ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 10,500 - 13,500/- రూం+ భోజనం ఫ్రీ. ✆ 7799275977

R Blue గ్రూప్, మంచిర్యాల జిల్లాలో మార్కెటింగ్ చేయుటకు ఆసక్తి గల యువతి, యువకులు, MLM లీడర్స్, రిటైర్ కార్మికులు, ఏజెంట్స్ కావలెను. తగిన జీతం+ కమీషన్స్+ TA+DA లు ఇవ్వబడును. Cell: 83742 57080.

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpopcorn.com) for Telangana Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 76809 44361, Email your Resume. exceltrading.ind @gmail.com

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 175/- Only
Colour Rs. 205/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Adilabad:
99590 97631
99590 97634
99496 14363
80084 99968

ఐక్యత ఉంటే విజయం మనదే

పుర ఉపాధ్యక్షుడు నల్ల శంకర్


అభ్యర్థులను సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం సభ్యులు

ఏసీసీ(మంచిర్యాల), న్యూస్‌టుడే: కాపు సోదరులందరూ ఐక్యంగా ఉంటే ఏ పోటీల్లోనైనా విజయం సాధించవచ్చని పట్టణ పుర ఉపాధ్యక్షుడు, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నల్లశంకర్ అన్నారు. ఇందుకు బుధవారం జరిగిన రెడ్‌క్రాస్ ఫలితాలే నిదర్శనమని గుర్తుచేశారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రహదారులు, భవనాల విశ్రాంత గృహంలో ఐఆర్‌సీఎస్ ఫలితాల్లో ఘనవిజయం సాధించిన మున్నూరుకాపు సంఘం సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలిసారి జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన పడాల రవీందర్, కాసర్ల శ్రీనివాస్, ఎల్ల కిషన్‌లను పూలమాలలువేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీని మరింత ఉన్నత స్థాయి తీసుకెళ్లాలని, కులస్థులందరూ ఏకతాటిపైకి వచ్చి అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఉపాధ్యక్షులు తోట తిరుపతి, ఆకుల సత్తయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు గొంగళ్ల శంకర్, సతీష్ అభి, జోగుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


అకున్‌సబర్వాల్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న మంచిర్యాల సీఐ నరేందర్, జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్సై వెంకటేశ్వర్ వైద్య

ఆబ్కారీశాఖ అధికారులకు పురస్కారాలు

మంచిర్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నాటుసారా నియంత్రణకు కృషిచేసిన ఆబ్కారీశాఖ అధికారులకు, సిబ్బందికి గురువారం ఆశాఖ రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్ పురస్కారాలు అందజేశారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆబ్కారీశాఖ మంచిర్యాల సీఐ టి. నరేందర్, జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్సై వెంకటేశ్వర్ వైద్య, చెన్నూరు కానిస్టేబుల్ కొండపల్లి మల్లేశ్‌లు అకున్‌సబర్వాల్ చేతులమీదుగా పురస్కారాలు అందుకున్నారు. ఈసందర్భంగా పురస్కార గ్రహీతలను జిల్లా ఆబ్కారీశాఖ అధికారి నరసింహారెడ్డితో పాటు ఇతర అధికారులు అభినందించారు.

ప్రభుత్వ అధ్యాపకుల రాష్ట్ర కార్యవర్గంలో చోటు


లక్ష్మణ్‌రావు అంజయ్య ఎస్. వెంకటేశ్వర్లు

మంచిర్యాలవిద్యావిభాగం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో ఈనెల 3న జరిగిన ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం ఎన్నికల్లో జిల్లాకు చెందిన అధ్యాపకులకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించింది. మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకుడు కె. లక్ష్మణ్‌రావు రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, గణితశాస్త్ర అధ్యాపకుడు అంజయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు నియామకమయ్యారు. ఈ సందర్భంగా వీరిని జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

డీఎల్ఎడ్ అభ్యర్థులు రిపోర్టు చేయాలి

మంచిర్యాలవిద్యావిభాగం, న్యూస్‌టుడే: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ ద్వారా అన్ ట్రైయిన్డ్ ఉపాధ్యాయులకు దూరవిద్య ద్వారా అందిస్తున్న డీఎల్ఎడ్ కోర్సులో 2017-19కు గాను ప్రవేశాలు పొందిన ఉమ్మడిజిల్లా అభ్యర్థులు ఈనెల 5 నుంచి ఆదిలాబాద్ డైట్ కళాశాలలో రిపోర్టు చేయాలని జిల్లా విద్యాధికారి రవికాంత్ తెలిపారు. ఏవైనా సందేహాలకు 99499 93719కు సంప్రదించాలని ఆయన కోరారు.


పాట చిత్రీకరణను ప్రారంభిస్తున్న ఎంవీఐలు వివేకానందరెడ్డి, రంగారావు

చోదకుల స్థితిగతులపై వీడియో పాట చిత్రీకరణ

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: డ్రైవర్ వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్న చోదకుల స్థితిగతులపై శ్రీరాంపూర్‌కు చెందిన కొందరు యువకులు వీడియో పాటను చిత్రీకరిస్తున్నారు. గురువారం శ్రీరాంపూర్‌లో జరుగుతున్న ఈ పాట చిత్రీకరణను మంచిర్యాల, గోదావరిఖనికి చెందిన ఎంవీఐలు వివేకానందరెడ్డి, రంగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చోదకులు రహదారి నియమాలను తప్పకుండా పాటిస్తూ ప్రయాణికులను జాగ్రత్తగా గమ్య స్థానాలకు చేరవేయాలని సూచించారు. కార్యక్రమంలో వీడియో పాట చిత్రీకరణ నిర్వాహకుడు సారా రాజయ్య, కొరియోగ్రాపర్, డైరెక్టర్ సల్లూరి సత్యం, కెమెరామెన్లు ఆనంద్, రమేష్, కోఆర్డినేటర్ శనిగరపు రాజలింగు, మొర్ల దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

మీ చిన్నారి పుట్టినరోజు ప్రకటనను ఈనాడులో ఇవ్వండి
B/W ప్రకటన కేవలం రూ. 500 మాత్రమే
ఈనాడు లో కలర్ ప్రకటన రూ. 700 మాత్రమే
Timings: 10 AM to 6 PM


Contact: GST 5% Applicable
99590 97631, 99590 97634
99496 14363, 80084 99968

(Dwaraka) https://t.me/telugudailynews

పురపాలికం ఖాళీ!

(మొదటిపేజీ తరువాయి) మంచిర్యాల పట్టణం ఇప్పుడు పాలకవర్గం సభ్యులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి దూరం అవుతోంది. పట్టణలో ఖాళీగా ఉన్న కీలక పోస్టులను భర్తీ చేయించడంలో ప్రజాప్రతినిధులు విఫలం అవుతున్నారు. ప్రస్తుతం మంచిర్యాలలో పురపాలక సంఘంలో ఒక కమిషనర్, మేనేజర్, ఒక ఎం.ఇ., ఏ.ఇ.లు-2, జూనియర్ అసిస్టెంట్లు-7, బిల్లు కలెక్టర్లు-5, టీపీబీవోలు-3, ఒకటి టెక్నికల్ అధికారి, ఆర్.ఐ. పని చేస్తున్నారు. ఇక్కడ అకౌంట్ ఆఫీసర్ (ఏఓ) పోస్టు లేకున్నా డిప్యూటేషన్‌పై నియామించారు. మందమర్రి పురపాలక సంఘానికి చెందిన మరో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లను ఇక్కడే డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. వీరి డిప్యుటేషన్ కాలం పూర్తి అయినా పురపాలక ఉన్నతాధికారులకు ముడుపులు చెల్లించి గడువును పొడిగించుకుంటున్నట్టు తెలిసింది. మందమర్రి, బెల్లంపల్లి చిన్న పురపాలక సంఘాల్లో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించిన అధికారులు, జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పురపాలక సంఘంలో కీలక పోస్టులను భర్తీ చేయకపోవడంతో పట్టణ అభివృద్ధికి దూరం అవుతుంది.

● మంచిర్యాల పురపాలక సంఘానికి ఇంటి పన్నులు, నల్లా బిల్లుల ద్వారా ప్రధాన ఆదాయం వస్తుంది. గత 2017-18 సంవత్సరంలో ఇప్పటికి ఇంటి పన్నులు రూ.5.11 కోట్లు, ప్రభుత్వ కార్యాలయల భవనాల పన్ను రూ.1.01 కోట్లు, నల్లా బిల్లుల ద్వారా రూ.2.80 కోట్ల ఆదాయం రావాల్సి ఉంది. ఈ బిల్లులు వసూలు చేయడానికి ఐదుగురు బిల్ కలెక్టర్లు పని చేస్తున్నారు. పట్టణంలో వివిధ సర్వేల పేరుతో సిబ్బంది ఇంటింటికి తిరిగి పన్నులు వసూలు చేయకపోవడంతో రూ.కోట్ల ఆదాయం రాకుండా పోతుంది.

● పట్టణంలో అక్రమ భవన నిర్మాణాలు పెరిగి పోతున్నాయి. పారిశ్రామిక ప్రాంతాలకు ప్రదాన కేంద్రమైన మంచిర్యాల పురపాలక సంఘంలో ఒక టీపీఓ, ఇద్దరు టీపీఎస్‌లు, నలుగురు టీపీబీవోలు పని చేయాల్సి ఉండగా, ఒక టీపీఎస్ డిప్యూటేషన్‌పై వరంగల్‌కు వెళ్లీ అక్కడ ఏసీబీ అధికారులకు చిక్కి సస్పెండ్ అయ్యాడు. మరో టీపీఎస్ పదోన్నతిపై బదిలీపై వెళ్లాడు. అయితే బెల్లంపల్లి పురపాలక సంఘంలో పని చేసే ఒక టీపీఎస్‌ను వారానికి మూడు మంచిర్యాల ఇన్చార్జిగా డిప్యూటేషన్‌పై నియమించారు. ఇక్కడ పని చేసే టీపీఓ వేరు పురపాలక సంఘంలో ఆరు రోజులు డిప్యుటేషన్‌పై పని చేస్తూ ఇక్కడ కేవలం వారానికి ఒక్క రోజు మాత్రమే పని చేస్తున్నారు. దీంతో పట్టణంలో అక్రమ భవనాల నిర్మాణాలను అరికట్టకుండా పోయింది. ఇక్కడ ఎడాదికి 350 నుంచి 400 మంది అక్రమంగా భవనాలు నిర్మిస్తుండటంతో పురపాలక సంఘానికి వచ్చే భారీ ఆదాయం రాకుండా పోతోంది.

● మంచిర్యాల పురపాలక సంఘంలో అధికారుల పర్యవేక్షణలేక గుత్తేదారులు అభివృద్ధి పనులు చేయడంలేదు. పట్టణంలో రెండేళ్లలో నిర్వహించిన టెండర్ల పనులు దాదాపు రూ.5 కోట్లతో నిర్మించాల్సిన అభివృద్ధి పనులు 300పైచిలుకు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల మరో రూ.6 కోట్లతో 39 అభివృద్ధి పనులకు టెండర్లు

పోస్టులు	ఖాళీలు
శానిటరీ ఇన్‌స్పెక్టర్లు	2
హెల్త్ అసిస్టెంట్లు	2
వర్క్ ఇన్‌స్పెక్టర్	1
రెవెన్యూ అధికారి (ఆర్.ఓ)	1
పర్యావరణ ఇంజనీరు	1
టీపీఎస్	2
టీపీబీఓ	1
సీనియర్ అకౌంటెంట్	1

నిర్వహించారు. ఈ అభివృద్ధి పనులకు టెండర్లు నిర్వహించిన సమయంలో గుత్తేదారుల నుంచి అధికారులు, పాలకవర్గం సభ్యులు కమీషన్లు తీసుకుని అభివృద్ధి పనుల పర్యవేక్షణపై నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా పట్టణ అభివృద్ధికి దూరం అవుతుంది.

● పారిశుద్ధ్య విభాగం పనులను పర్యవేక్షించడానికి ఇక్కడ రెండు శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులు ఉన్నాయి. ఇందులో ఒక పోస్టు మొదటి నుంచే ఖాళీగా ఉండగా, మరో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై రెండేళ్ల కిందట ఏసీబీ అధికారులు క్రిమినల్ కేసు నమోదు చేయడంతో ఆయనను సస్పెండ్ చేశారు. మరో రెండు హెల్త్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడానికి ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లను ఇన్చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా నియామించారు. వారికి శిక్షణ లేకపోవడంతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో విఫలం అవుతున్నారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టణ అభివృద్ధిపై నిర్లక్ష్యం చేయకుండా మంచిర్యాల పురపాలక సంఘంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయించాలని ప్రజలే కోరుతున్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని అనేక సార్లు కోరాం

చింత శ్రీకాంత్, పురపాలక సంఘం కమిషనర్, మంచిర్యాల

మంచిర్యాల పురపాలక సంఘంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఇప్పటికే అనేక సార్లు ఉన్నతాధికారులను కోరాం. అయినా భర్తీ చేయడంలేదు. సిబ్బంది కొరతతో పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో కొంత ఇబ్బంది అవుతుంది. మళ్లీ కూడా ఖాళీలను భర్తీ చేయాలని అధికారులను కోరుతాం. పెండింగ్‌లో ఉన్న ఆస్థిపన్ను బకాయిలను సిబ్బందితో వసూలు చేయిస్తాం. గుత్తేదారులో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తాం.

అంధుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

జిల్లా సంయుక్త పాలనాధికారి సురేందర్‌రావు

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: అంధుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా సంయుక్త పాలనాధికారి సురేందర్‌రావు అన్నారు. మంచిర్యాలలోని పాలనాధికారి కార్యాలయంలో గురువారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కోసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రెయిలీ అంధులకు అక్షర భాషను రూపొందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. వికలాంగులకు సమానంగా అంధ వికలాంగులు ఆత్మవిశ్వసంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. పాఠశాల మంచిర్యాలలోనే ఒక్కటి ఉందన్నారు. ఈ పాఠశాల అభివృద్ధి ప్రభుత్వ పరంగా కృషి చేస్తామన్నారు. బ్రెయిలీ భాషతో రూపొందించిన కాలసూచీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంక్షేమశాఖ అధికారి రౌఫ్‌ఖాన్, ఐసీడీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ అత్తి సరోజ, మహిళా ఎస్ఐ సుమన, అంధుల పాఠశాల నిర్వహకుడు అశోక్‌రావు తదితరులు పాల్గొన్నారు.


బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న జేసీ సురేందర్‌రావు

వాహనాల నమోదులో జాప్యం చేస్తే సీజ్ చేస్తాం

జిల్లా రవాణాశాఖ అధికారి కిష్టయ్య


మాట్లాడుతున్న కిష్టయ్య, హేమలత

మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో యజమానులు కాకుండా కార్మికులతో నడిపే వాహనాలన్నింటిని వెంటనే కార్మికశాఖ కార్యాలయంలో నమోదుచేసుకోవాలని లేనిపక్షంలో వాహనాలను సీజ్‌చేయనున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్య హెచ్చరించారు. గురువారం జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ఆయన కార్మికశాఖ అధికారిణి హేమలతతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 మంది కార్మికులు ఉండి వాహనాలు కలిగిన యజమానులు సత్వరమే కార్మికశాఖలో వాహనాలు, డ్రైవర్ల పేర్లను నమోదుచేయాలని ఆదేశించారు. ఇప్పటికే గడువు ముగిసినందున రవాణాశాఖ కార్యాలయంలో సేవలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వాహనాల నమోదులేని పక్షంలో ట్యాక్సు చెల్లించిన వాహనాలకు టోకెన్ల పంపిణీని నిలిపివేస్తామన్నారు. వీటితో పాటు ఫిట్‌నెస్‌లు, పర్మిట్ రెన్యూవల్ సేవలతో పాటు ఇతర అన్ని రకాల సేవలను పూర్తిగా నిలిపివేస్తామన్నారు. రవాణాశాఖ తనఖీల్లో వాహనాలు పట్టుబడితే సీజ్ చేయడంతో పాటు రూ.500 జరిమానా, మూడు నెలల జైలుశిక్ష విధించేలా కేసులు నమోదుచేస్తామన్నారు. జిల్లాలో 3300 వాహనాలు ఉండగా ఇంత వరకు 1200 వాహనాలకు నోటీసులు జారీచేశామన్నారు. ఇందులో 122 వాహనాలు మాత్రమే కార్మికశాఖ కార్యాలయంలో నమోదుచేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంగవైకల్యం సహాయం, అంత్యక్రియలకు ఆర్థిక సహాయం,ప్రసూతి సహాయం వంటివి అందజేయబడుతాయన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్నందున వాహనాల డ్రైవర్లు, సిబ్బంది వారి పేర్లు నమోదుచేసుకోవాలని ఆమె సూచించారు.

నన్నెవరూ ఏమీ చేయలేరు..

(మొదటిపేజీ తరువాయి) దుర్గం చిన్నయ్య, కోవ లక్ష్మీ, ఎమ్మెల్యే పురాణం సతీశ్‌లు కూడా ఈఎన్‌సీకి ఫిర్యాదు చేశారు. మంచిర్యాల నుంచి ఆయన్ను సరెండర్ చేయాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

● ఆదాయానికి మించి అక్రమ ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలున్నాయి. వీటిపైన ఏసీబీ అధికారులు సైతం నిఘా పెట్టినట్లు తెలిసింది.

● ఈ అధికారి తీరు పలువురు అధికారులకు ఇబ్బందికరంగా మారింది. "ఆయన్ను ఏమీ అనేట్టు లేదు. ఏదైనా అంటే నేను స్థానికుడిని.. నాకు స్థానిక బలం ఎక్కువే ఉంది. ఎమ్మెల్యే మా మామ. మరో ఎమ్మెల్యే, ఎంపీ నాకు బాగా దగ్గర. వాళ్లంతా నేను చెప్పినట్లు వినాల్సిందే. నేను సీఎం క్యాంపు కార్యాలయంలో ఏది చెబితే అది నడుస్తది.". అంటూ నన్నే భయపెట్టాడంటూ ఓ ఉన్నతాధికారి 'ఈనాడు'తో తన గోడు వెల్లబోసుకున్నారు.

● క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షించరనే ఆరోపణలున్నాయి. నాసిరకంగా పనులు జరిగినా పట్టింపులేకుండా బిల్లులు మంజూరు చేస్తున్నారనే విమర్శలున్నాయి.

రాయితీ యంత్రం రాదేమి?

(మొదటిపేజీ తరువాయి) చేస్తున్నట్లు పేర్కొనడంతో మండల వ్యవసాయాధికారులు నేరుగా రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఇతర పరికరాలకు మాత్రం దరఖాస్తులు తీసుకోవడం లేదు. వాస్తవంగా ఆధునిక పరికరం కావాలనుకునే రైతులు ముందుగా దరఖాస్తు ఫారం నింపి, కావల్సిన పత్రాలతో మండల వ్యవసాయాధికారికి ఇవ్వాలి. ఆయన వాటిని పరిశీలించి సంతకం చేసి తిరిగి రైతులకు ఇస్తారు. వాటిని తీసుకెళ్లి సమీప మీసేవ కార్యాలయం ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. మీసేవలో నమోదు చేసుకున్న తరువాత మీసేవ రశీదు జత చేసి తిరిగి దరఖాస్తును మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో కానీ, సంబంధిత డీలర్లకు కాని అందివ్వాల్సి ఉంటుంది. అన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఏడీకి, తరువాత జేడీకి పంపిస్తారు. దరఖాస్తులు పరిశీలించి ఉత్తర్వులు మంజూరు చేయాల్సి ఉంటుంది. సంబంధిత డీలర్ల నుంచి లేదా ఒకే సారి మండల కేంద్రం నుంచి లబ్ధిదారులకు పరికరాలు పంపిణీ చేస్తారు. నిధులు విడుదల చేయకపోవడంతో అధికారులు సైతం పథకం గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు.

భారీ యంత్రాలకే నిధులు

ప్రభుత్వ పథకాల అమలుకు కేటాయించిన నిధుల ఖర్చు మార్చి నుంచి మార్చి నెల వరకు (ఆర్థిక సంవత్సరం) ఉంటుంది. సీజన్ ప్రారంభంలో నిధులు కేటాయిస్తే, ఇప్పటి వరకు దీనిపై స్పష్టత రాకపోవడంతో నిధుల వ్యయంపై సందేహం నెలకొంది. ఏటా నిధులు మంజూరులో జాప్యం జరుగుతుండటంతో లక్ష్యం సాధనలో వెనుకబడిపోయి నిధులు మిగులుతున్నాయి. ఈ ఏడాది కేటాయించిన నిధులు ఇప్పటి వరకు విడుదల కాకపోవడం, వీటిలో ఎక్కువగా వ్యవసాయ యంత్ర పరికరాల సేవా కేంద్రాలకు (సీహెచ్‌సీ) కేటాయించడంతో లక్ష్యం పూర్తి అయ్యే అవకాశాలు తక్కువగా ఉంది. సి.ఎచ్.సి కింద ఆధునిక పరికరాలు పొందాలంటే బ్యాంకు రుణం తప్పనిసరి. మొత్తం యూనిట్ వ్యయంలో రాయితీ పోను మిగిలిన మొత్తం బ్యాంకు నుంచి తీసుకోవల్సి ఉంటుంది. ప్రభుత్వం విడుదల చేసే రాయితీని బ్యాంకు ఖాతాలకు విడుదల చేస్తారు. కేటాయించిన నిధుల్లో రూ.25కోట్లు సిఎచ్‌సి లకే ఉన్నాయి. గత ఏడాది ఆర్థిక సంవత్సరం ముగింపులో నిధులు కేటాయించడంతో లక్ష్యం పూర్తి చేయడంలో అధికారులు హైరానా పడ్డారు. ఆర్‌కేవీవై నిధులు అసలు విడుదలనే కాలేదు.

పేరుకే కమిటీలు

లబ్ధిదారుల ఎంపికలో ఉన్నతాధికారుల నుంచి మొదలు శాస్త్రవేత్తల వరకు ఉన్నా.. ట్రాక్టర్ల మంజూరులో పైరవీలు చోటు చేసుకుంటున్నాయి. ఆయా మండలాల్లో పార్టీల నేతలకే మంజూరు అవుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో మండలానికి రెండు, మూడు మంజూరు కావడంతో వాటిని నేతలే తీసుకున్నారు. తక్కువ యూనిట్లు ఉన్న సందర్భంలో దరఖాస్తుదారులు ఎక్కువగా ఉంటే, లాటరీ పద్ధతిన మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు. కాని అధికారులు నేతల ఒత్తిళ్లకు తలొగ్గి వారు సూచించిన వారికే రాయితీ పరికరాలు ఇవ్వడం వల్ల రైతులు మండిపడుతున్నారు. ఈ ఏడాదైనా పరికరాల పంపిణీ పారదర్శకంగా చేపట్టాలని రైతులు కోరుతున్నారు. నిధులు కేటాయించినట్లుగా, ధరలు, రాయితీ ఖరారు, నిధుల విడుదల, తదితర వాటిని విడుదల చేస్తే.. సీజన్ ముగిసే లోగా నిర్ధేశించిన లక్ష్యం మేరకు పరికరాలు రైతులకు పంపిణీ చేసే వీలుంది.

పరికరాలపై జీఎస్‌టీ ప్రభావం

ఆధునిక యాంత్రీకరణ పథకం కింద రైతులకు రాయితీపై పంపిణీ చేసే పరికరాలపై జీఎస్‌టీ ప్రభావం పడనుంది. ఈ కారణంగా ధరల నిర్ణయంలో జాప్యం జరుగుతోంది. ప్రధానంగా ట్రాక్టర్లు, ఇతర పరికరాలు కొన్ని 18 శాతం పన్ను పరిధిలోకి రాగా, ప్రధాన ముడి పదార్థాలన్నీ 28 శాతంలో ఉండటంతో ధరల పెంపు భారీగా ఉండే వీలుంది. ట్రాక్టరుతోపాటు, దానికి అనుబంధంగా వాడే పరికరాల ధరల్లో పెరుగుదల ఉండే అవకాశముంది. ఒక్కో పరికరంపై రూ.4వేల నుంచి 20 వేల వరకు పెరిగే అవకాశం ఉంది. వరి నూర్పిడి యంత్రం ధర లక్ష రూపాయిలు ఉండేది. ఇప్పుడు అది రూ.1.70 లక్షల వరకు చేరుకునే వీలుంది. రైతులకు ఇచ్చే ప్రతి యంత్రపరికరం ధరలు పెరిగే అవకాశం ఉండటం వల్ల రాష్ట్ర స్థాయిలో ధరల ఖరారు, రాయితీపై అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. ఇప్పటికే బిందు, తుంపర్ల సేద్య పరికరాల ధరలు పెరగడం, పెంపు భారం రైతులపైనే మోపడంతో రైతులు పరికరాలు పొందడానికి ఆసక్తి చూపడం లేదు.

మీసేవ ద్వారానే

ఆశాకుమారి, జిల్లా వ్యవసాయాధికారి, ఆదిలాబాద్

జిల్లాల విభజన తరువాత తొలిసారిగా యాంత్రీకరణకు భారీగా నిధులు కేటాయించారు. గతంలో ఉమ్మడి జిల్లా మొత్తానికి రూ.13-15 కోట్లు వచ్చేవి కావు. అలాంటిది ఈ ఏడాది రూ.40 కోట్లు కేటాయించారు. నిధులు విడుదలలో జాప్యమైంది. పరికరాలకు సంబంధించి మీసేవ ద్వారా దరఖాస్తులు తీసుకుంటాం. ఇంకా కొంత స్పష్టత రావాల్సి ఉంది. సీహెచ్‌సి కేంద్రాలకు పరికరాలు ఇవ్వడం వల్ల గ్రామంలో ఉండే రైతులందరు ఉపయోగించుకునే వీలుంది.

డిస్ట్రిబ్యూటర్స్ కావలెను

మంచిర్యాల జిల్లాలో మండలాల వారీగా సబ్‌డీలర్స్ & రిటైలర్స్ కావలెను. *ప్రొడక్ట్స్:* Riniva, Food Product, Sri Sri Ayurveda Gowdurbur Products, Sampradayam Foods, మట్టి పాత్రలు మరియు అన్ని రకాల హెల్త్ మరియు సేంద్రీయ వస్తువులు లభించును.

పూర్తి వివరములకు సంప్రదించండి

ఈశ్వర హెల్త్ ఫుడ్స్ సెంటర్

నస్పూర్. సెల్: 9492002630, 9492010112

నమూన ప్రకటన

బహిరంగ ప్రకటన

విజ్ఞతగల నిర్ణయం. వివాదాలకు అతీతం.



డిస్కౌంట్ కలదు

లక్షల విలువైన స్థిరాస్తిని కొనేముందు సరైన నిర్ణయం తీసుకోవడం అవసరం. 'ఈనాడు'లో బహిరంగ ప్రకటన ఇవ్వడం ఎంతో సులభం.

వివరాలకు సంప్రదించండి: GST 5% Applicable

Cell: 99590 97631, 99590 97634, 99496 14363, 80084 99968

(Dwaraka) https://t.me/telugudailynews

ప్రతిభావంతులు.. ప్రభుత్వ పాఠశాల పిల్లలు



- సత్తా చాటి రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపిక
- పలు అంశాల్లో రాణిస్తున్న లోకేశ్వరం విద్యార్థులు

లోకేశ్వరం, న్యూస్‌టుడే

వీరంతా 'పది' లోపు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. మొదటి నుంచి కార్పొరేటు పాఠశాలల్లో ఉన్నట్లు అన్ని వసతులతో కూడిన విద్యనభ్యసించలేదు. అయినా తమకు వచ్చిన విద్య, ఆట, పాటలపై మమకారాన్ని ఏనాడూ చంపుకోలేదు. వారిలో ఉన్న జిజ్ఞాసను పసిగట్టిన ప్రభుత్వ ఉపాధ్యాయులు వారిని అదే అంశంలో రాటుదేల్చి వదిలారు. అంతే వారు తమ సత్తాను చాటుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపికవుతూ శభాష్ అనిపించుకుంటున్నారు. లోకేశ్వరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై స్ఫూర్తి కథనం



రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై అవార్డు తీసుకుంటున్న విద్యార్థిని శ్రీనిష

ఆట కొత్తదైనా.. జాతీయ స్థాయికి ఎంపికైన 'శ్రీనిష'

సాధారణంగా సర్కారు బడులలో కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్ వంటి ఆటలు ఆడిస్తారు. కాని లోకేశ్వరం ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని శ్రీనిష కొత్తగా ప్రాచుర్యంలోకి వస్తున్న ఫుట్‌బాల్‌టెన్నిస్ ఆటను నేర్చుకుంది. వ్యాయామ ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ ఆటలోని అన్ని రకాల మెళకువలను నేర్పించారు. ఆమె మండల, జిల్లా స్థాయిలలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఇటీవల నిజామాబాద్ జిల్లా పల్లికొండలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తన సత్తా నిరూపించి జాతీయ స్థాయి సింగిల్స్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికయ్యారు. వారంలో దిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది శ్రీనిష .

ఆదా పరికరంతో ఆకట్టుకున్న ప్రశాంత్, సవిన్‌లు

మన్మద్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రశాంత్, సవిన్‌లు ఉష్ణ బంధకాలను ఉపయోగించి ఇంధనాలను ఆదా చేసే పరికరాన్ని తయారు చేసి రాష్ట్ర స్థాయి విజ్ఞానమేళాకు ఎంపికయ్యారు.



విజ్ఞానమేళలో ఉపాధ్యాయుడు రాజగోపాల్‌తో విద్యార్థులు ప్రశాంత్, సవిన్

వీరు నాలుగు రోజులు వరంగల్‌లో నిర్వహించిన విజ్ఞానమేళా ప్రదర్శనలోనూ తమకు మెళకువలు నేర్పిన ఉపాధ్యాయుడు రాజగోపాల్‌తో కలిసి తమ పరికరాలను ప్రదర్శించి పలువురిని ఆకట్టుకున్నారు. వీరు తయారు చేసిన పరికరం 'కుక్ కమ్ హాట్‌పాట్'. గ్యాస్ స్టౌవ్ గాని కుక్కర్‌పై గాని ఏదేని పదార్థాన్ని సగం వరకు ఉడికించి ఈ పరికరంలో పెడితే అది పూర్తిగా ఉడకడంతో పాటు 5 గంటలు వేడిగా ఉంటుంది. కేవలం రూ. 150 ఖర్చుతో తయారు చేశారు.

కోణమాపినితో ఆకర్షింపజేస్తున్న రాణి, అవినయలు

గణితం అనగానే చాలామంది విద్యార్థులు భయపడుతారు. కాని లోకేశ్వరం మండలం కన్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన రాణి, అవినయలు తయారు చేసిన జామితీయ కోణమాపినిని చూస్తే గణితం ఇంత తేలికనా అనిపించకమానదు. గణితంలోని వృత్తం, త్రిభుజం, చతుర్భుజం ఇలా ఏ కోణాన్నైనా ఈ జామితీయ కోణమాపిని సూత్రంతో సులభంగా నిరూపించే వీలుంటుందంటున్నారు. ఉపాధ్యాయుడు శేఖర్ సూచనలతో తయారు చేసిన ఈ అంశాన్ని జిల్లా స్థాయి విజ్ఞానమేళలో ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికై అక్కడా రాణించారు.



విజ్ఞానమేళలో ఉపాధ్యాయులు శేఖర్, నవీన్‌లతో విద్యార్థులు రాణి, అవినయలు

గణితంలో ప్రతిభ చాటిన 'సంతోష్'



లోకేశ్వరం మండలంలోని మన్మద్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివే సంతోష్ గణితంలో జిల్లా స్థాయిలో తన సత్తాచాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. సంతోష్ ఆసక్తిని గమనించిన గణిత ఉపాధ్యాయుడు నర్సయ్య ప్రత్యేక శ్రద్ధతో అన్ని విషయాలను అర్థమయ్యేలా బోధించాడు. ఇటీవల జిల్లాలోని గణిత ఉపాధ్యాయులునిర్వహించిన జిల్లా స్థాయిపోటీల్లో పథమ స్థానంలో నిలిచిన సంతోష్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. జిల్లా ఫోరం రూ. 1200 నగదు, ప్రశంసాపత్రంతో సత్కరించింది.

తెలుగులో గొంతెత్తిన 'ఫయీమున్నీసా'

మన ఇళ్లలో ఇప్పటికీ కొంతమంది పిల్లలు ఆంగ్ల విద్యనభ్యసిస్తూ తెలుగులో సరిగా మాట్లడలేకపోతుంటారు. అలాంటిది మాతృభాష కాకపోయినా తెలుగుపై ఉన్న మమకారాన్ని ఏనాడూ చంపుకోలేదు గడ్‌చాంద ఉన్నత పాఠశాలకు చెందిన ఫయీమున్నీసా. ఆమెకు తెలుగుపై ఉన్న పట్టుదలను గమనించిన తెలుగు పండితుడు గంగారాం అనర్గళంగా ప్రసంగించడాన్ని చక్కగా నేర్పించాడు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా జిల్లా స్థాయిలో 'తెలుగు భాష నాడు- నేడు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో జిల్లా స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది.



ఫయీమున్నీసాను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

చీకటికి వెలుగయ్యారు.. అంధత్వాన్ని అధిగమించారు..!

- ఒకరికొకరు అండగా.. కుటుంబానికి చేదోడుగా
- స్ఫూర్తిదాయకం.. అంధ సోదరుల ఆత్మవిశ్వాసం



చాయ్ తయారుచేస్తున్న ఫహీం

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే

ఆ అన్నదమ్ములను చూసి చీకటే చిన్నబోయింది. వారి కంటిపాప నుంచి దూరమైన వెలుగు వారిలోని ఆత్మవిశ్వాసంతో సొబగులద్దుకుంది. కళ్లులేవనే చింతను వీడి ఒకరికొకరు అండగా నిలిచారు. కుటుంబానికి కంటిపాపయ్యారు. అందరూ కలిసి తమ తండ్రికి చేదోడుగా ఉంటూ హోటల్ నిర్వహణలో పాలుపంచుకుంటున్నారు. చిన్నచిన్న కారణాలను సాకుగా చూపి జీవితాలను నిర్లక్ష్యం చేస్తూ, కాలం వృథా చేస్తున్నవారికి తమ పనితీరుతో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వైకల్యాన్ని అధిగమిస్తూ ముందుకు సాగుతున్న అంధ సోదరులపై 'ఈనాడు- ఈటీవీ' కథనం.

ముగ్గురూ అంధులే..

పట్టణంలోని సోఫినగర్‌కు చెందిన అబ్దుల్ రషీద్, అబిదాబేగం దంపతులకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. కుమారుల్లో రెండోవాడైన సలీం మినహా మిగితా ముగ్గురు అబ్దుల్ ఫహీం, రహీం, నయీంలు అంధులే. చూపు సరిగా లేదు. తల్లి సైతం దివ్యాంగురాలే. నడవలేదు. నిలబడలేదు. స్థానికంగా నిర్వహిస్తున్న చిన్న హోటలే కుటుంబమంతటికీ జీవనాధారం. పైగా ఉండే నివాసమూ అద్దె ఇల్లే. తండ్రి హోటల్‌లో చాయ్, టిఫిన్లు తయారుచేసి విక్రయిస్తుంటారు. అయితే వైకల్యం ఉందన్న కారణంగా ఇంట్లోనే ఉంటే కుటుంబపోషణ మరింత భారమవుతుందని భావించిన ఆ సోదరులు తాము సైతం తండ్రికి చేదోడుగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ముగ్గురూ కలిసి ఒకరికి ఒకరు అండగా హోటల్‌లో దాదాపు అన్ని పనులు చేస్తున్నారు.

అన్ని పనులూ వేసేస్తారు

సోఫినగర్‌లో 44వ జాతీయరహదారిని ఆనుకొని ఉన్న చిన్న హోటల్ అది. వెళ్లగానే అక్కడ ఓ యువకుడు చాయ్ చేస్తుంటారు. పక్కనే మరో యువకుడు చాయ్ గ్లాసులు శుభ్రం చేస్తుంటారు. ఎవరైనా అక్కడకు వెళ్లి టీ కావాలని అడగ్గానే ఆ యువకులు ఠకీమని స్పందించి మనదగ్గరకు టీ గ్లాసులు తీసుకొస్తారు. మనం టీ తాగి, బాగుందని డబ్బులు ఇచ్చేసి వచ్చేస్తాం. అయితే, అక్కడ టీ చేసింది, తీసుకొచ్చి ఇచ్చింది అంధులైన యువకులేనని పక్కనున్నవారు చెబితేగాని మనం నమ్మలేం. అంతలా నైపుణ్యంగా పనిచేసుకుంటూ కుటుంబానికి చేదోడుగా ఉంటున్నారు. ఇంటినుంచి కొద్దిదూరంలో ఉన్న హోటల్ వరకు ఎవరి సాయం లేకుండానే ఈ అన్నదమ్ములు వెళ్లిరాగల్గుతారు. హోటల్‌లో పొయ్యి ఎక్కడుంది, చాయ్ చేయడానికి అవసరమైన టీ పొడి, చక్కెర, పాలు, ఇతర సామగ్రి ఎక్కడున్నాయో వీరు గుర్తించగల్గుతారు. చేతితో తడుముతూ మనసులోనే లెక్కలు వేసుకుంటూ వారు తేనీరును చాలా రుచికరంగా తయారుచేసేస్తారు. అందుకే కొంతమంది క్రమం తప్పకుండా చాయ్ తాగడానికి ఇక్కడికే వస్తుంటారు. వారిచ్చిన నోట్లను పరిశీలించి అది ఎంత నోటో తెలుసుకోగల్గుతారు. దాని కనుగుణంగా చిల్లరను సైతం అందజేస్తారు. ప్రతి రోజూ వచ్చే నీటిట్యాంకర్ నుంచి నీటిని తీసుకొస్తారు.



అంధులైన అన్నదమ్ములు వీరే...



అంధులు నిర్వహిస్తున్న హోటల్



గ్లాసులు శుభ్రం చేస్తూ..

ప్రభుత్వం ఆదుకోవాలి: ఫహీం

ఇంట్లో ముగ్గరం అంధులమే. వచ్చే పింఛన్ ఇంటి అద్దెకు సరిపోతోంది. ఇతర ఖర్చులకు ఇబ్బందులు తప్పటం లేదు. అమ్మ దివ్యాంగురాలే అయినా ధ్రువపత్రం లేకపోవడంతో పింఛన్ రావటం లేదు. మా తమ్ముడు సలీంకు చూపు బాగుంది. అతను వేరేచోట పనిచేస్తున్నాడు. తండ్రి నడుపుతున్న హోటల్‌లో మేం ముగ్గరం పనిచేస్తున్నాం. ప్రభుత్వం మా పరిస్థితిని గమనించి ఆదుకోవాలి.

చాలా ఏళ్లుగా పనిచేస్తున్నారు

విజయ్‌దర్శన్, స్థానికుడు



రషీద్ నిర్వహించే హోటల్ పక్కనే మేం నివాసముంటున్నాం. చాలా సంవత్సరాలుగా ఈ ముగ్గురు అన్నదమ్ములూ హోటల్‌లో పనిచేస్తున్నారు. అంధులైనప్పటికీ చక్కగా, తమకున్న జ్ఞానంతో పనులు చక్కగా చేస్తుంటారు. పట్టణ శివారులోని హోటల్ కావటంతో గిరాకీలు పెద్దగా ఉండవు. ప్రభుత్వం స్పందించి రెండుపడక గదుల ఇల్లు కేటాయించాలి.



- చూపులేకపోయినా.. పనులు చక్కబెడ్తున్నారు
- ఉద్యోగాల్లో రాణిస్తున్నారు

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే

మనం రోజూ నివసించే ఇంట్లోనే ఒక నిమిషం పాటు కళ్లుమూసుకొని నడవమంటే తత్తరపడతాం. ఏది ఎక్కడుందో గుర్తించలేక డీలాపడతాం. బాబోయ్.. చూపు లేకపోతే ఎలా పనిచేస్తామని ఆవేదన చెందుతాం. కాని వారు అంధత్వాన్ని చూసి బెంబేలెత్తిపోలేదు. ధైర్యంగా దాన్ని అధిగమించారు. ఉన్నత చదువులు అభ్యసించారు. ఉద్యోగాలను సాధించి తమ విధులను చక్కబెడ్తున్నారు. అంధత్వ పితామహుడు లూయీ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్న అంధ ఉద్యోగులపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న కథనం.



వింటూ.. చేసేస్తారు



పెంబి మండలకేంద్రానికి చెందిన నర్సయ్య, సవిత దంపతుల కుమారుడు పుప్పాల శేఖర్. వీరిది వ్యవసాయకుటుంబం. మిగిలిన ఇద్దరు సంతానం బాగానే ఉన్నా శేఖర్ మాత్రం పుట్టుకతోనే చూపును కోల్పోయారు. చదువుకునే సమయంలో అంధ ఉపాధ్యాయుడైన రవీందర్ ఇచ్చిన ప్రోత్సాహంతో తానూ ఏదైనా సాధించాలని నిర్ణయించుకున్నారు. పట్టుదలతో డిగ్రీ, డీఎడ్ కోర్సులు పూర్తిచేశారు. ఆ తర్వాత బ్యాంకు పరీక్షలు రాసి తొలి ప్రయత్నంలోనే సింగిల్ విండో ఆపరేటర్ (క్లర్క్) ఉద్యోగానికి ఎంపికయ్యారు. ప్రస్తుతం జిల్లాకేంద్రంలోని ఎస్‌బీఐ (పాత ఎస్‌బీహెచ్ ప్రధాన శాఖ)లో విధులు నిర్వహిస్తున్నారు. బ్యాంకులో పనిచేసే సమయంలో ఎవరైనా ఈయనను చూస్తే అంధుడు కారేమోనని అనుమానించకమానరు. కంప్యూటర్ మానిటర్ వైపు చూస్తూ కీబోర్డుపై వేళ్లను చకచకా ఆడిస్తుంటారు. అయితే మానిటర్‌పై వస్తున్నదేదీ ఆయనకు కనిపించదు. కాకపోతే, అతను కీబోర్డుపై టైప్‌చేసే ప్రతీది అతనికి వినిపిస్తుంటుంది. తన వేలిముద్రల ఆధారంగానే పనులు చక్కబెడ్తున్నారు. విత్‌డ్రాయల్, అకౌంట్ పే, డీడీ తదితర రసీదులను ఖాతాదారులకు అందిస్తుంటారు. మనలోని లోపాన్ని చూసి బాధపడకుండా, ఇతరులపై ఆధారపడకుండా జీవించేస్థాయికి ఎదగాలని, నచ్చిన రంగంలో ఏదో ఒక ఉపాధిని కల్పించుకుంటే మనపై మనకు నమ్మకం ఏర్పడి జీవితంలో ముందుకు వెళ్లగల్గుతామని సందేశాన్నిస్తున్నారు.

చెబుతూ పనిచేయిస్తారు

కరీంనగర్ జిల్లాకేంద్రానికి చెందిన హన్మంతు, సరోజన దంపతులకు నలుగురు సంతానం. మిగిలిన సంతానం ఆరోగ్యపరంగా బాగానే ఉన్నా రెండో సంతానమైన ఇ.ప్రభాకర్ పుట్టుకతోనే అంధుడు. అలాగని ఆయన తన వైకల్యాన్ని నిందిస్తూ కూర్చోలేదు. తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహం, జీవితంలో ఏదైనా సాధించాలన్న తపనతో కష్టపడ్డారు. హైదరాబాదులోనే డిగ్రీ వరకు విద్యాభ్యాసం పూర్తిచేశారు. అనంతరం 2002లో కరీంనగర్‌లోని ప్రజారోగ్యశాఖలో దిగువ సహాయకునిగా ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం నిర్మల్ జిల్లాకేంద్రంలోని ప్రజారోగ్యశాఖలో ఎగువ సహాయకునిగా పనిచేస్తున్నారు. ఇతనికి భార్య, కుమారుడున్నారు. చూపు లేకపోవడంతో తనవద్దకు వచ్చిన శాఖాపరమైన దస్త్రాలను దిగువ సహాయకులు చదివి వినిపించడం, వాటికనుగుణంగా ఏం చేయాలనేది ఈయన చెప్పి పనులను పూర్తి చేయిస్తుంటారు. ఎక్కడైనా సంతకం చేయాల్సిన సందర్భంలో అక్కడున్న కార్యాలయ సిబ్బంది సహకారంతో, ప్రత్యేకంగా ఉన్న పరికరాన్ని ఉపయోగించి చకచకా సంతకం చేసేస్తారు. చదువుకునే వయస్సులో బ్రెయిలీ లిపి అందుబాటులో ఉండటంతోనే ఈ స్థాయికి ఎదగగలిగామని చెబుతుంటారు. వైకల్యం చూసి కుంగిపోకుండా మానసికస్థైర్యంతో కృషిచేస్తే ఎవరైనా రాణించవచ్చని సందేశమిస్తున్నారు.

అవగాహన పెంచుకొని..



నర్సాపూర్ (జి) మండలకేంద్రానికి చెందిన గంగారాం, శోభ దంపతుల కుమారుడు సుకుమార్. కుటుంబంలోని ముగ్గురు సంతానంలో ఇతను చిన్నవాడు. చిన్నప్పటి నుంచి అంధుడైనా చదువుపై ఉన్న ఆసక్తితో బీఏ, బీఎడ్ కోర్సులు పూర్తిచేశారు. చదువులో సాధించిన ప్రగతి ఆధారంగా 2011 సంవత్సరంలో పశుసంవర్ధకశాఖలో నాలుగో తరగతి ఉద్యోగానికి ఎంపికయ్యారు. ప్రస్తుతం జిల్లాకేంద్రంలోని కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్నారు. కార్యాలయం పరిధిలో దస్త్రాలను ఉన్నతాధికారులకు, సిబ్బందికి అందజేయడం, నీళ్లివ్వడం లాంటి పనులు సునాయాసంగా చేసేస్తుంటారు. కార్యాలయం, పరిసరాలపై తొలుత పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని ఆ తర్వాత ఎలాంటి బెరుకు, ఇబ్బంది లేకుండా పనులు చేసేస్తుంటారు. చేతికర్ర సాయం కూడా లేకుండానే ఈయన తన కార్యాలయంలో మెట్లను ఎక్కడం, దిగడం చేయగల్గుతారు. సిబ్బంది అందరి దగ్గరకు వెళ్తుంటారు. ఫోన్‌లను సైతం సులభంగా వినియోగించగల్గుతున్నారు. ఆధునిక ఫోన్లు కావటంతో ప్రతీది చదివి వినిపించే ఫీచర్ అందుబాటులోకి వచ్చి వీరి పని మరింత సులభమవుతోంది. అంధులను చిన్నచూపు చూడకుండా వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే రాణించగల్గుతారని, దివ్యాంగులు సైతం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని చెప్తున్నారు.

వ్యవసాయం ఆయనకో పండగ!

- 'పాలీహౌస్' పద్ధతుల్లో పంటల సాగు
- బిందు సేద్యం, సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు

దిలావర్‌పూర్, న్యూస్‌టుడే

సాగు నష్టాలను మిగిలుస్తూ ఎంతో మంది రైతుల ఉసురు తీస్తున్న తరుణమిది. వ్యవసాయం దండగా అంటూ నిట్టూరుస్తున్న పరిస్థితుల్లో కాలంతో పాటు మనం మారి ఆధునిక పద్ధతులను అవలంబిస్తే వ్యవసాయం ఓ పండగ అంటూ నిరూపించారు మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన రైతు కొమ్ముల బుచ్చారెడ్డి. ఆ రైతు విజయంపై 'న్యూస్‌టుడే' కథనం.

ఒకే చోట ఉన్న తన పదిహేను ఎకరాల వ్యవసాయ భూమిలో అన్ని రకాల పంటలను సాగు చేస్తూ ఉద్యానవన క్షేత్రంగా మార్చాడు. రసాయన ఎరువుల వాడకం వల్ల భూమిలో భూసారం తగ్గిపోతోందని గ్రహించి సేంద్రీయ ఎరువుల వినియోగంపై దృష్టి సారించి సత్ఫలితాలు పొందుతున్నారు. వర్మీ కంపోస్టు ఎరువులను పంట చేలల్లోనే తయారు చేస్తూ పసుపు, పత్తి, వరి, సజ్జ, మిర్చి, కూరగాయల సాగుతో పాటు తీగజాతి వంగడాలను పండిస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వం రాయితీపై అందించిన పాలీ హౌస్ విధానంలో మంచి దిగుబడులు సాధిస్తున్నారు. అర ఎకరంలో రెండు పాలీ హౌస్ షెడ్లను ఏర్పాటు చేసి పంటలు సాగు చేస్తున్నారు. ఈ విధానంలో చుట్టూ తెల్లని తెరలు ఏర్పాటు చేసి అందులో బెడ్‌లుగా మార్చుకుని తగిన ఉష్ణోగ్రతలతో అధిక దిగుబడులు పొందుతున్నారు. ఇక రాయితీపై అందిస్తున్న బిందు సేద్యం, తుంపర్ల సేద్యం పరికరాలను ఈ విధానానికి మరింత ఉపయుక్తంగా మారుతాయి. దీంతో పాటే షెడ్డుపై భాగంలోంచి పొగమంచు మాదిరిగా తేమను అందించే ఫాగర్స్ సూక్ష్మ బిందు పరికరాలు అమర్చి ఉండటం చేత పంటలకు కావాల్సిన రీతిలో తేమ శాతాన్ని ఎప్పటికప్పుడు అందించే వీలుంది. ఈ పద్ధతుల్లో గత మూడు నెలలుగా టమాట, పాలకూర, మెంతి, కొత్తిమీర, మిర్చి,



పాలీహౌస్‌లో ఆకు కూరలు, టమాట పంటలు



పాలీహౌస్ వద్ద రైతు బుచ్చారెడ్డి

ఇతర ఆకు కూరాలను సాగు చేస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు. సాధారణంగా సాగు చేస్తే ఆకుకూరల పంటలపై అధిక ఉష్ణోగ్రత, అధిక తేమ శాతం వల్ల ఒక నెల వరకు మాత్రమే దిగుబడినిస్తాయి. అయితే ఈ విధానంలో మాత్రం మూడు నెలల పాటు దిగుబడులు పొందవచ్చు. మూడు నెలలో లక్షన్నర వరకు లాభాలు ఆర్జించినట్లు రైతు చెబుతున్నారు.

మంచి దిగుబడులు..

- కొమ్ముల బుచ్చారెడ్డి, రైతు గుండంపల్లి

ఈ విధానంపై మహారాష్ట్రలోని పూనేలో వారం రోజులు పాటు శిక్షణ పొందాను. ఉష్ణోగ్రత, తేమ శాతాన్ని సమతుల్యం చేసేందుకు ప్రకృతిపై పట్టు సాధిస్తూ పంటలకు కావాల్సిన మోతాదులో సస్యరక్షణ చర్యలను అందించాలి. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. ఆసక్తి, అనుభవం పెరిగే కొద్ది మరింత మంచి దిగుబడులు సాధించవచ్చు. ఈ షెడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం 75 శాతానికి రాయితీ ఇస్తుంది.

సుమను గమనించారా...?



లక్ష మంది హాజరైన కార్యక్రమంలోనైనా వ్యాఖ్యాతగా రాణించడంలో 'సుమ' ముందువరసలో ఉంటుంది. కార్యక్రమం ఎంత పెద్దదైనా.. చిన్న పిల్లలదైనా సందర్భానుసారంగా తడబాటనేది లేకుండా గళగళా మాట్లాడేస్తుంది. ఆమె ఒక ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారంటే కేవలం ప్రసంగంలో.. వ్యాఖ్యానంలో ఆమెకున్న ప్రతిభనే అని చెప్పొచ్చు. బాగా మాట్లాడగలిగితే బాగా పేరు తెచ్చుకోవచ్చు అనేందుకు సుమను ఉదాహరణగా చేప్పుకోవచ్చు.

సృష్టి చక్కగా వ్యాఖ్యానం చేస్తుంది..



కుంటాల ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదవుతున్న లింబా(కె) గ్రామానికి చెందిన సృష్టి చక్కగా వ్యాఖ్యానిస్తుంది. పాఠశాలలో జరిగే పలు కార్యక్రమాల్లో ఆమె మైకు పట్టుకొని తడబాటు లేకుండా మాట్లాడుతుంది. అందరూ అమ్మో మేమా అని భయపడ్డా ఆమె మాత్రం సార్ నేను మాట్లాడుతానంటూ ఉత్సాహంగా ముందుకొచ్చి వేదికెక్కుతుంది. ఆరో తరగతి నుంచే వేదికలపై మాట్లాడటం అలవాటు చేసుకోవడంతో ఆమె ఇప్పుడు అనర్గళంగా మాట్లాడుతూ పాఠశాలలో అందరిలో ప్రత్యేకంగా నిలుస్తోంది.

భయం వీడితే.. వేదిక మనదే..!

- అలవాటు చేసుకుంటే తడబాటు ఉండదు
- విద్యార్థి దశ నుంచే మొదలైతే 'మాట్లాడటం' సులువే



మామడ, న్యూస్‌టుడే

కొందరు చక్కగా పుస్తకాలు రాస్తారు. పెద్ద గ్రంథాలు రచిస్తారు. తెలియని విషయమంటూ ఉండదు. అందరిలో చక్కగా కలిసి పోతారు. అలాంటి వారిలోనూ కొంతమందికి వేదికపై ప్రసంగించమంటే చెమటలు పట్టేస్తాయి. రాజకీయాల్లో ఉన్న వారికి ఈ పరిస్థితి ఉంటే మహాకష్టం. యువతకైతే అదో పెద్ద నీరసమైన అంశం. ఈ వేదిక భయం(స్టేజ్ ఫియర్) పోవాలంటే కష్టమేం కాదు. మాట్లాడితే అనుకూల అంశాలు..మాట్లాడేందుకు భయపెట్టే ప్రతికూల అంశాలను దూరమయ్యేందుకు అనుభవజ్ఞుల అభిప్రాయాలతో 'న్యూస్‌టుడే' కథనం..

విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలి..

నిర్మల్‌కు చెందిన మడిపల్లి దక్షిణామూర్తి రాష్ట్రంలోనే ప్రముఖ వ్యాఖ్యాతల్లో ఒకరు. ఇటీవల తెలుగు మహాసభల్లో ఈయనే ప్రధాన వ్యాఖ్యాత. పలువురు రాష్ట్రపతులు, ప్రధాన మంత్రులు పాల్గొన్న అనేక కార్యక్రమాల్లో వ్యాఖ్యానం చేశారు. అమరావతిలో బౌద్ధ గురువు దలైలామా పాల్గొన్న మొదటి కాల చక్ర సభలో తెలుగు అనువాదకునిగా గళం వినిపించారు.



దక్షిణామూర్తిని సన్మానిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

వేదిక మీద భయం లేకుండా మాట్లాడాలంటే విద్యార్థి దశ నుంచే మాట్లాడటం అలవాటు చేసుకోవాలి. ఇవాళ నేను పెద్ద కార్యక్రమాల్లో వ్యాఖాత్యగా వ్యవహరిస్తున్నానంటే మూడో తరగతిలో జన్నారం మండలం చింతగూడెంలో మా తెలుగు ఉపాధ్యాయుడు కేపీ శర్మ నన్ను ప్రోత్సహించారు. విద్యార్థి దశనుంచే పిల్లల్ని మాట్లాడించేందుకు చిన్నచిన్న కార్యక్రమాలు నిర్వహిస్తే క్రమంగా వారు మంచి వక్తలుగా మారుతారు.

దక్షిణామూర్తి, -ఆలిండియా రేడియో సీనియర్ వ్యాఖ్యాత

సాధన చేస్తే అందరికీ సాధ్యమే..



-మురళీధర్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు

ప్రస్తుతం చక్కగా మాట్లాడుతూ అందరి మన్ననలు అందుకునే వ్యాఖ్యాతలంతా ఆరంభంలో మైకు పట్టుకున్నప్పుడు చేతులు వణికిన వారే ఉంటారు. బాగా మాట్లాడటం అనేది పుట్టుకతో వచ్చే ప్రతిభేం కాదు. సాధన చేస్తే అందరికీ సాధ్యమే. సాధారణంగా మాట్లాడే ప్రతి ఒక్కరూ వేదికనెక్కి ప్రసంగిచొచ్చు. మంచి వక్తగా మారాలంటే ముందుగా ఏం మాట్లాడాలోనన్న విషయం తెలిసుండాలి. ఎలా మాట్లాడాలోనన్న పద్ధతి తెలియాలి. ఇతరులు బతిమాలితే బలవంతంగా వేదికనెక్కడం కాకుండా తమకు తాముగా వెళ్లాలన్న తపన ఉండాలి.

యువతకు కలిసొచ్చే అంశం...



బాగా మాట్లాడటం అలవాటు చేసుకుంటే వేదిక భయం అనేది లేకుంటే చాలా విషయాల్లో అనుకూలంగా ఉంటుంది. ఉదాహరణకు ఏదైనా ఉద్యోగానికి సంబంధించి ముఖాముఖికి వెళ్లినప్పుడు ముఖంలో భయం కనిపించకుంటే.. అడిగిన ప్రశ్నలకు చక్కగా సమాధానాలు చెప్పగలిగితే అధికారులను ఆకట్టుకోగల్గుతారు. ముందునుంచే వేదిక మీద వ్యాఖ్యాతగా రాణించేందుకు చేసే ప్రయత్నాలు అక్కడ ఎంతో ఉపయోగపడుతాయి.



మామడ ప్రభుత్వ మాధ్యమిక కళాశాలలో వంద మంది విద్యార్థుల్లో మాట్లాడుతామని నిర్భయంగా ముందుకొచ్చిన వారు ఈ ఏడుగురే..

చూడండి ఎంత మందికి భయమో...

అవకాశం వస్తే వేదిక మీద మాట్లాడుతారా అని విద్యార్థులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు కొందరిని ప్రశ్నిస్తే అబ్బో మావల్ల కాదన్న వారే 90 శాతానికి పైగా ఉన్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.


వంద మంది విద్యార్థులను అడిగితే..

- మా వల్ల కాదు..90
- మాట్లాడుతాం..07
- ప్రయత్నిస్తాం..03




50 మంది ఉద్యోగులను అడిగితే..

- భయంగానే ఉంటుంది..35
- మాట్లాడుతాం..10
- మాట్లాడేందుకు వెళ్లినా కాస్త తడబడుతాం..05



30 మంది రాజకీయ నాయకులను అడిగితే..

- బాగా మాట్లాడుతాం..15
- అసలే మాట్లాడలేం..12
- మామూలుగా మాట్లాడగలం..03





కార్మికుల సంక్షేమానికి కృషి

టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఓసీపీలో మట్టి వెలికితీత పనులు చేపట్టిన డాట్ కంపెనీలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కంపెనీ యాజమాన్యం చొరవచూపిందని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం కార్మికుల సమస్యలను ఆయన కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకవెళ్లగా స్పందించి పరిష్కారానికి చొరవచూపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు వెల్లడించారు. 12 గంటల పనిదినాలను 8 గంటలకు కుదించడం జరిగిందన్నారు. ప్రమాదం జరిగి గాయపడితే సదరు కార్మికుడికి సింగరేణి ఆసుపత్రిలో వైద్యం అందించడం జరుగుతుంది. కార్యక్రమంలో నాయకులు టి.వెంకటేశ్, శ్రీకాంత్, కార్మికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సంజయ్‌కుమార్

కార్మికవాడల తాగునీటి సరఫరాలో అంతరాయం

రెండు రోజులకు ఒకసారి ఇస్తున్న సింగరేణి యాజమాన్యం

రామకృష్ణాపూర్: రామకృష్ణాపూర్‌లోని కార్మికవాడలకు సరఫరా చేస్తున్న గోదావరి తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని సింగరేణి యాజమాన్యం గురువారం పేర్కొంది. గోదావరినది సమీపంలోని సీతారాంపల్లి ఇన్‌టెక్‌వెల్‌లో పంపుల మరమ్మతుల కారణంగా నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. రెండు రోజులకు ఒకసారి మాత్రమే నీటిని సరఫరా చేయనున్నామన్నారు. ఇందుకు కార్మికకుటుంబాలు సహకరించాలని కోరింది.

శ్రమకు ఫలితం పడిగాపులేనా!

ఆర్థిక బకాయిల కోసం మాజీ కార్మికుల ఆవేదన

న్యూస్‌టుడే, యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి సంస్థ అభివృద్ధిలో అత్యంత కీలకపాత్ర పోషించిన గని కార్మికులు ఉద్యోగ విరమణ తర్వాత సంస్థ నుంచి రావాల్సిన ఆర్థిక బకాయిల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. ఉద్యోగ విరమణ పొందిన రోజే కార్మికులకు గ్రాట్యూటీ మినహా ఇతర ఆర్థిక బకాయిలకు చెందిన చెక్కులను అందించే విధానాన్ని యాజమాన్యం గతంలోనే ఆరంభించింది. కాగా ఈ పద్ధతి అమలుకు నోచుకోకుండా పోతోందని విశ్రాంత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఉద్యోగ విరమణ పొందిన కార్మికునికి వచ్చే నెలవారీ సీఎంపీఎఫ్, పెన్షన్(భృతి) సకాలంలో అందక సీఎంపీఎఫ్ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోతున్నారు.


గనిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు

రావాల్సిన బకాయిలు ఇవీ..

సింగరేణిలో ఉద్యోగ విరమణ చేసే కార్మికుడికి సీఎంపీఎఫ్, పెన్షన్, ఎఫ్‌బీఐఎస్, గ్రాట్యూటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, దూరప్రాంతం అయితే రవాణా భత్యం అందుతాయి.

మెడికల్ బోర్డు ద్వారా ఉద్యోగ విరమణ పొందితే..

సీఎంపీఎఫ్, పెన్షన్, ఎఫ్‌బీఐఎస్, గ్రాట్యూటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌తో పాటు వారసత్వ ఉద్యోగం లేదా మంత్లీ మానిటరింగ్ పథకం, లేదా లమ్‌సమ్ సొమ్ము రావాల్సి ఉంటుంది.

కార్మికుడి మృతి చెందితే కుటుంబానికి..

సీఎంపీఎఫ్, పెన్షన్, గ్రాట్యూటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌తో పాటు వారసత్వ ఉద్యోగం లేదా మంత్లీ మానిటరింగ్ పథకం, లేదా లమ్‌సమ్ సొమ్ముతో పాటు జీఐఎస్(గ్రూప్ ఇన్సూరెన్సు పథకం) కింద రూ.1,12,800, అలాగే ఎఫ్‌బీఐఎస్ కింద తక్షణం రూ.10 వేలు రావాల్సి ఉంటుంది. ఒకవేళ గనిలో కాకుండా బయట ప్రమాదం జరిగి కార్మికుడు చనిపోతే జనతా పర్సనల్ యాక్సిడెంట్ బెనిఫిట్ కింద రూ.లక్ష రావాల్సి ఉంటుంది.

3 వేల మందికి ఇబ్బందులు

ఈ బకాయిల విషయంలో దాదాపు సింగరేణి వ్యాప్తంగా జాప్యం జరగడంతో దాదాపు 3 వేల పైచిలుకు కార్మికులు మనోవేదనకు గురవుతున్నారు. దీనికితోడు సకల జనుల సమ్మె వేతన బకాయిలు, అలాగే పెన్షన్‌లో ఇంక్రిమెంట్లను కలపకపోవడం వల్ల తక్కువ పెన్షన్ రావడం వంటి సమస్యలతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంలో సింగరేణి అధికారులు అలాగే సీఎంపీఎఫ్ అధికారులు సమీక్ష నిర్వహించి సమస్యను సత్వరమే పరిష్కరించాలని విశ్రాంత కార్మికులు కోరుతున్నారు.

12, 13 తేదీల్లో కాలనీలో ముగ్గుల పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 12, 13 తేదీల్లో కాలనీలో రెడ్డి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు పి.రాంరెడ్డి, ముద్దసాని సంధ్యారాణి అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 12 ఉదయం మహిళలకు విద్యార్థినులకు వ్యాపార సముదాయం ఆవరణలో ముగ్గుల పోటీలు, 13న సీఈఆర్ క్లబ్ ఆవరణలో మహిళలకు, చిన్నారులకు పలు రకాల క్రీడాపోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల రెడ్డి కుల బాంధవులు, మహిళలు 99595 55976 నెంబరులో, పురుషులు 98499 89465 నెంబరులో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. బెల్లంకొండ విజేందర్‌రెడ్డి, సీహెచ్ ప్రభాకర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, చిట్టెటి రాజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సునిల్‌రెడ్డి, కాల్వలక్ష్మి, మారెల్లి స్వరూప, మందమంజూల తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత అభ్యర్థులకు పరీక్షలు

సెంటినరీకాలనీ: సింగరేణి ఆర్జీ-3 సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న చైన్‌మెన్, అసిస్టెంట్ చైన్‌మెన్ ఉద్యోగాల్లో భర్తీ కోసం అంతర్గత అభ్యర్థులకు గురువారం జీఎం కార్యాలయం ప్రాంగణంలో రాత, ప్రయోగ పరీక్షను నిర్వహించారు. ఆర్జీ-3లో చైన్‌మెన్ 2, అసిస్టెంట్ చైన్‌మెన్ పోస్టులు 10 ఉండగా వీటి నియామకం కోసం అంతర్గత కార్మికులకు అవకాశాన్ని కల్పించింది. చైన్‌మెన్, అసిస్టెంట్ చైన్‌మెన్ పోస్టులకు నలుగురు కార్మికులు దరఖాస్తు చేసుకోగా అర్హత పరీక్షకు ముగ్గురు హాజరయ్యారు. పరీక్షలను ప్రాంతీయ సర్వే అధికారి రవీందర్, పర్సనల్ మేనేజర్ దన్‌పాల్ శ్రీనివాస్, సీనియర్ పీవో మారుతి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి పదోన్నతులను కల్పించనున్నట్లు పరీక్షల నిర్వహణ అధికారులు తెలిపారు.


అభ్యర్థులకు ప్రయోగ పరీక్షను నిర్వహిస్తున్న అధికారులు

బాధిత కుటుంబానికి మ్యాచింగ్ గ్రాంటు చెక్కు అందజేత

గోదావరిఖని, న్యూస్‌టుడే: అనారోగ్యంతో మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి మంజూరైన మ్యాచింగ్ గ్రాంటు చెక్కును ఆర్జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి గురువారం అందజేశారు. జీడీకే-11 గనిలో ఫిట్టర్‌గా పని చేసే వెనగంటి రామకిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు ఉద్యోగ విరాళాలతో పాటు యాజమాన్యం సమానంగా అందజేసిన రూ.15,37,000 చెక్కును మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ రామగుండం డివిజన్‌లో రూ.7.68 లక్షల మ్యాచింగ్ గ్రాంటు చెక్కులు బాధిత కుటుంబాలకు మంజురయ్యాయన్నారు. విధులు నిర్వర్తిస్తూ ఆకాల మరణం పొందిన ఉద్యోగ కుటుంబాల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన మ్యాచింగ్ గ్రాంటు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏజెంట్ మనోహర్, మేనేజర్ రవీందర్, సీనియర్ పీవో గంగాధర్, సంక్షేమ అధికారి సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న జీఎం విజయపాల్‌రెడ్డి, ఇతర అధికారులు

నేడు రాజాపూర్‌లో టైలరింగ్‌లో శిక్షణ ప్రారంభం

సెంటినరీకాలనీ, న్యూస్‌టుడే: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాజాపూర్‌లోని మహిళలకు టైలరింగ్‌లో శిక్షణను ప్రారంభించనున్నట్లు ఆర్జీ-3 అధికార ప్రతినిధి దన్‌పాల్ శ్రీనివాస్ తెలిపారు. శిక్షణను ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు వసుధ రాజేందర్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. టైలరింగ్‌లో శిక్షణ కోసం దరఖాస్తు చేసుకొన్న మహిళలు హాజరుకావాలని కోరారు.

డీటీపీ, మల్టీమీడియా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

గోదావరిఖని: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే కంప్యూటర్ డీటీపీ, కంప్యూటర్ మల్టీ మీడియా కోర్సుల్లో శిక్షణకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పర్సనల్ డీజీఎం బి.హన్మంతరావు కోరారు. ఈ నెల 8 లోగా ఆర్జీ-1 సింగరేణి సేవా సమితి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

మహిళలకు సావిత్రిబాయి పూలే ఆదర్శం

తాంసి: సామాజిక కార్యకర్తగా, మహిళల చదువు కోసం నిరంతరం కృషి చేసిన సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శమని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకులు సూర్యకుమార్, కిష్టన్న అన్నారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రం తాంసిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలు చదువుపై దృష్టి సారించి, జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. అనంతరం మహిళ ఉపాధ్యాయురాళ్లను శాలువా, పూలమాలతో సన్మానించారు.

సృష్టిలో అన్ని ప్రశ్నలకు జవాబు భగవద్గీత

ముగింపు సత్సంగంలో సతీష్‌బాయ్

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మురళీకృష్ణ ధ్యాన మందిరంలో సత్సంగ్ అయోజన్ సేవాసమితి ఆధ్వర్యంలో గత మూడురోజుల నుంచి జరుగుతున్న సత్సంగం గురువారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా సంత్ ఆసారాంబాపూ శిష్యుడు సతీష్‌భాయ్ భక్తులనుద్దేశించి ప్రవచించారు. ఈ సృష్టిలో అన్ని ప్రశ్నలకు భగవద్గీతలో జవాబులు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిఒక్కరు భగవద్గీత పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలన్నింటిని అధిగమించే శక్తి కేవలం ఒక్క భగవద్గీతకే ఉందన్నారు. ఈ గ్రంథాన్ని రోజూ పఠించడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చన్నారు. మనసుకు ప్రశాంతతతో పాటు సమాజంలో ఒక మంచి వ్యక్తిగా గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం గీతలోని శ్లోకాలు పఠించి దాని భావార్థాలు వివరించారు. యోగ వేదాంత సమితి అధ్యక్షుడు పోచయ్య, సభ్యులు బి.దయాకర్, సత్యం, నర్సింగ్, వై.మాధవ్‌రావు, బిపిన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.


ప్రవచిస్తున్న సంత్ ఆసారాంబాపూ శిష్యుడు సతీష్‌భాయ్, హాజరైన భక్తులు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ఆదిలాబాద్ ఎల్‌డీఎం ప్రసాద్

తలమడుగు, న్యూస్‌టుడే: ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళాలు అన్నిరంగాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆదిలాబాద్ ఎల్‌డీఎం(లీడ్‌బ్యాంకు మేనేజర్) ప్రసాద్ అన్నారు. ఉట్నూర్ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధిశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కజ్జర్లలో మహిళ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మహిళ సంఘ సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. అగర్‌బత్తి తయారీపై పది రోజులుగా శిక్షణ నిర్వహించడం అభినందనీయమన్నారు. శిక్షణతో మహిళలు ఐకేపీ ద్వారా మంజూరయ్యే స్త్రీనిధి రుణాలతో వ్యాపారం నిర్వహించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఇందులో శిక్షణ పొందిన ప్రతి మహిళకు బ్యాంకు ద్వారా రుణాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తర్వాత శిక్షణకు సంబంధించిన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి వెల్మ నారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శార్ధస్వామి, సంస్థ డైరెక్టర్ మంగీలాల్, ఆశన్న, సతీష్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.


కజ్జర్లలో మహిళలకు శిక్షణ పత్రాలను అందజేస్తున్న ఎల్‌డీఎం ప్రసాద్

వైభవంగా సువర్చలా హనుమత్ కల్యాణం

ఆదిలాబాద్ సాంస్కృతికం: మావల మండలం కైలాస్‌నగర్‌లోని భగవాన్ శ్రీసత్యసాయి మందిర్ ప్రాంగణంలో దేవతా కల్యాణ మహోత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సనాతన భాగవత భక్త సమాజం గురువారం దంపతులచే సువర్చలా హనుమత్ కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. అంతకు ముందు సీతారామ, లక్ష్మణ, అంజనేయ ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రభాతసేవ, వేదపారాయణం, తరంగములు, త్యాగరాజ కీర్తనలు, సుందరకాండ పారాయణం, మహాలింగార్చన, సూర్య నమస్కారాలు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. మహోత్సవానికి కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. శుక్రవారం పార్వతి పరమేశ్వర కల్యాణం ఉంటుందని సమితి నాయకులు పేర్కొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

'సేపక్-తక్రా' ఛాంపియన్‌షిప్ పోటీలు

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియా నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయంలో ఈ నెల 6, 7 తేదీల్లో తెలంగాణ స్థాయి 4వ అంతర్ జిల్లాల 'సేపక్-తకరా' ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సేపక్-తకరా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఆయ నిక్కడ మాట్లాడుతూ ఈ పోటీల్లో తెలంగాణ ఉమ్మడి 10 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పురుషుల, మహిళల జట్లకు ఎంపిక చేస్తారని, ఫిబ్రవరి 3 నుంచి 7వ తేది వరకు కేరళ రాష్ట్రంలోని కోచిక్కోడ్‌లో జరిగే జాతీయ స్థాయిలో పాల్గొనున్నారన్నారు. నస్పూర్ కాలనీలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభోత్సవానికి ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, ఎమ్మెల్యే దివాకర్‌రావు, మాజీ ఎంపీ, సేపక్-తకరా అధ్యక్షుడు రాథోడ్ రమేష్, శ్రీరాంపూర్ జీఎం సుభాని, తెబొగకాసం అధ్యక్షుడు బి.వెంకట్రావు తదితరులు హాజరువుతున్నట్లు ఆయన తెలిపారు. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. సింగరేణి యాజమాన్యం సహకారంతో నిర్వహిస్తున్న పోటీలను జిల్లాలోని క్రీడాకారులు, క్రీడాభిమానులు, సింగరేణి ప్రాంతాల ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




10కిలోమీటర్ల పరుగులో పోటీ పడుతున్న క్రీడాకారులు


క్రీడాకారుల విజయోత్సాహం...


ప్రతిజ్ఞ చేస్తున్న క్రీడాకారులు

ఉత్సాహం నింపిన రాష్ట్రస్థాయి పోటీలు


హామర్‌త్రోలో బంగారు పతకం దక్కించుకున్న సింగరేణియుడు బాలకృష్ణ

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: రామకృష్ణాపూర్ పట్టణం లోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో ప్రారంభమైన రాష్ట్ర స్థాయి మాస్టర్ వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు ఉత్సాహం నింపాయి. వందలాది క్రీడాకారులు తమ ప్రతిభ పాఠవాలను ప్రదర్శించేందుకు పోటీపడ్డారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరుకావడంతో స్టేడియంలో సందడి వాతావరణం నెలకొంది. గురువారం పోటీలు ఉదయమే ప్రారంభమయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2001లో రాష్ట్ర స్థాయి వెటరన్ పోటీల స్టేడియంలో నిర్వహించిన చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ ఇక్కడే రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం స్థానిక క్రీడాభిమానుల్లో ఉత్సాహం నింపింది. రాష్ట్రస్థాయి 4వ వెటరన్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 400 మంది క్రీడాకారులు తరలివచ్చారు. 35ఏళ్ల వయస్సు పైబడి 95 సంవత్సరాల వయస్సువరకు మహిళ, పురుష క్రీడాకారులు స్థానికుల ప్రోత్సహం మధ్య రెట్టించిన ఉత్సాహంతో పోటీల్లో తలపడ్డారు. క్రీడాకారుల్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించిన వారు ఉన్నారు.


మార్చ్‌పాస్ట్‌లో పాల్గొన్న మంచిర్యాల జిల్లా క్రీడాకారులు

● తొలిరోజు పోటీ పడిన క్రీడాకారులు

పలువురు తమకు నచ్చిన తీరులో పరుగెత్తూ...నడుస్తూ ఆకట్టుకున్నారు. కొందరు నృత్యాలు చేస్తూ సైతం ముందుకు సాగడం కనిపించింది. సింగరేణి ప్రాంతాలకు చెందిన సింగరేణి వెటరన్ క్రీడాకారులు రాణించి పతకాలు దక్కించుకున్నారు. ప్రధానంగా హైదరాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి తదితర జిల్లాలకు చెందిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మార్చ్‌పాస్ట్‌లో పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేంత వరకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. జిల్లా మాస్టర్ వెటరన్ అథ్లెటిక్స్ సంఘం, నిర్వాహకులు, సింగరేణి వివిధ విభాగాల ఉద్యోగులు, తెరాస దాని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు సేవలు అందించారు.


నృత్యాలు చేస్తున్న మహిళ క్రీడాకారులు

ఆకట్టుకున్న క్యాంప్‌ఫైర్...

రాష్ట్రస్థాయి మాస్టర్ వెటరన్ అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా సింగరేణి ఠాగూర్ స్టేడియంలో రాత్రి పోటీలకు తరలివచ్చిన క్రీడాకారులతో పోటీల నిర్వాహకులు క్యాంప్ ఫైర్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకోవడం ఆకట్టుకుంది.


పోటీల్లో మహిళ పరుగు...


పనుల పురోగతి వివరాలను డైరెక్టర్లకు వివరిస్తున్న ఏపీఏ జీఎం వీరారెడ్డి

లాంగ్‌వాల్ ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష

సెంటినరీకాలనీ, న్యూస్‌టుడే: సింగరేణి అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో చేపడుతున్న పురోగతి పనులపై డైరెక్టర్లు భాస్కర్‌రావు, చంద్రశేఖర్ ఏఎల్‌పీ అధికారులతో సమీక్షించారు. ఏఎల్‌పీలోని ప్యానెల్-2 పైకప్పులో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా కొన్ని రోజులుగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ప్యానెల్‌లో తలెత్తిన సాంకేతిక లోపాలను సవరించటంతోపాటు పైకప్పు పటిష్టానికి ఏఎల్‌పీ అధికారులు చర్యలను చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో ఏపీఏ జీఎం వీరారెడ్డి, జెమ్‌కో అధికారులతో సమావేశమైన డైరెక్టర్లు ప్యానెల్‌లో సాంకేతిక లోపం తలెత్తటానికి గల కారణాలు, ఈ సమస్యను అధిగమించటానికి తీసుకోవల్సిన చర్యలను ఏఎల్‌పీ అధికారులకు సూచించారు. ప్యానెల్ పైకప్పు పటిష్ఠానికి తీసుకొంటున్న చర్యలను ఏపీఏ జీఎం వీరారెడ్డి డైరెక్టర్లకు వివరించారు. త్వరలోనే పనులను పూర్తిచేసి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభిస్తామని జీఎం డైరెక్టర్లకు తెలిపారు. ఈ సమావేశానికి భూగర్భ గనుల ఈఅండ్ఎం విభాగం జీఎం టీవీరావు, జెమ్‌కో డైరెక్టర్ బైసన్, జీఎం సురేష్‌కుమార్‌తోపాటు ఏఎల్‌పీ అధికారులు హాజరయ్యారు.

ప్రభుత్వాలపై ఉద్యమించాలి

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో పాలక ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని, వాటిపై ఉద్యమించాల్సిన తరుణం వచ్చిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పార్టీ జిల్లా సమితి కౌన్సిల్ కార్యవర్గ సమావేశానికి విచ్చేసిన ఆయనకు పట్టణ, మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు రామకృష్ణాపూర్‌లోని స్థానిక రాజీవ్ చౌక్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేయాలన్నారు. సింగరేణి ఎన్నికల సందర్భంగా తెరాస, తెబొగకాసం ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చి వెంటనే వారసత్వ ఉద్యోగాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఆయన ఇక్కడి చేరుకోగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కలవేన శంకర్, పట్టణ, మండల కార్యదర్శులు మిట్టపెల్లి శ్రీనివాస్, సహాకార్యదర్శులు నక్క వెంకటస్వామి, వనం సత్యనారాయణ, గంగిరెడ్డి, ఇప్పకాయల లింగయ్య, పెండ్యాల కమలమ్మ, గాజుల మణెమ్మ, రాజమణి, వార్డు సభ్యుడు తీగల రమేష్, ఏఐటీయూసీ నాయకులు కాదండి సాంబయ్య, ఆవుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


చాడ వెంకటరెడ్డికి స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

ఆర్జీ-2లో ఉత్పత్తిపై సంచాలకుల సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 డివిజన్‌ను గురువారం సంచాలకులు ఎస్.చంద్రశేఖర్(ఆపరేషన్స్), బి.భాస్కర్‌రావు(పీఅండ్) సందర్శించారు. ఉదయం జీఎం కార్యాలయానికి చేరుకున్న వారు జీఎం విజయబాబుతో డివిజన్‌లో భూగర్భ, ఉపరితల గనుల్లో ఉత్పత్తిపై సమీక్షించారు. ఓసీపీ-3లో కోట్లాది రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన యంత్రాల పనితీరుపై పీవో రమేష్‌తో మాట్లాడారు. అలాగే వకీలుపల్లెగని, జీడీకే-7ఎల్‌ఈపీ స్థితిగతులను గని మేనేజర్లతో మాట్లాడారు. 2017-18లో వార్షిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ప్రధానంగా ఓసీపీ-3 ప్రాజెక్టు విస్తరణలో కీలకమైన భూ సేకరణపై దృష్టి సారించాలన్నారు. ఆయా విభాగాల అధికారులతో శాఖల వారిగా పనితీరును సమీక్షించారు. ఎస్‌వోటూ జీఎం రవీందర్, ఐఈడీ రుషేందరుడు, చిరంజీవులు, ఏజెంట్ కరుణాకర్, సర్వే హన్మంతరావు, వకీలుపల్లె మేనేజర్ ప్రసాద్, జీడీకే-7ఎల్‌ఈపీ మేనేజర్ నర్సింహారావు, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.


ఆర్జీ-2 ముఖచిత్రం(సర్వే) పరిశీలిస్తున్న సంచాలకులు

ప్రతిభ

BANK EXAMS

REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

'yap lap map' would mean...?



Writer:
G.Shashi Kumar
Subject Expert

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.

For Bank exams Study materials, Online tests please visit...
www.eenadupratibha.net

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥
4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap
3) pap map cap 4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD
3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&
3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

(Dwaraka) https://t.me/telugudailynews

ప్రతిభ

టీఆర్‌టీ-2017

సోషల్ (చరిత్ర)

★ సిక్కు జాతి రాజ్య స్థాపకుడు?
1) రంజిత్ సింగ్ 2) అర్జున్ సింగ్
3) గోవింద్ సింగ్ 4) గురునానక్ **జవాబు: 4**

★ జహంగీర్ చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్న సిక్కు మత గురువు?
1) తేజ్‌బహదూర్ 2) అర్జున్‌సింగ్
3) గోవిందసింగ్ 4) గురు అంగద్ **జవాబు: 2**

అక్బర్ రూపొందించిన సైనిక విధానం ఏది..?



రచయిత
అమరనేని కృష్ణ
విషయ నిపుణులు

మొగలుల సామ్రాజ్యం

1. బాబర్‌కి, రాణా సంగ్రామ్‌సింగ్‌కి మధ్య జరిగిన యుద్ధం ఏది?
1) చందేరి యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) కాణ్వా యుద్ధం

2. భారతదేశంలో మొగలుల పరిపాలనా కాలాన్ని గుర్తించండి.
1) క్రీ.శ. 1526-1857 2) క్రీ.శ. 1206-1526
3) క్రీ.శ. 1605- 1857 4) క్రీ.శ. 1556-1707

3. బాబర్‌ను భారతదేశంపై దండయాత్రకు ఆహ్వానించిన పంజాబ్ గవర్నర్ ఎవరు?
1) ఇబ్రహీం లోడి 2) మహ్మద్ లోడి
3) నస్రత్ షా 4) దౌలత్‌ఖాన్ లోడి

4. బాబరునామా గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) గుల్‌బదన్ బేగం
3) అబుల్ ఫజల్ 4) బాబర్

5. బాబర్ భారతదేశంపైకి దండెత్తేనాటికి దక్షిణ భారతదేశంలో ఉన్న గొప్ప హిందూ రాజ్యం ఏది?
1) విజయనగరం 2) యాదవ
3) రెడ్డి రాజులు 4) కాకతీయులు

6. హుమయూన్ జీవిత చరిత్ర 'హుమయూన్ నామా' గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) హుమయూన్
3) అబుల్ ఫజల్ 4) గుల్‌బదన్ బేగం

7. క్రీ.శ.1526 లో బాబర్ భారతదేశంపై దండెత్తేనాటికి ఢిల్లీని పరిపాలిస్తున్న సుల్తాన్?
1) ఇబ్రహీంలోడి 2) మహ్మద్ లోడి
3) సికిందర్ లోడి 4) దౌలత్‌ఖాన్ లోడి

8. బాబర్ ఏ యుద్ధాన్ని జీహద్‌గా ప్రకటించాడు?
1) కాణ్వా యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) చందేరి యుద్ధం

9. షేర్షా అసలు పేరు?
1) ఫరీద్ 2) జహీరుద్దీన్
3) ఘాజీమాలిక్ 4) జునాఖాన్

10. హుమాయూన్ అంటే..?
1) అదృష్టవంతుడు 2) పండితుడు
3) తెలివైనవాడు 4) గొప్పవీరుడు

11. క్రీ.శ. 1564 లో అక్బర్‌తో వీరోచితంగా పోరాటంచేసి మరణించిన గోండ్వానా పాలకురాలు?
1) రాణి దుర్గావతి 2) రాణి పద్మిని
3) రాణి భాయి 4) చాంద్‌బీబీ

12. షేర్షా క్రీ.శ 1545 లో ఏ దుర్గాన్ని ముట్టడించే యత్నంలో మరణించాడు?
1) కలింజర్ 2) గ్వాలియర్ 3) చౌసా 4) కనౌజ్

13. షేర్షా తన రాజ్యాన్ని ఏ విధంగా విభజించాడు?
1) సర్కార్ 2) ఇక్తా 3) మిజిలీ 4) సుభా

14. రైతులకు పట్టాలిచ్చి, రైతుల నుంచి కబూలియత్‌లను స్వీకరించిన ముస్లిం పాలకుడు?
1) హుమయూన్ 2) బాబర్
3) అక్బర్ 4) షేర్షా

15. పరిపాలనలో అక్బర్‌కి మార్గదర్శకుడు?
1) షేర్షా 2) బాబర్
3) రాజా బీర్బల్ 4) సముద్రగుప్తుడు

16. ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేసే ఆచారాన్ని ప్రవేశపెట్టింది?
1) షేర్షా 2) అల్లావుద్దీన్ ఖిల్జీ
3) మహ్మద్ బిన్ తుగ్లక్ 4) అక్బర్

17. భారతదేశంలో పౌర పరిపాలన విధానానికి రూపకల్పన చేసిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) షేర్షా 4) షాజహాన్

18. అక్బర్ తన తండ్రి హుమయూన్ మరణించే నాటికి ఏ ప్రాంతానికి గవర్నర్‌గా ఉన్నాడు?
1) పంజాబ్ 2) సింధు 3) దక్కన్ 4) బెంగాల్

19. అక్బర్ ఎవరిని 'ఖాన్ బాబా' అని ప్రేమగా పిలిచేవాడు?
1) షేర్ సలీం చిస్తి 2) సలీం
3) రాజా బీర్బల్ 4) బైరాంఖాన్

20. షేర్షా ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానం ఏది?
1) రైత్వారీ విధానం 2) జబ్తి పద్ధతి
3) మహల్వారీ విధానం 4) జమీందారీ విధానం

21. అక్బర్ కాలం నాటి సంగీత విద్వాంసుల్లో "మేఘ్ మల్హార్"లో గానం చేసి వర్షాలు కురిపించగల వ్యక్తి?
1) తాన్‌సేన్ 2) బాజ్ బహదూర్
3) అబ్దుల్ హమీద్ లహరీ 4) అమీర్ ఖుస్రూ

22. అక్బర్ రూపొందించిన సైనిక విధానం?
1) మున్సబ్‌దారీ 2) సుబేదారీ
3) జబ్తి పద్ధతి 4) బందోబస్తు విధానం

23. హిందువులపై జిజియా పన్నును అక్బర్ తొలగించిన సంవత్సరం?
1) 1563 2) 1562 3) 1564 4) 1565

24. అక్బర్ క్రీ.శ. 1582 లో దీన్ - ఇ - ఇలాహి అనే మతాన్ని స్థాపించి, దానికి ప్రధానాచార్యుడిగా ఎవరిని నియమించాడు?
1) అబుల్ ఫజల్ 2) అబ్దుల్ లతీఫ్
3) షేక్ ముబారక్ 4) అబుల్ ఫైజీ

25. రసగంగాధరం అనే అలంకార శాస్త్రాన్ని, గంగానదిని స్తుతిస్తూ గంగాలహరి అనే మహాకావ్యాన్ని రచించింది ఎవరు?
1) కవి ఆచార్య సరస్వతి 2) దారాషుకోవ్
3) సుందర దాస్ 4) జగన్నాథ పండితుడు

26. క్రీ.శ. 1611 లో మెహరున్నీసాను వివాహమాడిన జహంగీర్ ఆమెకు ఏమని పేరు పెట్టాడు?
1) నూర్జహాన్ 2) జోధాబాయ్
3) మన్‌బాయి 4) ముంతాజ్ బేగం

27. షాజహాన్ పరిపాలన కాలాన్ని స్వర్ణయుగంగా వర్ణించిన చరిత్రకారులు?
1) ఎల్ఫిన్‌స్టన్ 2) హంటర్
3) 1, 2 4) వి.ఎ.స్మిత్

28. సింహాసనం అధిష్ఠించిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే 12 రాజాజ్ఞలు జారీచేసి, ఆగ్రాలో న్యాయగంటను ఏర్పాటు చేసింది?
1) అక్బర్ 2) హుమయూన్
3) జహంగీర్ 4) షాజహాన్

29. షాజహాన్ కుమారుల్లో పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పాండిత్యం ఉన్న వ్యక్తి?
1) మురాద్ 2) దారాషుకోవ్
3) ఔరంగజేబ్ 4) షుజా

30. పరిశుద్ధ శాసనాలు జారీచేసిన నాణేలపై ఖలీమా ముద్రించి, జరోకా దర్శనాలను రద్దు చేసిన మొగల్ చక్రవర్తి?
1) బాబర్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) హుమయూన్

31. ప్రస్తుతం పాత ఢిల్లీగా పేర్కొంటున్న నగరాన్ని నిర్మించింది?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

32. విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా మార్చడమే తన విధానమని ప్రకటించిన మొగల్ చక్రవర్తి?
1) జహంగీర్ 2) బాబర్
3) హుమయూన్ 4) ఔరంగజేబ్

33. షాజహాన్ ఆస్థాన చరిత్రకారుడు?
1) ఇనాయత్ ఖాన్ 2) అబ్దుల్ హమీద్ లహరీ
3) 1, 2 4) అబుల్ హసన్



34. షాజహాన్ 22 సంవత్సరాలు శ్రమించి తాజ్‌మహల్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు. దీని ప్రధాన శిల్పి?
1) ఉస్తాద్ అహ్మద్ 2) ఉస్తాద్ ఉమర్
3) ఉస్తాద్ రహమాన్ 4) ఉస్తాద్ షఫీ

35. ఔరంగజేబ్ సమాధి ఎక్కడ ఉంది?
1) ఔరంగాబాద్ 2) దౌలతాబాద్
3) కల్యాణి 4) బీజాపూర్

36. అక్బర్ సంరక్షకుడు ఎవరు?
1) దాదాజీ కొండదేవ్ 2) మాలిక్ కాఫర్
3) బైరాంఖాన్ 4) అబుల్ ఫజల్

37. ఔరంగజేబ్ మత విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన రాజపుత్ర నాయకుడు?
1) దుర్గాదాసు 2) రాణా ప్రతాప్
3) రాజా జైసింగ్ 4) రాణా అమర్ సింగ్

38. శివాజీతో ఔరంగజేబ్ సేనాని రాజా జైసింగ్ చేసుకున్న ఒప్పందం?
1) పూనా ఒప్పందం 2) ఆగ్రా ఒప్పందం
3) సూరత్ సంధి 4) పురంధర్ సంధి

39. ఔరంగజేబ్ ఏ సిక్కు మత గురువును చంపించాడు?
1) గురుతేజ్ బహదూర్ 2) గురు అర్జున్‌సింగ్
3) గురునానక్ 4) గురుగోవింద్ సింగ్

40. షాజహాన్ అసలు పేరు?
1) ఖుర్రం 2) సలీం 3) ఫరీద్ 4) అలంగీర్

41. ఔరంగజేబ్‌కి వ్యతిరేకంగా పోరాడిన మహారాష్ట్రులకు నాయకత్వం వహించింది?
1) దుర్గాదాసు 2) శివాజీ
3) గీతాదాసు 4) రామదాసు

42. మొగలుల చరిత్రలో ఎవరి పాలనా కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు?
1) అక్బర్ కాలం 2) షాజహాన్ కాలం
3) హుమయూన్ కాలం 4) ఔరంగజేబ్ కాలం

43. మొగల్ చక్రవర్తుల వరుసక్రమం?
1) బాబర్, హుమయూన్, అక్బర్, జహంగీర్
2) బాబర్, అక్బర్, హుమయూన్, జహంగీర్,
3) బాబర్, హుమయూన్, జహంగీర్, అక్బర్
4) అక్బర్, బాబర్, హుమయూన్, జహంగీర్

44. ప్రజల నైతిక జీవనాన్ని గమనించడానికి 'ముతావాసిబ్' అనే అధికారులను నియమించింది ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) షేర్షా

45. భూమి శిస్తు విధాన రూపకల్పనలో అక్బర్‌కు సహాయపడింది?
1) రాజా మాన్‌సింగ్ 2) రాజా జైసింగ్
3) రాజా అమర్‌సింగ్ 4) రాజా తోడర్‌మల్

46. ఫతేపూర్ సిక్రీలో సర్వమతాల వారి కోసం నిర్మించిన ప్రార్థనా మందిరం ఏది?
1) పంచమహల్ 2) జోధ్‌భాయ్ భవనం
3) బులంద్ దర్వాజా 4) ఇబాదత్ ఖానా

47. ఢిల్లీలో పురానా ఖిల్లా నిర్మాత?
1) హుమయూన్ 2) షేర్షా
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

48. గ్రాండ్ ట్రంక్ రోడ్డును నిర్మించింది?
1) అక్బర్ 2) షేర్షా 3) ఔరంగజేబ్ 4) బాబర్

49. షేర్షా సమాధి ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ఫతేపూర్ సిక్రీ
3) లాహోర్ 4) సస్రాం

50. షాజహాన్ ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం నిర్మించిన తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున ఉంది?
1) యమునా 2) గంగా 3) సోన్ 4) సరస్వతి

51. మొగలుల కాలం నాటి పరిశ్రమ కేంద్రాల్లో సరైనవి గుర్తించండి.
1) రాగి పరిశ్రమ - ఢిల్లీ
2) ఇత్తడి పరిశ్రమ - బెనారస్
3) వస్త్ర పరిశ్రమ - ఢాకా, అహ్మదాబాద్
4) పైవన్నీ

52. మొగల్ కట్టడాల లక్షణాలు?
1) గుండ్రటి డోమ్‌లు, స్తంభాలు
2) ఇస్లాం మతస్థుల వాస్తు - హిందువుల శిల్పకళ
3) కట్టడం ముందు ఖాళీ స్థలాలు 4) పైవన్నీ

53. అక్బర్ హల్దీఘాట్ యుద్ధంలో ఎవరిని ఓడించాడు?
1) రాణా సంగ్రామసింగ్ 2) రాణా ప్రతాప్‌సింగ్
3) రాణా అమర్‌సింగ్ 4) రాణా ఉదయ్‌సింగ్

54. నిరక్షరాస్యుడైన మొగల్ చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) జహంగీర్

55. బాబర్‌కు సమకాలీనుడైన విజయనగర రాజు?
1) రెండో దేవరాయలు 2) మొదటి దేవరాయలు
3) అళియ రామరాయలు 4) శ్రీకృష్ణ దేవరాయలు

56. శివాజీ రాజ్యానికి ఏమని పేరు?
1) స్వరాజ్యం 2) మహారాష్ట్ర
3) మైదానం 4) మహారాజ్యం

57. జహంగీర్ అసలు పేరు?
1) ఫరీద్ 2) ఖుర్రం 3) ఖుస్రూ 4) సలీం

58. ఆగ్రా కోటలో ధర్మగంటను ఏర్పాటు చేసిన మొగల్ రాజు?
1) జహంగీర్ 2) షాజహాన్ 3) అక్బర్ 4) బాబర్

59. శివాజీ సమకాలీకుడైన మొగల్ చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) జహంగీర్ 4) ఔరంగజేబ్

60. శివాజీ ఏ దుర్గంపై తొలి దండయాత్ర చేశాడు?
1) తోరణ 2) పురంధర్ 3) కొంకణ 4) చకన్

61. శివాజీ మంత్రి మండలి పేరు?
1) అష్ట ప్రధానులు 2) అష్ట దిగ్గజాలు
3) అష్ట నాయకులు 4) అష్ట దివానులు

62. శివాజీ క్రీ.శ. 1674 లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్న ప్రదేశం?
1) రాయగఢ్ 2) పురంధర్
3) సింహగఢ్ 4) ప్రతాప్‌గఢ్

63. మరాఠీ భాష ద్వారా మహారాష్ట్రులను ఏకం చేసిన వారు?
1) తుకారాం, వామన్ పండిట్ 2) ఏక్‌నాథ్
3) నామదేవ్, సమర్థ రామదాసు 4) పై వారందరూ

జవాబులు

1-4	14-4	27-3	40-1	53-2
2-1	15-1	28-3	41-2	54-1
3-4	16-1	29-2	42-2	55-4
4-4	17-3	30-3	43-1	56-1
5-1	18-1	31-4	44-3	57-4
6-4	19-4	32-4	45-4	58-1
7-1	20-1	33-3	46-4	59-4
8-1	21-1	34-1	47-2	60-1
9-1	22-1	35-2	48-2	61-1
10-1	23-3	36-3	49-4	62-1
11-1	24-1	37-1	50-1	63-4
12-1	25-4	38-4	51-4	
13-1	26-1	39-1	52-4	

(Dwaraka) https://t.me/telugudailynews


హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్
honor - ఆనర్


బింబూ & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 2





కొన్ని రకాల చెట్లున్నాయి... ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు... ఎందుకో ఏమిటో? వెంటనే తెలుసుకోవాలనుందా? ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటి చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనాప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్లు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

సబ్జెక్ట్ ల్యాబ్ — సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?



పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి





మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎంఎస్‌విఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట
సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

(Dwaraka) https://t.me/telugudailynews

ప్రజాప్రతినిధుల అండతో గిరిజన భూమి కబ్జా: బోడ జనార్దన్

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: మందమర్రి పట్టణం నార్లాపూర్ గ్రామ శివారులో కూన లచ్చులు అనే గిరిజనుని భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు, మాజీమంత్రి బోడ జనార్దన్ ఆరోపించారు. గురువారం మందమర్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 378, 387 సర్వే నెంబర్‌లలో 3.16 ఎకరాల భూమిని నార్లాపూర్‌కు చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి సారంగంకు అమ్మినట్లు తెలిపారు. భూమి కొనుగోలు చేసిన వ్యక్తి, సారంగం అనే వ్యక్తి అక్రమంగా తమ భూమి కబ్జా చేస్తున్నాడని బాధితుని కొడుకు సత్యం స్థానిక ఎమ్మెల్యే నల్లాల ఓదెలు దృష్టికి వెళ్లినా పట్టించుకోలేదన్నారు. అక్రమంగా కబ్జాలోకి వచ్చిన వ్యక్తికి మద్దతుగా ఎమ్మెల్యే ఓదెలు దగ్గరుండి ప్రహరి నిర్మాణ పనులు చేయిస్తున్నారని జనార్దన్ ఆరోపించారు. ఈ విషయమై పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడం లేదన్నారు. 20 ఏళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన తనను స్థానికుడు కాదని ఓదెలు మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బోడ మొగిలి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూడు కిలోల గంజాయి పట్టివేత

మంచిర్యాలనేరవిభాగం, న్యూస్‌టుడే: మంచిర్యాల రైల్వేస్టేషన్ సమీపంలో గురువారం అమ్మకానికి సిద్ధంగా ఉంచిన మూడు కిలోల గంజాయితో పాటు నిందితుడు సంపత్‌ను పట్టుకున్నట్లు రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ విజయసారథి తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్‌ఫోర్స్ సీఐ సారిలాల్‌తో పాటు సిబ్బంది సంపత్‌కు మార్‌లు దాడులు నిర్వహించగా పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన అరికే సంపత్ అమ్మకానికి ఉంచిన గంజాయితో పట్టుబడ్డాడు. ఈ మేరకు నిందితుడు సంపత్‌తో పాటు గంజాయిని పట్టణ పోలీసులకు అప్పచెప్పినట్లు ఏసీపీ పేర్కొన్నారు.



నిందితున్ని పట్టుకున్న పోలీసులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 క్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస – (ఉ.6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
- ★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
- ★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
- ★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లేవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్టు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లికార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ZEE తెలుగు — ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

maa — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI — ఉదయం: 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO — ఉదయం: 06-00 ది నెక్ట్స్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్నాక్స్: ది గ్రేటర్ గుడ్.

ETV అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు.
1. వేరుశనగలో పొగాకు లద్దెపురుగు నివారణ
2. పోషకాల గని 'బ్రొకొలి' సాగు
3. రబీ వరిపైరును ఆశించే పురుగులు - నివారణ
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

రైతేరాజు

ETV తెలంగాణ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు.
1. కొండమల్లేపల్లిలో తాడి పరిశోధన కేంద్రం సన్నాహాల్లో ఐసీఏఆర్
2. విత్తన ఆముదాలకు పెరుగుతున్న ఆదరణ లాభాల బాటలో సాగుదారులు
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

ఆధార్ ఉంటేనే ఎరువులు!

ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఇకనుండి ఆధార్ తప్పనిసరి. ఈపోస్ యంత్రంతోనే ఎరువులను విక్రయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 2018 నుండి ఇది అమలులోకి వచ్చింది. అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెదక్ జిల్లా నర్సాపూర్ ఏడీఏ సురేఖ, మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. ఇందు కోసం సహకార సంఘాలు, ప్రవేటు దుకాణాల యజమానులకు ఈపోస్ యంత్రంపై శిక్షణ ఇచ్చి వాటిని ఎలా వాడాలో తెలిపారు. దీంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు తెలిపారు.



ఈపోస్ యంత్రంతో ఎరువులు కొనుగోలు చేస్తున్న యువరైతు

అధిక ధరలను నియంత్రించవచ్చు. రైతులకు ఇచ్చే రాయితీ విత్తనాలు ఎరువులు పక్కదారి పట్టకుండా కేవలం అర్హులకు మాత్రమే చేరుతాయి. రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, చెరకు, వేరుశనగ, శనగ, పెసర, మినుము తదితర పంటలను సాగు చేస్తారు. కాని ఎరువుల కోసం దుకాణాల వద్దకు వెళితే కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి రైతులను అనేక ఇబ్బందులు కలుగజేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే రాయితీ పక్కదారి పడుతోందని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆధార్‌కార్డు చూపించి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు రైతు పేరు ఈపోస్ యంత్రంలో నమోదు చేయాలి. అక్కడ రైతు వేలిముద్ర తప్పక వేయాల్సి ఉంటుంది. దీంతో చాలావరకు అవినీతిని నియంత్రించవచ్చు. ఎరువులకు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పని అయ్యింది. సహకార సంఘాలు, ప్రవేటు ఎరువుల దుకాణాలకు ఈపోస్ యంత్రాలు తప్పనిసరిగా ఉండాలి. రైతు ఎంత కొనుగోలు చేశారు. వాటిధరలు అన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అధిక ధరలకు విక్రయించే ఎరువుల దుకాణదారుల ఆటలు సాగవు. రైతులకు సరఫరా చేసే డీఏపి, యూరియా రాయితీలు పక్కదారి పట్టవు. ఇప్పటికే ఎరువులు విక్రయించే దుకాణాలలో ఈపోస్ యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారు.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్ (మెదక్ జిల్లా)

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు

గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రా. కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు

ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు

ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.

(Dwaraka) https://t.me/telugudailynews

క్రీడోత్సాహం..

వేడుకగా రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడలు ప్రారంభం

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి 4వ మాస్టర్ వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా ప్రారంభమాయ్యాయి. గురువారం దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార సలహాదారు, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, రాష్ట్ర ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ముందుగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్‌పాస్ట్ నిర్వహించగా అతిథులు క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోటీలను ప్రారంభిస్తున్నట్లు టోర్నమెంటు ఛైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు లంఛనంగా ప్రకటింభించారు. పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 400 మంది క్రీడాకారులు తరలివచ్చారు. రెండు రోజుల పాటు పోటీలు జరుగనున్నాయి.


మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు

క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తోంది: వేణుగోపాలచారి

జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించే క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి అన్నారు. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. ఇటీవల 35 మంది క్రీడాకారులను తెలంగాణ ప్రభుత్వం మలేషియాలో నిర్వహించే పోటీలకు పంపిందని అక్కడ పలువురు పతకాలు సాధించడంతో వారికి రూ.5.70 లక్షలను ప్రోత్సాహకంగా అందించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన సానియామీర్జా, సైనా నెహ్వాల్, మిథాలీ రాజ్, పి.వి.సింధు, శిక్షకుడు పుల్లెల గోపిచంద్‌లను ప్రభుత్వం వెన్నంటే ఉందని గుర్తుచేశారు. క్రీడల్లో రాజకీయాలు ఉండవని, కలిసిమెలిసి స్నేహితులుగా మారేందుకు క్రీడలు దోహదపడుతాయన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు మాట్లాడుతూ...రామకృష్ణాపూర్‌లో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించేందుకు స్థానిక జడ్పీటీసీ కంబగోని సుదర్శన్‌గౌడ్ చొరవచూపి ఆదర్శప్రాయుడిగా మారారన్నారు. వ్యక్తిగత నైపుణ్యం ప్రదర్శించేందుకు అథ్లెటిక్స్ పోటీలు పనివస్తాయన్నారు. రామకృష్ణాపూర్ క్రీడలకు నిలయమని ఇక్కడ స్టేడియంలో సాధన చేసిన పలువుకు క్రీడాకారులు ఉద్యోగాలు దక్కించుకొని ఉన్నతస్థాయిలో ఉన్నారన్నారు. వెటరన్ క్రీడాకారులకు ప్రభుత్వం రెండు పడక గదుల ఇండ్లను మంజూరు చేయడంతో పాటు రైల్వేలో ప్రయాణానికి రాయితీ కల్పించేందుకు దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాలచారి చొరవ చూపాలని కోరారు. పోటీల నిర్వహణకు స్థానిక ప్రజాప్రతినిధులు, తెరాస శ్రేణులు, సింగరేణి యాజమాన్యం సహకరించిందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ మాట్లాడుతూ...క్రీడా రంగాన్ని పటిష్టం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వాలు క్రీడాకారులు, క్రీడల అభివృద్ధిని పట్టించుకోలేదని దీంతో ఈ రంగం విధ్వంసానికి గురైందన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ వెటరన్ క్రీడాకారులకు ప్రోత్సహం అందించే విషయంపై తమ వంతు బాధ్యతగా ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లనున్నట్లు పేర్కొన్నారు. సీబీ సీఐడీ డీఎస్పీ పి.రవికుమార్ మాట్లాడుతూ వెటరన్ అథ్లెటిక్స్ సంఘాలు ఒకటిగా మారి క్రీడాకారులకు మరింతగా సహకరించాలన్నారు. అనంతరం తొలిరోజు విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు పతకాలను అందజేశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి, మంచిర్యాల ఏసీపీలు బాలు జాదవ్, గౌస్‌బాబు, జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర వెటరన్ అథ్లెటిక్స్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మరెడ్డి, భార్గవ్, మందమర్రి జడ్పీటీసీ సుదర్శన్‌గౌడ్, ఒలంపిక్ సంఘం జిల్లా కార్యదర్శి పి.రఘునాథ్‌రెడ్డి, క్యాతన్‌పల్లి సర్పంచి జాడి శ్రీనివాస్, తెరాస పట్టణ అధ్యక్షుడు గాండ్ల సమ్మయ్య, సీనియర్ నేతలు కె.సురేందర్‌రావు, ఈశ్వరచారి, మేడిపల్లి సంపత్, వెటరన్ సంఘం జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న అతిథులు


పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు అందజేస్తున్న అతిథులు

డీఎల్.ఎడ్ దూరవిద్య ప్రవేశాల జాబితా విడుదల

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్‌స్కూలింగ్ (దూరవిద్య) ద్వారా అన్‌ట్రెయిన్డ్ ఉపాధ్యాయులకు 2017-19 ఏడాదికి డీఎల్ఎడ్ కోర్సులో ప్రవేశాలు పొందిన వారి వివరాలు ఆదిలాబాద్‌లోని డైట్ కళాశాలలో అందుబాటులో ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్‌రావు ఆయా అధ్యయన కేంద్రాల వారిగా కేటాయించిన ఉమ్మడి జిల్లా అభ్యర్థుల వివరాలు శుక్రవారం నుంచి జాబితాలో ఉన్నాయని వివరించారు. డైట్ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.గౌట్‌డైట్ఏడీబీ.వీబ్లీ.కంలో చూసుకోవాలని పేర్కొన్నారు. ఇందులో పేర్లు లేనివారు ఆదిలాబాద్ డైట్‌లో సంప్రదించాలని చెప్పారు. ఇతర వివరాలకు 99499 93719లో సంప్రదించాలని కోరారు.




జెండా ఊపి పరుగుపోటీని ప్రారంభిస్తున్న జిల్లా యువజన క్రీడల అధికారి ఎన్.వెంకటేశ్వర్లు; బంతిని విసురుతున్న బాలిక

ఉత్సాహంగా సబ్-జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో గురువారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల సబ్-జూనియర్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. 400కు పైగా బాలబాలికలు పోటీలకు హాజరయ్యారు. అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో 10, 12, 14 ఏళ్ల విభాగాల వారీగా బాలబాలికలకు పరుగు, లాంగ్ జంప్, షాట్‌పుట్‌త్రో క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. అంతకుముందు ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా యువజన క్రీడల అధికారి ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అథ్లెటిక్స్ అనేది వ్యక్తిగత క్రీడ అని, ఈ ఆటలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినవారే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. నిరంతర సాధనతో మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం జెండా ఊపి పరుగు పోటీని ప్రారంభించారు. పెటా సంఘం జిల్లా అధ్యక్షుడు కోరెడ్డి పార్థసారథి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కుల శ్రీనివాస్, అథ్లెటిక్స్ సంఘం జిల్లా కార్యదర్శి రాజేశ్, అథ్లెటిక్స్ క్రీడా శిక్షకుడు రవీందర్, వ్యాయామ ఉపాధ్యాయులు దయానంద్‌రెడ్డి, కృష్ణ, శాస్త్రీ, మంగవతి, విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంజినీర్లకు మరుగుదొడ్ల నిర్మాణాల బాధ్యతలు

పంచాయతీలవారీగా దత్తత తీసుకోవాలని ఆదేశం ✦ పాలనాధికారిణి వినూత్న ఆలోచన

ఆదిలాబాద్ పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణాల్లో వేగం పెంచేలా ఆదిలాబాద్ పాలనాధికారిణి దివ్య వినూత్న ఆలోచనను తెరపైకి తీసుకొచ్చారు. అన్నిశాఖల్లోని ఇంజినీరింగ్ అధికారులందరూ ఒక్కో గ్రామపంచాయతీనీ దత్తత తీసుకోవాలని ఆదేశించారు. ఇదో సామాజిక బాధ్యతగా భావించాలని హితవు పలికారు. గురువారం టీటీడీసీలో స్వచ్ఛభారత్ మిషన్ మరుగుదొడ్ల నిర్మాణాలపై అన్నిశాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పాలనాధికారిణి మాట్లాడుతూ జిల్లాలో 78 గ్రామపంచాయతీల పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, మిగిలిన పంచాయతీల్లోనూ ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకునేలా అవగాహన కార్యక్రమాలు విరివిగా ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులను, మహిళా సంఘాలను, యువతను భాగస్వాములను చేస్తూ మరుగుదొడ్ల నిర్మాణ అవశ్యకతతో పాటు మరుగుదొడ్లు లేకపోతే కలిగే అనర్థాలను వివరించి నిర్మాణాలకు ముందుకు వచ్చేలా చూడాలన్నారు. ఆయాశాఖల ఇంజినీరింగ్ అధికారులు పంచాయతీలను దత్తత తీసుకుంటున్నప్పటికీ.. నిర్మాణాల పర్యవేక్షణ, బిల్లుల చెల్లింపుల బాధ్యత ఎంపీడీవోలదేనని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో సహాయపాలనాధికారి డా.గోపి, డీఆర్‌డీవో రాజేశ్వర్ రాథోడ్, జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, ఆయాశాఖల ఇంజినీరింగ్ అధికారులు చౌహాన్, మారుతి, జగదీశ్వర్, యువజన సర్వీసుల శాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న పాలనాధికారిణి దివ్య

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి, 3, 2018 విజేతలు

1. కె. శారద, హైదరాబాద్; 2. పరిణిత సాయి, ఖమ్మం; 3. తాళ్ల నర్మద, మంచిర్యాల; 4. ఎల్. మీనా, బిచ్కుంద; 5. డి. మల్లీశ్వరి, కొత్తగూడెం; 6. బి. లావణ్య, హైదరాబాద్; 7. ఈ. వాణి, మంచిర్యాల; 8. ఎన్. శారద, జన్నారం; 9. ఎ. హరిత, హైదరాబాద్; 10. అలేఖ్య, బెల్లంపల్లి, మంచిర్యాల. విజేతల వివరాలు ఈనాడు డాట్‌నెట్ చూడవచ్చు.

ఈనాడు ETV తెలంగాణ

ఖాతా తెరిచిన తెలంగాణ జూడో జట్టు

జాతీయస్థాయిలో రజతం సాధించిన నవ్య

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: దిల్లీలోని త్యాగరాజ్ మైదానంలో జరుగుతున్న 63వ జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 జూడో పోటీల్లో తెలంగాణ జట్టు పతకాల్లో ఖాతా తెరిచింది. గురువారం జరిగిన పోటీల్లో 36కేజీల విభాగంలో పి.నవ్య రజత పతకాన్ని సాధించిందని కోచ్ రాజు, మేనేజర్ ఎన్.స్వామిలు 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు. ఈ బాలిక కరీంనగర్‌లోని రీజినల్ స్పోర్ట్స్‌స్కూల్ చదువుతోందన్నారు. పతకం సాధించడం పట్ల జిల్లా విద్యాశాఖధికారి రవికాంత్, జిల్లా యువజన క్రీడల అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి జక్కుల శ్రీనివాస్, వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోరెడ్డి పార్థసారథి, ఎన్.హరిచరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దయానంద్‌రెడ్డి, ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శుక్రవారం జరిగే బాలుర విభాగం పోటీల్లో తెలంగాణ జట్టుకు మరిన్ని పతకాలు వస్తాయని కోచ్, మేనేజర్లు అన్నారు.



జాతీయస్థాయి జూడో పోటీల్లో రజత పతకం సాధించిన పి.నవ్య, చిత్రంలో తెలంగాణ జట్టు మేనేజర్ స్వామి, కోచ్ రాజు

భువనేశ్వర్ బయలుదేరిన అండర్-14 తాడాట తెలంగాణ జట్టు

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఈనెల 6 నుంచి 9 వరకు భువనేశ్వర్‌లో జరిగే జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 తాడాట పోటీలకు తెలంగాణ జట్టు గురువారం ఉదయం భువనేశ్వర్ బయలుదేరింది. ఆ జట్టు క్రీడాకారులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడామైదానానికి చేరుకున్నారు. వీరికి జిల్లా యువజన క్రీడల అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, పెటా సంఘం జిల్లా అధ్యక్షుడు కోరెడ్డి పార్థసారథి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కుల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు జె.రాష్ట్రపాల్‌లు స్వాగతం పలికారు. సమయస్ఫూర్తితో ఆడి పతకాలు సాధించాలని, తెలంగాణ జట్టును ఓవరాల్ ఛాంపియన్‌గా నిలపాలని సూచించారు. జట్టుతో కోచ్ జె.సాయికుమార్, మేనేజర్ రామకృష్ణ బయలుదేరి వెళ్లారు.


అండర్-14 తాడాట తెలంగాణ జట్టు

ఇద్దరు ఆబ్కారీ ఉద్యోగులకు ఉత్తమసేవా పురస్కారం

ఆదిలాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆబ్కారీ శాఖలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఇచ్చోడ సర్కిల్‌లో పనిచేస్తున్న ఎస్సై హన్మంత్‌రావ్, హెడ్ కానిస్టేబుల్ ముత్యం ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్‌లో ఆబ్కారీశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ వీరికి నగదు పురస్కారం అందజేసి సత్కరించారు.

యావత్మాల్ పూలే జయంతి వేడుకల్లో జిల్లా మాలీ నేతలు

శాంతినగర్, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని యావత్మాల్‌లో నిర్వహించిన సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల్లో జిల్లాకు చెందిన మాలీ సంఘ నేతలు పాల్గొన్నారు. బుధవారం రాత్రి దార్వా గ్రామంలో నిర్వహించిన అంతర్రాష్ట్ర సదస్సులో మనరాష్ట్రం తరపున జిల్లాకు చెందిన మాలీ సంక్షేమసంఘ నేతలు పాల్గొని మాట్లాడారు. సావిత్రీబాయి పూలే దేశ మహిళా తొలి ఉపాధ్యాయురాలిగా స్త్రీవిద్యను ప్రోత్సహించి ఎంతోమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిందని వివరించారు. ఆమె జయంతి రోజైన జనవరి 3న భారత ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి ప్రతియేటా వేడుకలు నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో పూలే దంపతుల జీవిత చరిత్ర పుస్తకాలను తెలుగులో రచించి వాటిని ఉచితంగా అందజేస్తూ వారి ఆశయ సాధనకు కృషిచేస్తోన్న మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్‌పేట్కులేను అక్కడి నాయకులు సన్మానించినట్లు వారు తెలిపారు. విదర్భ ప్రాంత మాలీ సంఘం అధ్యక్షుడు రాజేంద్ర మహాడోలే, యావత్మాల్ అధ్యక్షుడు రాజేంద్రతాటేలు హాజరైన కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రముఖ కవి మధుభావాల్కర్, ప్రొఫెసర్ సునందావాల్దె, విఠల్‌రావు నాక్‌తోడేలు పాల్గొన్నారు.


సుకుమార్ పేట్కులేను సన్మానిస్తున్న విదర్భప్రాంత మాలీ సంఘు నేతలు

(Dwaraka) https://t.me/telugudailynews

బెల్లంపల్లి

(Dwaraka) https://t.me/telugudailynews

వంటగదులు లేక ఇబ్బందులు

బెల్లంపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బెల్లంపల్లి మండలం దుగ్నెపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటగది లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. పాఠశాలకు వంటగది లేకపోవడంతో నిర్వాహకులు అవస్థలు పడుతున్నారు. పాఠశాలకు మంజూరైన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు, నాయకులు స్పందించి వెంటనే వంటగదిని నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రవీంద్రనగర్‌లో పోలీసుల జనమైత్రి

బెల్లంపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బెల్లంపల్లి మండలం చిన్నబూద పంచాయతీలోని రవీంద్రనగర్‌లో గురువారం తాళ్లగురిజాల పోలీసులు జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపోలీస్ అధికారి మురళీ మాట్లాడుతూ.. గ్రామాల్లో సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. యువత సైతం భవిష్యత్తుపై ప్రణాళికతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన సదస్సు

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మన తెలంగాణ డిజిటల్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి మండలం కాసిరెడ్డిపల్లి గ్రామంలో టాస్క్ ఆధ్వర్యంలో భవిత డిగ్రీ కళాశాల సహకారంతో డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్న భవిత కళాశాల కరస్పాండెంట్ చిదిరాల భావనరుషి తెలిపారు. ప్రతి ఇంటా ఈ అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా కాసిరెడ్డిపల్లిని దత్తత తీసుకున్నట్లు చెప్పారు. గ్రామస్థులకు ఈ అక్షరాస్యతలో అవగాహన కల్పించడంతో పాటు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, జేసీ సురేందర్‌రావు, ఏసీపీ బాలుజాదవ్‌లు ప్రారంభిస్తారని తెలిపారు.



పశువులకు టీకాలు వేస్తున్న వైద్యాధికారి

కొనసాగుతున్న గాలికుంటు టీకాల కార్యక్రమం

తాండూరు, న్యూస్‌టుడే: రేచిని పశువైద్యశాల పరిధిలో ప్రారంభించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం కొనసాగుతోంది. పశువైద్యాధికారి నరసింహారావు ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ రైతుల పశువులకు టీకాలు ఇస్తున్నారు. గురువారం అన్నారంలో నిర్వహించిన కార్యక్రమంలో 160 పశువులకు టీకాలు ఇచ్చారు. రైతులు వైద్య శిబిరం నిర్వహించే రోజున పశువులను ఇళ్లలో ఉంచి టీకాలు ఇప్పించాలని వైద్యాధికారి సూచించారు.

'బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం'

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డుప్రమాదంలో మృతిచెందిన కన్నెపల్లి మండలానికి చెందిన అనిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. గురువారం అనిత కుటుంబాన్ని ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. దహనసంస్కారాల కోసం రూ.ఐదు వేలు అందజేశారు. రోడ్డు ప్రమాదంలో అనిత మృతి చెందడం బాధకరమన్నారు. కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎస్.నర్సింగం, నాయకులు రాజలింగు తదితరులు ఉన్నారు.



టీయూటీఎఫ్ డైరీని అవిష్కరిస్తున్న నాయకులు

టీయూటీఎఫ్ డైరీ అవిష్కరణ

కాసిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: టీయూటీఎఫ్ డైరీని గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలో జడ్పీటీసీ రౌతు సత్తయ్య అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి ప్రేంరావు, లక్ష్మణ్, నారాయణ, మల్లేష్, లక్ష్మారాం, రాజ్‌కుమార్, మాంతయ్య, భీమయ్య, సత్తయ్య, రాజేశ్వర్‌రావు తదితరులున్నారు.

త్రీఆర్స్‌తో విజ్ఞానం

నాలుగు నెలల్లో పూర్వజ్ఞానం ● వెనుకబడిన విద్యార్థులకు వరం



బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే

పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు పూర్వజ్ఞానాన్ని పెంపొందింపజేయడానికి విద్యాశాఖ త్రీఆర్స్ కార్యక్రమాన్ని చేపట్టింది. సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు త్రీఆర్స్‌లో భాగంగా విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితం విషయాల్లో మెళకువలు నేర్పారు. తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థికి సైతం కూడికలు, తీసివేతలు, తెలుగులో వర్ణమాల, ఆంగ్లంలో వర్ణమాల రావడం లేదన్న అభిప్రాయం గతంలో వ్యక్తమైంది. ఉన్నత తరగతులకు వచ్చిన విద్యార్థులకు కూడ ఇలాంటివి రాకపోవడంతోనే వారు చదువులో మిగతా విద్యార్థులకంటే వెనుకబడి పోతున్నారన్న వాస్తవాన్ని విద్యాశాఖ గుర్తించింది. దీన్ని అధిగమించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఆంగ్లం, గణితం విషయాల్లో పునాది నుంచి చెప్పాలని త్రీఆర్స్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం మొత్తాన్ని డిసెంబర్ 31తో విజయవంతంగా ముగిసింది. మూడో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు త్రీఆర్స్‌తో చాలామంది విద్యార్థులు తమ పూర్వజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సత్ఫలితాలు సాధించారు. త్రీఆర్స్‌లో నేర్చుకున్న విషయాలు, కొనసాగిన తీరుపై విద్యార్థినులు తమ అభిప్రాయాలను న్యూస్‌టుడేకు వెల్లడించారు.

తెలుగు గుణింతాలు వచ్చాయి

- ఖాజామైనోద్దిన్, ఏడో తరగతి



తెలుగు చదవడం చాలా కష్టంగా ఉండేది. గుణింతాలు కూడ వచ్చేవి కాదు. ప్రత్యేక తరగతులు ప్రతిరోజు నిర్వహించడం మేలు చేసింది. నిరంతరం సాధనతో కూడ గుణింతాలు నేర్చుకున్నాను. ప్రస్తుతం తెలుగు స్పష్టంగా రాయడం, చదవడం వస్తుంది. ఒత్తులు కూడ నేర్చుకున్నాను. మిగిలిన విద్యార్థులతో సమయంగా చదువుకుంటున్నాను. అంగ్లంలో పోస్టర్, డిస్కోర్సెస్ అంశాలను నేర్చుకున్నాను. వాక్యా నిర్మాణాలు, పదాలు అంటే ఏమిటో కూడ తెలిసింది.

తెలుగు చదవడం నేర్చుకున్నా..

- ఎం.దీపిక, ఆరో తరగతి



త్రీఆర్స్ కార్యక్రమం కంటే ముందు తెలుగు చదవడం రాకపోయేది. సమయం దొరికేది కాదు. ప్రత్యేకంగా చదవడం కోసం సమయం కేటాయించడంతో సులభంగా తెలుగు చదవడం నేర్చుకున్నాను. రాయడంలోను పరిణతి సాధించాను. గణితంలో స్పష్టంగా గుణకారాలు మెళకువలు నేర్చుకున్నా. ఈ తరగతులు విన్న తర్వాత తాను తరగతి గదిలో కూర్చుంటే సులభంగా అన్ని విషయాలు అర్థమవుతున్నాయి.

భాషానైపుణ్యాలు తెలుసుకున్నాం

- మమత, తొమ్మిదో తరగతి



త్రీఆర్స్ కార్యక్రమంలో భాగంగా భాషా నైపుణ్యాల గురించి తెలుసుకున్నాను. తెలుగులో ఉత్తరాలు రాయడం, గోడప్రతులను సిద్ధం చేయడం, నినాదాలను రాయడం నేర్చుకున్నాను. ఆంగ్లంలో కథనం రాయడం, కాలాలు, పదనిర్మాణాలను సులభంగా నేర్చుకున్నా. గణితంల రెండు పరిక్రియల గురించి అభ్యసించాను. త్రీఆర్స్ కార్యక్రమం తర్వాత సులభంగానే తెలుగు, ఆంగ్లం, గణితం విషయాలపై దృష్టి సారిస్తున్నా.

ప్రాథమిక స్థాయిలోనే పటిష్టం కావాలి

- పద్మశ్రీ, ప్రధానోపాధ్యాయురాలు



తెలుగు, ఆంగ్లం, గణితం ఇవే కాక అన్ని విషయాలు విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే వచ్చి ఉండాలి. ఉన్నత తరగతులకు వచ్చే వరకు చదవడం, రాయడంలో ఇబ్బందులు ఉండవు. ఆంగ్ల మాధ్యమం విద్యార్థులకు చదవడం, రాయడం అసలే రావడం లేదు. త్రీఆర్స్ కార్యక్రమం మాత్రం మార్పు తీసుకువచ్చింది. విద్యార్థులు చాలా విషయాలు నేర్చుకున్నారు. చదవడం స్పష్టంగా వస్తుంది. నాలుగు నెలలుగా త్రీఆర్స్ కొనసాగడంతో విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు వృద్ధి చెందాయి. ప్రాథమిక స్థాయిలోనే ఇంకా నేర్పిస్తే ఉన్నత తరగతులకు వచ్చే సరికి ఇబ్బందులు ఉండవు.

ప్రతి తల్లికి సావిత్రిబాయి పూలే ఆదర్శం



మాట్లాడుతున్న జిల్లా మైనార్టీ సంక్షేమాధికారిణి శ్యామలదేవి

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి తల్లికి సావిత్రిబాయి పూలే ఆదర్శం కావాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారిణి శ్యామలదేవి అన్నారు. గురువారం బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలలో వందశాతం హాజరున్న విద్యార్థుల తల్లిదండ్రులకు స్వేరోస్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆమె మట్లాడుతూ... పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లి పాత్ర మరువలేనిదన్నారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వస్తే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ఈ సన్మానం ఇతర తల్లిదండ్రులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎ.శ్రీదేవి, ఆర్‌సీఓ వెంకటలక్ష్మీ, ప్రిన్సిపల్ ఐనాల సైదులు, కాసిపేట ప్రిన్సిపల్ పి.శ్రీనివాసులు, స్వేరోస్ నార్త్ జోన్ అధ్యక్షుడు బన్న లక్ష్మణ్‌దాస్, మంచిర్యాల అధ్యక్షుడు అజార్, పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రేగుంట లింగయ్య, కార్యదర్శి రవీందర్, ఏఆర్‌సీఓ డేవిడ్, పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్, ఉపాధ్యక్షుడు అకునూరి రాజ్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎర్ర సువర్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అయుత దీక్షను జయప్రదం చేయండి

చెన్నూరు, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దు కోరుతూ టీఎస్ సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించతలపెట్టిన అయుత ధర్మదీక్షను జయప్రదం చేయాలని సంఘం చెన్నూరు మండల బాధ్యుడు కొండగుర్ల విఠల్ కోరారు. గురువారం స్థానికంగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులతో సమావేశమైన ఆయన ధర్మదీక్ష గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతీ ఉద్యోగి దీక్ష కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు విజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఏఐఎఫ్‌డీవై నాయకులు

ఏఐఎఫ్‌డీవై గోడప్రతుల ఆవిష్కరణ

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఏఐఎఫ్‌డీవై) జిల్లా మహాసభల గోడప్రతులను గురువారం ఆవిష్కరించారు. జిల్లా 2వ మహాసభలు బెల్లంపల్లిలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో ఈ నెల 28న నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీవై జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రణీత్‌కుమార్, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు కొండా శ్రీనివాస్, నాయకులు రమేష్‌లు పాల్గొన్నారు.

'క్రీడాకారులను తప్పుదోవ పట్టిస్తున్నారు'

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ పేరుతో క్రీడాకారులను తప్పుదోవ పట్టిస్తున్నారని మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కటకం రఘు, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌కే.రాజ్‌మహమ్మద్‌లు అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. 30ఏళ్ల క్రితం వెటరన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఏర్పాటు అయ్యిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నది ఇదొక్కటే సంఘమన్నారు. ఈ సంఘం జాతీయ, అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్‌కు అనుబంధంగా పనిచేస్తుందన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.మొగిలయ్యగౌడ్, ప్రధానకార్యదర్శి నరేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎంతో మంది క్రీడాకారులను పోటీలకు పంపించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్ల క్రితం మాస్టర్స్ అసోసియేషన్ పేరున కొత్త సంఘాన్ని కూడ ఏర్పాటు చేశామన్నారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ పేరుతో క్రీడాకారులను, ప్రజలను తప్పుదొవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి యాదండ్ల భాస్కర్‌లు పాల్గొన్నారు.

'సర్పంచిపై ఆరోపణల్లో వాస్తవం లేదు'

నెన్నెల, న్యూస్‌టుడే: నెన్నెల గ్రామ పంచాయతీ నిధులను సర్పంచి దుర్వినియోగం చేశారని గౌడ సంఘం నాయకులు చేసే ఆరోపణల్లో వాస్తవం లేదని సర్పంచి ఆస్మా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది రామగౌడ్ అనే వ్యక్తి పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేయగా డిఎల్‌పీవో విచారణ చేసి ఎలాంటి అవకతవకలు జరగలేదని ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. మళ్లీ అనవసరంగా నిధులు దుర్వినియోగం చేశారని పాలనాధికారికి ఫిర్యాదు చేసి మనోవేదనకు గురిచేస్తున్నారని తెలిపారు. మహిళా అని చూడకుండా వేదిస్తున్నారని చెప్పారు. అక్రమ ఆస్తులు సంపాదించారని ఆరోపణలు చేస్తున్నారు. అక్రమ ఆస్తులపైన విచారణ చేసి రుజువు చేయాలే తప్ప ఇలాంటి అరోపణలు చేయడం సరికాదన్నారు. గౌడ సంఘం చేసే వేధింపులు మానకుంటే మహిళ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు
కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
80085 52977, 76749 84488
ప్రతిరోజూ ఉదయం 10గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
1800-425-8888
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

బెల్లంపల్లి

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన మీ కుటుంబసభ్యులు/ ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు 'ఈనాడు'లో తక్కువ ఖర్చుతో ప్రచురించేందుకు మీ దగ్గరలోని ఈనాడు ఏజెంటును సంప్రదించండి. లేదా వివరాల కోసం ఈక్రింది నెంబరుకు ఫోన్ చేయండి.
జి.ఎస్.టి. 5% అదనం
✆ 96523 33116, 80087 61425



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎస్టీ గుర్తింపు హోదాను రద్దు చేయాలని వినతి

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: లంబాడీల ఎస్టీ గుర్తింపు హోదాను రద్దు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వారికి జారీ చేసిన ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు, ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయాలని కోరారు. తహసీల్దార్ కె.సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కొలవార్ (మన్నెవార్) సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కమ్మరి భీమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు శైలజ, తుడుందెబ్బ అధ్యక్షుడు రాజేష్, ప్రచారకార్యదర్శి రఘు, నియోజకవర్గ అధ్యక్షుడు నాయిని సాంబయ్య, నాయకులు భీమయ్య, శ్రీనివాస్, మల్లయ్యలు పాల్గొన్నారు.

తాండూరు: లంబాడీ కులస్థులకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వొద్దంటూ తాండూరు మండలంలోని వివిధ గ్రామాల గిరిజనులు తహసీల్దారు రామచంద్రయ్యకు వినతిపత్రం అందించారు. గురువారం తహసీల్దారు కార్యాలయానికి గిరిజనులు పెద్ద సంఖ్యలో వచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా జరిగిన తప్పిదాన్ని గుర్తించి వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని వారు డిమాండు చేశారు. కుల, ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాల జారీని నిలిపివేయాలన్నారు. ఎవరైనా తహసీల్దారు ఇప్పటి నుంచి పత్రాలు జారీ చేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి ప్రతినిధులు మడావి అమృతరావు, మల్లయ్య, గొలిషెట్టి బాపు, ఎలిగేటి రమేష్, టేకం గంగు, ఊరడి బాపులతో పాటు పలువురు పాల్గొన్నారు.

కాసిపేట గ్రామీణం: తెలంగాణలో లంబాడీల సామాజిక వర్గ కులానికి చట్టబద్ధత లేదని, వారిని వెంటనే ఎస్టీ హోదా నుంచి తొలగించాలని గురువారం తహసీల్దార్ సతీష్‌కు ఆదివాసీ సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. లంబాడీల కుల ధ్రువీకరణ పత్రాలు, ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూనేని రాజు, కుర్సింగ అచ్చుతరావు, నవనందుల రాజేశ్వర్, కుర్సింగ వసంతరావు తదితరులున్నారు.

నెన్నెల: గ్రామగ్రామాన భాజపా పార్టీని బలోపేతం చేస్తామని పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సెగ్గం రామక్రిష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భవిష్యత్తులో తెలంగాణలో భాజపా అధికారంలోకి వస్తుందన్నారు. ప్రస్తుతం కేసీఆర్ ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ఎస్టీల మధ్య చిచ్చు పెట్టారన్నారు. కేసీఆర్ కేవలం మాటలకే పరిమితమవుతున్నారని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. జనవరి 5,6 తేదీల్లో వేములవాడలో నిర్వహించే ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు పార్టీ శ్రేణులు హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు కుసుమ బాస్కర్, ముడిడుగుల శ్రీనివాస్ పార్టీ మండల అధ్యక్షుడు శైలేందర్‌సింగ్ పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దారుకు వినతి పత్రం అందిస్తున్న గిరిజనులు



బహుమతులతో యువతులు

కళాశాలలో ముగ్గుల పోటీలు..



ముగ్గులు వేస్తున్న యువతులు

తాండూరు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని తాండూరు మండల కేంద్రంలోని విద్యాభారతి కళాశాలలో విప్రో సంతూర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. గురువారం ఉదయం నిర్వహించిన ఈపోటీల్లో కళాశాల విద్యార్థినులు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 140 మంది యువతులు పాల్గొన్న ఈపోటీల్లో వారు వారివారి ఆలోచనల మేరకు ముగ్గులు వేసి అలరించారు. ఉత్తమ ముగ్గులను గుర్తించి వారికి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి సౌజన్య, రెండో స్థానంలో సుప్రియ, సుష్మిత, మూడవ బహుమతిని స్వాతి, సాయిపూజ వేసిన ముగ్గులను ఎంపిక చేశారు. వీరే కాకుండా మరో పది మందికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టరు సురభి షరత్‌కుమార్, కంపెనీ ప్రతినిధులు శ్రీకుమార్, రమేష్, సంతోష్, కళాశాల ప్రిన్సిపల్ తిరుపతి, అధ్యాపకులు సతీష్ ఇతరులు పాల్గొన్నారు.



బ్రెయిలీ చిత్రపటం ముందు నివాళి అర్పిస్తున్న నాయకులు

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

కాసిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సోమగూడెం భరత్‌కాలనీలో గురువారం లూయిస్ బ్రెయిలీ జయంతిని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పెద్దపల్లి సత్యనారయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలగాని తిరుపతి, బోగే పోషం, కంచెర్ల రాజమల్లు, కాంతం రాజు, కామెర శ్రీనివాస్, సతీష్ తదితరులున్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న జాగాటి కల్పన

దివ్యాంగులకు దుస్తుల పంపిణీ

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మైహార్ట్ బీట్ చారిటబుల్ ట్రస్ట్ డెరెక్టర్ జాగాటి కల్పన పుట్టినరోజు సందర్భంగా తాండూరుఐబీలోని అనాథపిల్లలు, మానసిక దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. కేక్ కోసి పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మై హార్ట్‌బీట్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జాగాటి సుదర్శన్, ట్రస్టు సభ్యులు శ్రీనివాస్, కృష్ణ, లోకేష్‌లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

బెల్లంపల్లి ఏసీపీ బాలుజాదవ్



మరమ్మతులు చేసిన చేతిపంపును పరిశీలిస్తున్న బాలుజాదవ్

కాసిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని బెల్లంపల్లి ఏసీపీ బాలుజాదవ్ అన్నారు. గురువారం కమిషనర్ ఆదేశాల మేరకు దేవాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన పలు సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గిరిజన గ్రామాలైన కుర్రెఘూడ్, సోనాపూర్, మద్దిమాడ, గట్రావ్‌పల్లి గిరిజనుల సమస్యల పరిష్కరించేందుకు ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలకు ఆయా గ్రామ పోలీసులు తీసుకువచ్చారు. వారి సమస్యలను ఏసీపీ అడిగి తెలుసుకున్నారు. కుర్రెఘూడ్‌కు చెందిన 20మందికి ఓటర్ నమోద్ లేకపోవడం, మద్దిమాడ, గట్రావ్‌పల్లి గ్రామాలకు చెందిన గిరిజనులకు పింఛన్లు రాకపోవడం, రేషన్ కార్డులు లేకపోవడం, ఆధార్‌లో తప్పులు తదితర అంశాలపై సంబంధిత వ్యక్తులతో దరఖాస్తులు చేయించారు.

బుగ్గగూడెంలో చేతిపంపుల మరమ్మతులు..

మండలంలోని పల్లంగూడ గ్రామపంచాయతీలోని బుగ్గగూడ గ్రామంలో మూడు చేతిపంపులకు మరమ్మతులు చేయించారు. బుగ్గగూడెం గిరిజన పాఠశాల ముందు లోతుగా ఉండి వర్షం పడితే చిన్నపాటి చెరువును తలపించేలా ఉండటంతో వంద ట్రాక్టర్ల మట్టిని పోసి సమానం చేయించారు. ఈ సందర్భంగా ఏసీపీ బాలు జాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడానికి పోలీసులు ముందుంటారని పేర్కొన్నారు. సీపీ దుగ్గల్ ఆదేశానూసారం మారుమూల గ్రామాల్లో సమస్యల పరిష్కారం దిశగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మందమర్రి సీఐ రాంచందర్, ఎస్సై శ్రీకాంత్, సతీష్, సిబ్బంది, నాయకులు తదితరులున్నారు.

ఉదయ్ పథకంతోనే మిగులు విద్యుత్తు



మాట్లాడుతున్న భాజపా ఎస్సీమోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి రామకృష్ణ

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉదయ్ పథకంతోనే రాష్ట్రంలో ప్రభుత్వం 24గంటల విద్యుత్తు ఇవ్వగలుగుతున్నారని భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ అన్నారు. గురువారం బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల దేశ ఆర్థికాభివృద్ధి మెరుగుపడుతుందన్నారు. భాజపా దేశంలో బలీయమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. ఇందుకు గుజరాత్, హిమచల్‌ప్రదేశ్ ఎన్నికలే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో రెండు పడకల ఇళ్ల ఊసే లేదన్నారు. ఇసుకమాఫియాను అడ్డుకున్నందుకు నేరేళ్లలో దళితులను చిత్రహింసలకు గురిచేశారన్నారు. ఈ నెల 5, 6 తేదీల్లో భాజపా రాష్ట్ర మోర్చా కార్యవర్గ సమావేశాలను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యావరణ సెల్ జాయింట్ కన్వీనర్ కుసుమ భాస్కర్, పట్టణ అధ్యక్షుడు దూది సోమశేఖర్, ఆర్టీఐ సెల్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు అరుణ్‌గౌడ్, జాడి రమేష్, కె.నరేందర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం



విద్యార్థినికి ఆర్థిక సాయం అందిస్తున్న ఉపాధ్యాయులు

తాండూరు, న్యూస్‌టుడే: ఈ నెలలో థాయిలాండ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థినికి ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందించారు. భీమిని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నానుబాయి గత రెండు నెలల కిందట నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ చూపి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైంది. మామిడిగూడకు చెందిన నానుబాయికి మామిడిగూడ పాఠశాల ఉపాధ్యాయులు కలిసి రూ. ఐదువేలు సాయం అందించారు. థాయిలాండ్ వెళ్లే ఖర్చుల నిమిత్తం ఆమెకు ఉపాధ్యాయులు సుధాకర్, శివరామకృష్ణలు సాయం అందించి ఔదార్యం ప్రదర్శించారు.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE AT MANCHERIAL
HM OP No. 13 of 2017

Between:-
CHELMATIKARI PADMA ...Petitioner
//AND//
CHELMATIKARI RAJASHEKAR ...Respondent

To,
CHELMATIKARI RAJASHEKAR, S/o. Lingaiah, Aged: About 36 Years, Occ: Agriculture, R/o. Jenda Venkatapoor Village, Rm. Nennala, District Mancherial.

Whereas the above named Petitioner has filed a original petition under sections 13(1) (ia) (ib) of Hindu Marriage Act-1955.

You are hereby summoned to appear before the above mentioned Court on 12-02-2018 at 10.30 A.M., in person or through a pleader to give reply and answer the claim in the above case, failing which the case will be decided as per law in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-, **G.RAJESH GOUD,** Advocate
Counsel for the Petitioner, Mancherial
Cell No. 98947 54755

కర్మాగారానికి తొత్తుగా మారిన గుర్తింపు సంఘం

కాసిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో ఆరేళ్ల క్రితం ఒప్పంద కార్మికుల ఎన్నికల్లో గెలుపొందిన గుర్తింపు సంఘం కర్మాగారానికి తొత్తుగా మారి కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అన్నం కుమార్ అన్నారు. గురువారం దేవాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల వేళ కార్మికులను మభ్యపెట్టి గెలిచి తర్వాత కార్మికులను పట్టించుకోకుండా కర్మాగారంతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కర్మాగారంలో కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా స్పందించేవారు కరువయ్యారన్నారు. గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసి ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు మలి విడత ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. వెంటనే ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న అన్నం కుమార్

(Dwaraka) https://t.me/telugudailynews

సహాయనిధి చెక్కు పంపిణీ

జైపూర్, న్యూస్‌టుడే: మండలంలోని శెట్‌పల్లి గ్రామానికి చెందిన ఎమ్ శంకర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బాధితుడు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వచ్చిన రూ.36వేలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడి తిరుపతి, రవి, శేఖర్, అన్నం వెంకన్నలు ఉన్నారు.

చెన్నూరు

గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ

జైపూర్, న్యూస్‌టుడే: మండలంలోని గంగిపెల్లిలో గురువారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను పశువైద్యాధికారి హుస్సేన్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు కాళ్లల్లో, ముఖం మీద పుండ్లలాంటివి కన్పిస్తే అజాగ్రత్త వహించకూడదని సూచించారు. ఈ టీకాల పంపిణీ మండలంలో 10రోజుల పాటు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శీలం వెంకటేషం, తదితరులు పాల్గొన్నారు.



ఇది కోటపల్లి మండలంలోని ఆల్‌గామ గ్రామంలో అద్దె గదిలో కొనసాగుతున్న ఓ ఆరోగ్య ఉపకేంద్రం. కనీస వసతులను పక్కన బెడితే కనీసం నామఫలకం కూడా లేకపోవడం ఉప కేంద్రాల నిర్వహణ తీరు ఎలా ఉందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. తాగునీరు, మరుగుదొడ్డి వసతి ఉన్న భవనం గ్రామంలో దొరికే అవకాశం ఉన్నా అద్దెచెల్లింపు సిబ్బందికి భారం అవుతుండటమే ఇలాంటి అరొకర వసతులన్న చోట్ల కొనసాగించడానికి కారణంగా నిలుస్తోంది.



కోటపల్లి మండలంలోని పిన్నారం పంచాయతీ భవనమిది. ఇందులోనే ఆరోగ్య ఉపకేంద్రాన్ని కొనసాగిస్తున్నారు. పంచాయతీ భవనమే అద్దెగదిలో కొనసాగుతుండగా ఇది చాలదన్నట్లు ఇందులోనే ఆరోగ్య ఉపకేంద్రాన్ని కొనసాగిస్తుండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. పంచాయతీ కార్యకలాపాలు నిర్వహించే చోట రోగులకు వైద్యం ఎలా అందుతుందో అధికారులకే తెలియాలి.

ఆరోగ్య ఉపకేంద్రాలపై చిన్నచూపు



ఆల్‌గామ గ్రామం ఆరోగ్య ఉపకేంద్రంలో వసతులు లేక ఆరుబయట కొనసాగిస్తున్న వైద్యశిబిరం

- శాశ్వత భవనాల జాడే లేదు
- అద్దెగదుల్లోనే అరకొర వైద్యం
- నిధుల మంజూరులో తీరని జాప్యం

కోటపల్లి, న్యూస్‌టుడే:

గ్రామీణులకు ప్రాథమిక వైద్యం అందించే ఆరోగ్య ఉపకేంద్రాలపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. శాశ్వత భవనాలు సమకూర్చి అందుబాటులోనే మెరుగైన వైద్యసేవలు అందించడంలో వెనుకడుగేస్తుంది. నియోజకవర్గంలో అధిక శాతం ఆరోగ్య ఉపకేంద్రాలకు పక్కా భవనాలు లేకపోవడంతో అద్దెగదుల ద్వారానే వైద్యం కొనసాగుతోంది.. అద్దె భవనాలకు సైతం సక్రమంగా నిధులు సమకూర్చకపోవడంతో గ్రామీణ వైద్యసిబ్బందే యజమానులకు అద్దెచెల్లిస్తూ నెట్టుకొస్తున్నారు. సిబ్బందికి అద్దె భారం అవుతుండటంతో అంతంతమాత్రం వసతులున్నా వాటిని అద్దెకు తీసుకొని ఇంటింటికి తిరిగి వైద్యం అందిస్తుండటం కనిపిస్తోంది. నియోజకవర్గంలో అద్దెభవనాల్లో కొనసాగుతున్న వైద్యంపై 'న్యూస్‌టుడే' కథనం..

నియోజవకర్గంలోని ఐదు మండలాల్లో ఆరోగ్యఉప కేంద్రాల నిర్వహణ తీరు అధ్వానంగా మారింది. పేరుకే ఆరోగ్య ఉపకేంద్రాలన్న మాట కాని అందులో సిబ్బంది కనిపించరు.. రోగులు అసలే రారు అన్నట్లుగా మారింది. ఆరోగ్య ఉపకేంద్రాలకు కనీసం పక్కాభవనాలు లేకపోగా అద్దెకు తీసుకున్న భవనాలకు సైతం సక్రమంగా అద్దెచెల్లించే విషయంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. ఆర్‌ఆర్‌టీ అలవెన్స్ కింద జిల్లాకు కొంత చొప్పున నిధులు మంజూరుచేస్తోంది. ఈ నిధులను అధికారులు మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇక్కడి నుంచి వాటి పరిధిలోని ఉపకేంద్రాలకు పంచుతుండటంతో ఒక్కో ఉపకేంద్రానికి రూ.4 వేలైనా అద్దె నిధులు మించడంలేదు. ఇవి సైతం రెండు సంవత్సరాలకోసారి విడుదల చేస్తుండటంతో అద్దెభారం స్థానిక సిబ్బంది పైనే పడుతోంది. ఈ నేపథ్యంలో చేసేదేమిలేక వారు అరకొర వసతులున్న వాటిని అద్దెకు తీసుకొని కేంద్రాలను కొనసాగిస్తున్నారు. సదరు కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, మచ్చుకు లేకపోతుండగా చీకటి గదులను తలపిస్తున్నాయి. రోగికి సాంత్వన చేకూర్చే వాతావరణం ఏ మాత్రం కనిపించక పోవడంతో ఉపకేంద్రాలకు వచ్చేందుకు ప్రజలు విముఖత చూపిస్తున్నారు. సిబ్బంది సైతం కూర్చునే వాతావరణం లేకపోవడంతో ఇంటివద్దకే వెళ్లి వైద్యచికిత్సలు అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్రాలు మూతపడి కనిపిస్తున్నాయి.

నియోజకవర్గంలోని ఆరోగ్య ఉపకేంద్రాల వివరాలు

మండలం	ఆరోగ్య ఉపకేంద్రాలు	పక్కా భవనాలు	అద్దె భవనాలు
చెన్నూరు	08	03	05
కోటపల్లి	07	01	06
జైపూర్, భీమారం	10	03	07
మందమర్రి	10	01	09
మొత్తం	35	08	27

శాశ్వత భవనాలు నిర్మించాలి



- చంద్రయ్య, ఆల్‌గామ, కోటపల్లి మండలం.

గ్రామాల్లో ఉన్న ఆరోగ్యఉప కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించాలి. అద్దెకు తీసుకుంటున్న భవనాల్లో కనీస వసతులు లేకపోవడంతో కేంద్రానికి వెళ్లేందుకు గ్రామస్థులు ఆసక్తి చూపడం లేదు. స్థానికంగా వైద్యం అందించే ఆరోగ్య ఉపకేంద్రాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి.

కేంద్రాలతో ఉపయోగం



- సంతోష్ యాదవ్, ఇందారం, జైపూర్ మండలం

ఆరోగ్య ఉపకేంద్రాలు పల్లెప్రజలకు అనేక విధాలుగా ఉపయోగంగా ఉంటాయి. గర్భిణులు, బాలింతలకు సకాలంలో వైద్యం అందాలన్నా, శిశువులకు సైతం టీకాలు వేయించాలన్నా ఉపకేంద్రాల వద్దకు తప్పక రావాల్సిందే. అద్దెభవనాల్లో ఉప కేంద్రాలు కొనసాగిస్తుండటంతో వసతులు లేక సిబ్బందే ఇంటివద్దకు వెళ్లి వైద్యం అందించాల్సి వస్తోంది. ప్రభుత్వం పకఃక్కా భవనాలు నిర్మించేందుకు చొరవచూపాలి.

అధికారులకు నివేదించాం



సత్యనారాయణ, జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి.

ఆరోగ్య ఉపకేంద్రాలకు చాలా చోట్ల పక్కాభవనాలు లేని మాట వాస్తవమే. అద్దె బిల్లులు ఈ సంవత్సరంలో ఇంతవరకు మంజూరుకాలేదు. ఎప్పటికప్పుడు బిల్లుల నివేదికలను ఉన్నత యంత్రాంగానికి పంపిస్తున్నాం. శాశ్వత భవనాలు నిర్మించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.



రోడ్డుపై పారుతున్న నీరు

రహదారిపైనే నీటి ప్రవాహం

క్లిక్... క్లిక్

మండలంలోని కమ్మరిపల్లి మూలమలుపు వద్ద బోరుపంపు నుంచి వృథాగా వెళ్తున్న నీళ్లు ప్రధాన రహదారిపై పారుతున్నాయి. దీంతో కాలినడకన వెళ్లేందుకు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. . ద్విచక్ర వాహనాలు వెళ్తున్నపుడు మురుగునీళ్లు పాదచారులపై పడుతున్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి బోరుపంపు వద్ద సామూహిక ఇంకుడు గుంతను నిర్మించాలని పాదచారులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, చెన్నూరు గ్రామీణం

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై కేంద్ర బృందం సర్వే

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: మందమర్రి పురపాలిక పరిధిలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకొన్న నేపథ్యంలో స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా పరిశీలనకు గురువారం కేంద్ర బృందం సభ్యులు వచ్చారు. ప్రోగ్రాం అసేసర్ సునీల్‌కుమార్ కార్యాలయంలోని లబ్ధిదారుల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మరో అధికారి రంజిత్‌కుమార్ స్థానిక మార్కెట్, పాతబస్టాండ్ ప్రాంతంలో చెత్త సేకరణ, తడి, పొడిచెత్త సేకరణపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో పురపాలిక కమిషనర్ సల్వాజీ సమ్మయ్య, మేనేజర్ గంగాధర్, డీఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పత్రాలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు సునీల్‌కుమార్

అయుత ధర్మదీక్షను జయప్రదం చేయండి



గోడప్రతులను ఆవిష్కరిస్తున్న సీపీఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయులు

చెన్నూరు, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దు కోరుతూ టీఎస్ సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించతలపెట్టిన అయుత ధర్మదీక్షను జయప్రదం చేయాలని సంఘం చెన్నూరు మండల బాధ్యుడు కొండగుర్ల విఠల్ కోరారు. గురువారం స్థానికంగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులతో సమావేశమైన ఆయన ధర్మదీక్ష గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతీ ఉద్యోగి దీక్ష కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు విజయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీడపీడలను గుర్తించండి

జైపూర్, న్యూస్‌టుడే: కందిలో వచ్చే చీడపీడలను గుర్తించి, నివారణ చర్యలు పాటించాలని ఏఈవో అఖిల్ సూచించారు. గురువారం శెట్‌పల్లిలో పలువురు రైతుల కంది పంటను పరిశీలించిన ఆయన రైతులకు పలు సూచనలు చేశారు.

కోడిపందెలో ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

మందమర్రి పట్టణం: మందమర్రి పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీ శివారులో కోడిపందెం ఆడుతున్న ముగ్గురుని గురువారం సాయంత్రం అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్సై భాస్కర్ రావు తెలిపారు. వారి వద్ద లభించిన రూ.5,550 నగదు, మూడుకోళ్లను, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కోడిపందెలు ఆడుతున్నారని తమకు పక్కా సమాచారం అందడంతో దాడులు నిర్వహించామన్నారు. కె.గౌతం, ఏడుకొండలు పారిపోయినట్లు చెప్పారు. ఈ మేరకు దర్యాప్తు సాగిస్తున్నట్లు వివరించారు.



నిందితులను చూపుతున్న పోలీసులు

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు
కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
80085 52977, 91000 93835
ప్రతిరోజూ ఉదయం 10గం|| నుండి సాయంత్రం 6 గం|| వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
1800-425-8888
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

చెన్నూరు

(Dwaraka) https://t.me/telugudailynews

దుప్పట్లు పంపిణీ చేసిన సభ్యులు

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: మందమర్రి మండలం క్యాతన్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. గురువారం క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో క్లబ్ డిస్ట్రిక్టు గవర్నర్ వెంకటరెడ్డి, రీజినల్ ఛైర్‌పర్సన్ సత్యనారాయణలు ముఖ్యఅతిథులుగా హాజరై వృద్ధులకు దుప్పట్లను అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అక్కల రమేష్, కార్యదర్శి కె.శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి అలుగుల సత్యం, సభ్యులు శ్రీనివాస్, మహబూబ్, రాజేశం, నారాయణ, కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన మీ కుటుంబసభ్యుల/ ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు 'ఈనాడు'లో తక్కువ ఖర్చుతో ప్రచురించేందుకు మీ దగ్గరలోని ఈనాడు ఏజెంటును సంప్రదించండి. లేదా వివరాల కోసం ఈక్రింది నెంబరుకు ఫోన్ చేయండి.
జి.ఎస్.టి. 5% అదనం
© 70328 26891, 80087 61425

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆదివాసీ హక్కుల పోరాట సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అంజమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం రామస్వామి మాట్లాడుతూ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో లంబాడాలు బీసీ, ఓసీ కులానికి చెందిన వారని గుర్తుచేశారు. తెలంగాణలోని కొందరు లంబాడా అధికారులు ప్రోత్సాహంగా ఆయా రాష్ట్రాలోని వారు ఇక్కడికి వలసవచ్చారని ఆరోపించారు. దీంతో వారు ఇక్కడ ఎస్టీ జాబితాలో చేరి ఉద్యోగాలు పొందడంతో అసలైన ఆదివాసులకు తీరని అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. కార్యక్రమంలో పెద్దిరాజన్న, అయిల్ల రాయమల్లు,పెద్ది శ్రీనివాస్, మేసినేటి అరుణ్‌కుమార్, మారినేని రాజన్న, గంట శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


అంజమ్మకు వినతిపత్రం ఇస్తున్న ఆదివాసీ హక్కుల పోరాట సంఘం సభ్యులు

అల్లర్లను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం

కోటపల్లి: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీలు నిర్విరామంగా ఉద్యమాలు చేస్తుంటే స్పందించని ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అల్లర్లు జరుగుతున్నా నియంత్రించలేకపోయిందని ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపించారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు గురువారం తహసీల్దార్ మధుసూదన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా ప్రధానకార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించాల్సిందిపోయి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేయడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని విమర్శిస్తూ తమ హక్కులను ప్రభుత్వం పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని నగేష్, మన్నేవార్‌సంఘం జిల్లా అధ్యక్షుడు పసుల రాజన్న తదితరులతో పాటు నాయకులు బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు


చిత్రపటం ముందు నివాళులు అర్పిస్తున్న డీటీఎఫ్ నాయకులు

'సావిత్రిబాయి ఆశయాలను కొనసాగిస్తాం'

కోటపల్లి, న్యూస్‌టుడే: దేశంలోని అసమానతలను రూపుమాపడంతో పాటు అంటరానితనాన్ని జయించాలంటే విద్య ఒక్కటే మార్గమని భావించి స్త్రీలకు విద్యనందించే విషయంలో అహర్నిశలు కృషిచేసిన సావిత్రిబాయి ఆశయాలను కొనసాగిస్తామని డీటీఎఫ్ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని సంఘం జిల్లా శాఖ ఆదేశాల మేరకు ఈ నెల ఒకటి నుంచి ఆరు వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి జీవితం ఉపాధ్యాయులకు, సమాజానికి ఆదర్శప్రాయమని, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా నాయకులు కుమార్, మానాజి తదితర నాయకులు పాల్గొన్నారు.


కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం ఇస్తున్న ఆదివాసీ సంఘం నాయకులు

రాష్ట్రంలో ఆదివాసీలకు రక్షణ లేదు

ఆదివాసీ నాయక్‌పోడ్ జిల్లా అధ్యక్షుడు గంజి రాజన్న

జైపూర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆదివాసీలకు రక్షణ లేకుండా పోయిందని, ప్రభుత్వం లంబాడీలను ప్రోత్సహిస్తూ తమకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో మొండిచేయి చూపిస్తుందని జిల్లా అధ్యక్షుడు గంజి రాజన్న అన్నారు. గురువారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని, ఇకనుంచైనా ఆదివాసీ తెగలను దృష్టిలో ఉంచుకొని వారి అభ్యున్నతికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూనేని శ్రీనివాస్, తైనేని రవి, ఇరుముల్ల రాజేష్, కూన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన కేసీఆర్

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరించారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి విమర్శించారు. గురువారం మందమర్రికి వచ్చిన చాడ వెంకటరెడ్డికి స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. మూడున్నర పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని వాపోయారు. ప్రజా సమస్యలను చర్చించడానికి సీఎం కేసీఆర్ ప్రతిపక్షాలకు, ప్రజా సంఘాల నాయకులకు సమయం కేటాయించడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి.. ఇప్పుడు ఉద్యమం చేస్తున్న మందకృష్ణను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. తాము తెరాసకు శత్రువుకాదని.. ప్రజలకు మంచి పాలన అందించాలని మాత్రమే డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కలవేని శంకర్, సలేంద్ర సత్యనారాయణ, భీమనాదుని సుదర్శన్, ఆర్ వెంకన్న, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ నాయకులు బోడ జనార్దన్


కాంగ్రెస్‌లో పలువురి చేరిక

భీమారం, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం ప్రజాపథకాల అమలులో విఫలం అయ్యిందని మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు బోడ జనార్దన్ అన్నారు. గురువారం మండలంలోని నర్సింగాపూర్(బి) గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పలువురు యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు జాల లక్ష్మణ్, చేకూర్తి చందు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు అంబులెన్సులతో ఇబ్బందులు అరికట్టండి

చెన్నూరు, న్యూస్‌టుడే: చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిలిపిఉంచుతున్న ప్రైవేటు అంబులెన్సులు ఆసుపత్రికి వచ్చే రోగుల అత్యవసర చికిత్సల సమయంలో వారి నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు జె.కృష్ణ ఆరోపించారు. అంబులెన్సుల యజమానుల ఆగడాలను అరికట్టాలని కోరుతూ గురువారం సంఘం నాయకులతో కలిసి ఆయన వైద్యాధికారి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రైవేటు అంబులెన్సుల యజమానులు రోగులను ఇక్కడి నుంచి ఇతర ఆసుపత్రులకు తరలించే క్రమంలో ఆయా ఆసుపత్రుల వారికిచ్చే కమీషన్లకు ఆశపడి వారికి అనుకూలంగా ఉన్న ఆసుపత్రులకు రోగులను తరలిస్తున్నారన్నారు. దీంతో పేద రోగులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయమై ఆసుపత్రి అధికారులు వెంటనే స్పందించి ఆసుపత్రి ముందు వాహనాలు నిలిపిఉంచకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రాజన్న, నాగరాజు, రాజన్న, శ్రీకాంత్, రమేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.


వైద్యాధికారి సత్యనారాయణకు వినతిపత్రం ఇస్తున్న బీసీ సంఘ నాయకులు


విద్యార్థులకు క్రికెట్ కిట్‌ను అందిస్తున్న నాయకులు

విద్యార్థులకు క్రీడాసామగ్రి అందజేత

కోటపల్లి, న్యూస్‌టుడే: కోటపల్లి మండలం షెట్‌పల్లి గ్రామంలోని విద్యార్థులకు గురువారం పీఎస్‌కే యువసేన మండల యూత్ అధ్యక్షుడు గోనెమోహన్‌రెడ్డి క్రికెట్ సామగ్రి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాఠశాలలో సరియైన క్రీడాసామగ్రి అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారని చెప్పారు. ఈవిషయం తన దృష్టికి రావడంతో పీఎస్‌కే ఆధ్వర్యంలో తనవంతుగా విద్యార్థులకు క్రీడల్లో తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో వారికి క్రికెట్ కిట్‌ను అందించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యూత్‌నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

కోటపల్లి, న్యూస్‌టుడే: కోటపల్లి మండలం సిర్సా ఉన్నత పాఠశాలలో ఏర్పడ్డ తాగునీటి సమస్యను ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పరిష్కరించారని ఉపసర్పంచి రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పాఠశాలలో చేతిపంపు చెడిపోవడంతో విద్యార్థులు ఇంతకాలం తాగునీటికి ఇబ్బందులు పడ్డారని చెప్పారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణం స్పందించిన ఆయన బోరు నిర్మాణం చేపట్టడమే కాకుండా విద్యుత్తుమోటారు. పైపులు సమకూర్చారని తెలిపారు. ఈ మేరకు గురువారం తాగునీటి పథకాన్ని వినియోగంలోకి తెచ్చారు. విద్యార్థుల తాగునీటి సమస్యను పరిష్కరించినందుకు పాఠశాల తరఫున ఆయన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.


తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న నాయకులు


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న పౌరసరఫరా శాఖ అధికారి ప్రసాద్

పాఠశాలను సందర్శించిన అధికారి

జైపూర్, న్యూస్‌టుడే: మండలంలోని జిల్లా పరిషత్తు పాఠశాలను గురువారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, సరఫరా అవుతున్న బియ్యాన్ని తనిఖీ చేసి, నమూనాలను సేకరించారు. విద్యార్థులకు పట్టిక ప్రకారం ఆహారం అందేలా చూడాలని నిర్వాహకులకు, అధ్యాపకులకు సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

ఎన్ఎస్ఎస్ శీతకాల శిబిరం ప్రారంభం

చెన్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే: చెన్నూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) శీతకాల శిబిరాన్ని మండలంలోని దుగ్నెపల్లిలో గురువారం ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో శిబిరాన్ని చేపట్టారు. కళాశాల విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి సైదుల లక్ష్మి, పీఏసీఎస్ ఛైర్మన్ రత్న తిరుపతిరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కళాశాల అధ్యాపకులు బాల్‌రెడ్డి, అనిల్, శ్రీకాంత్‌శర్మ, మహేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


శ్రమదానం చేస్తున్న విద్యార్థులు